# చైతన్యం

సంకల్ప బలం

జూన్ 2020

రు. 20/-


## సామాజిక విలువల మాసపత్రిక





లడఖ్ సరిహద్దు పనగాంగ్ సరస్సు దగ్గర కవ్వింపు చర్యలకు దిగుతున్న చైనా

హైదరాబాద్ లో 72 వ పెళ్లిరోజు జరుపుకున్న మన చైతన్యం పత్రిక రచయిత్రి శ్రీమతి జానకి - శ్రీ తీగవరపు సూర్యనారాయణ




చైతన్యం సంకల్పబలం పత్రిక ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతోంది.




వ్యవస్థాపక సంపాదకురాలు

**తీగవరపు శాంతి**


# చైతన్యం
సంకల్ప బలం


సామాజిక విలువల మాస పత్రిక

సంపుటి -9 జూన్ 2020 సంచిక - 9


## ఈ సంచికలో


| | |
|---|---|
| సంపాదకీయం | 4 |
| అభిప్రాయ వేదిక | 5 |
| చర్చ | 7 |
| పూరి జగన్నాథస్వామి వైభవం | 10 |
| సప్త మోక్ష నగరాలు | 14 |
| శ్రీసూక్తం | 18 |
| పదవ రాష్ట్రపతి కె ఆర్ నారాయణన్ | 22 |
| బాక్టీరియంలు, విషాణువులు | 26 |
| కరోనాతో పోరు | 28 |
| ప్రేమంటే ఇంతే | 29 |
| గడి - నుడి | 34 |
| తెలుగు పద్య రత్నాలు | 37 |
| పర్యవేక్షకుని పాపభీతి | 39 |
| లాక్ డౌన్ | 41 |
| మా ఊరి నందుల కథ | 42 |
| అల్లం రాజయ్య | 44 |
| అందరూ అందలమెక్కితే | 46 |
| ప్రహేళిక | 50 |



రచనలలోని అభిప్రాయాలు రచయితలవి మాత్రమే. పత్రిక యాజమాన్యానికి ఎటువంటి సంబంధమూ లేదు.

# కరోనా కల్లోలం

ప్రపంచ వ్యాప్తంగా కరోనా ఒక వైపు నుండి ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటుంటే, మరో వైపు నుండి ఆర్థికంగా చితికి పోతూ రేపు మన పరిస్థితి ఎలా? అనే ప్రశ్న ముఖ్యంగా ప్రతీ పేద, మధ్య తరగతి వారిని వేధిస్తోంది. ప్రభుత్వానికీ ఇది సవాలుగా మారింది. లాక్ డౌన్ ఎత్తేస్తే కరోనా అందరికీ వ్యాపించేస్తుందేమో! అసలు కంట్రోల్ చెయ్యలేమేమో! అనే భయం, లాక్ డౌన్ ఉంటే, ప్రజల జీవన భవిష్యత్ సమస్య.

ఈ సమస్య ఒక్క మన దేశానికే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉంది. కరోనా కేసులు రోజు రోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. లక్షల మంది కరోనా బారిన పడుతూ చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా కుటుంబాలు అతలాకుతలమవుతున్నాయి. మరో పక్క కరోనా నివారణ కోసం వాక్సిన్ కనిపెట్టాలని లేబ్స్ లో ప్రపంచ వ్యాప్తంగా ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. దీని నుండి మోక్షం ఎప్పుడో అంతుపట్టడం లేదు ఎవరికీ.

ఒక పక్క ఈ సమస్యలతో తల్లడిల్లుతుంటే మన భూభాగం లోపలకి 'చైనా' *20* కిమీ వరకూ రావడమే కాక, ఇండియా పై కయ్యానికి కాలు దువ్వుతోంది. సైనికాధికారుల మధ్య సంప్రదింపులకు కూడా విముఖత చూపిస్తోంది . ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తానంటే కూడా ససేమిరా అంటోంది చైనా.

ఇక హాంకాంగ్ విషయానికి వస్తే హాంకాంగ్ పై చైనా జాతీయ భద్రతా చట్టం తీసుకు వస్తోంది. దానితో అక్కడ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాళ్ళ ఫ్రీడమ్ పోతుందేమో అని హాంకాంగ్ ప్రజలు భయపడుతున్నారు. ఇష్టం వచ్చినట్లు చేసి, వ్యాపార ఆర్థిక పరిస్థితులు భవిష్యత్తులో ప్రమాదంలో పడేస్తుంది చైనా అని అక్కడి ప్రజలు భయపడుతూ ఆందోళన చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాలను చైనా అనుమతించడం ఆపేసింది.

ఇది ఇలా ఉంటే కీలక అంశాన్ని దాచిపెట్టినందుకు చైనా పై ఆంక్షలు విధించాడు ట్రంప్. అలాగే *'WHO'* కూడా కరోనా విషయాలు దాచి పెట్టడమే కాక చైనా చేతుల్లోకి *WHO* వెళ్ళిపోయింది అని ట్రంప్ ఆరోపణ. ప్రపంచ ఆరోగ్య సంస్థకు చైనా *40* మిలియన్ డాలర్లు ఇస్తుంటే, అమెరికా *450* మిలియన్ డాలర్లు ఇస్తోంది. అయినా *WHO* చైనాకే తల ఒగ్గుతోంది. కాబట్టి అమెరికా *WHO* తో తెగ తెంపులు చేసుకుంటున్నాము అని ట్రంప్ ప్రకటించారు.

మన చిన్న పరిశ్రమలకు, కొందరికి ఆసరాగా *20* లక్షల కోట్ల ప్యాకేజీ ప్రకటించి ప్రజలకు ఆసరాగా నిలబడతాము అంటోంది కేంద్ర ప్రభుత్వము. ఎక్కువ శాతం మంది ప్రజలు ఈ ప్యాకేజీతో సంతృప్తి చెందారు.

నవ తెలంగాణాలో అద్భుత ఘట్టం ఆవిష్కరించిబడింది. కొండ పోచమ్మ సాగర్ లోకి గోదావరి జలాలు. దీని వల్ల *2. 88* లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇంకా కొండ పోచమ్మలో ఉజ్వల భవిష్యత్తు ఉండబోతోంది అని, మంజీరాపై చెక్ డ్యాం కట్టబోతున్నాం అని తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పారు.

ఇన్నాళ్ళు ప్రకృతి ఊపిరి మనం ఆపాం. మాకూ టైం వచ్చింది, మా జీవన విధానానికి అంతరాయం కలిగిస్తారా! అంటూ మనల్ని లాక్ డౌన్ లో పెట్టి బంధించింది ప్రకృతి. ఈ కరోనా ధర్మమా! అని ప్రకృతి హాయిగా ఊపిరి తీసుకుంటోంది. మనం ప్రకృతిని పెట్టిన ఇబ్బంది ఏమిటో మనకి అర్థం అయేటట్లు చేసింది. ఇప్పుడు కూడా మనం అర్థం చేసుకోక పొతే మానవ జన్మకే అర్థం లేకుండా పోతుంది.

వలస దారుల పాదాలు నడిచి నడిచి పల్చబడి పోతుంటే ఇబ్బంది పడేవాళ్లు కొందరు చాలా ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం, కొందరు ప్రజలు వారికి వారి ఇళ్లకు చేరడానికి రవాణా, ఆహారం, మందులు అలా అన్ని సహాయ సహకారాలు అందించారు.

కరోనా మరణాలనే చూడలేకుండా ఉన్నాం. ఇక లాక్ డౌన్ సడలింపులతో రోడ్లమీదకు వచ్చిన జనం తిన్నగా ఉంటారా? మళ్ళీ రోడ్డు మీదకు వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు, మరణాలు. ఇంకా కరోనా కేసులు పెరగడాలు. ఏమి చెయ్యాలో పాలు పోక మళ్ళీ జూన్ *30* వరకు కొన్ని షరతులతో కూడిన సడలింపులతో కేంద్ర ప్రభుత్వం లాక్ డౌన్ పొడిగించింది. ఇంకా అంతర్జాతీయ విమానాలు గానీ, సినిమా హాళ్లు, హోటల్స్ అలా కొన్నిటికి లాక్ డౌన్ పొడిగించింది. అంతర్ రాష్ట్ర రవాణా, కొన్నిటినీ ఆ రాష్ట్రాలకే ఆ బాధ్యతను వదిలి పెట్టింది. మన తెలంగాణా రాష్ట్రం అంతర్ రాష్ట్ర రవాణా లో షరతులు విధిస్తూ లాక్ డౌన్ సడలింపులు తొలగించింది. అలాగే ఆంధ్ర ప్రదేస్ లో కుడా షరతులతో కూడిన సడలింపులు . అలా అని ప్రజలందరూ ప్రభుత్వం పెట్టిన నిబంధనలు పాటించక పొతే తగిన చర్యలు తీసుకోబడతాయి. అంతే కాదు కరోనా రాకుండా జాగ్రత్తలు పాటించవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. మనం, మన కుటుంబం మనం కాపాడుకుంటే, దేశాన్ని, ప్రపంచాన్నికూడా కాపాడినట్టే.

అతి త్వరలో కరోనా వాక్సిన్ కనుగొనబడి ప్రపంచం అంతా సుఖశాంతులతో ఉండాలని

తీగవరపు శాంతి

# అభిప్రాయ వేదిక

పత్రిక చాలా అందంగా చక్కగా తీర్చి దిద్దు తున్నారు .
**డా. చాగంటి కృష్ణ కుమారి - హైదరాబాదు .**

సాయిరాం శాంతీజీ! రానురానూ పత్రిక మహా అందంగా తయారవుతున్నది. చేయి తిరిగిన వంటవాని వంట ఘుమఘుమలాడినట్లు,పేరు శాంతే ఐనా సంపాదకీయం అదిరింది అమ్మా! ఒక్క సంపాదకీయంతోనే పత్రిక ప్రతిభ ప్రజ్వరిల్లుతుంది --ధన్యవాదాలతో, **ఆదూరి హైమావతి, పుట్టపర్తి.**

శాంతి గారికి నమస్కారములు. ఏప్రియల్ 2020 సంచిక చాల బాగా వచ్చింది. ఇప్పుడున్న క్లిష్ట సమయంలో కూడా మీరు అకుంఠిత దీక్షతో చేసే సాహితీ సేవలకు హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. నమస్కారములతో,
**వేదుల సుబ్రహ్మణ్యం -- బెంగుళూరు.**

శాంతిగారు నమస్కారం. ఇప్పుడే చూశాను. మన పత్రిక.ఎప్పటిలాగానే సర్వాంగసుందరంగా వచ్చింది. ప్రింటింగ్ క్వాలిటీ ఇదివరకటి కంటే పెరిగింది. సంపాదకీయం చదివాను. వైజాగ్ దగ్గరి విషాదోదంతాన్ని ప్రస్తావిస్తూ వలసిన చర్చ చేశారు. అలాగే ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారిగురించి, మద్యపు దుకాణాలు తెరవడం గురించి, కూలీల వలసల గురించిన విషయాలను వివరిస్తూ లోటుపాట్లను తెలియ జెప్పడం బాగుంది. నా వ్యాసం చక్కగా వేసినందుకు కృతజ్ఞతలు. మిగతావి తీరుబడిగ చదువుతాను. ధన్యవాదములతో
**రాంమోహన్ రావు తుమ్మూరి --- హైదరాబాదు.**

**Madam**
**Very good magazine covering social spiritual with development orientation. I would like to contribute yearly subscription n also information on Agriculture n allied areas.**
**Thanks a lot. All d best**
**Prof. Ratnakar R.**

డా. వేదుల సుబ్రహ్మణ్యం గారు వ్రాసిన కరోనా పద్యాలు లాఠీ తో మొదలు పెట్టి యుద్ధ వీరులకు వందనాలతో ముగించడం చాలా బావుంది. అందరికీ ఈ వైరస్ నుండి విముక్తి పొందాలని కోరుతూ, ఎన్నో మంచి మంచి సూచనలు చేస్తూ 'వేం *కుభే* రాణి బాగా వ్రాశారు.
**శ్రీమతి అపర్ణ , శ్రీమతి అనసూయ ---కాకినాడ . శ్రీ సురేంద్ర , శ్రీమతి లక్ష్మి --- కొవ్వూరు.**

పూరి జగన్నాధ వైభవం గురించి డా . పోచిన పెద్ది మురళీ కృష్ణ గారు నారదుడు, రాజు పొందిన సత్కారం ఇలా అన్నీ వివరంగా, బాగా తెలియ జేశారు . కృప కరోనా అంటూ "రాజశ్రీ పొత్తూరి" గారు కరోనాపై కవిత బాగా వ్రాసారు .
**శ్రీమతి అరుణ , శ్రీ రంగా రావు --- పొడగట్లపల్లి .**
**శ్రీమతి శిరీష , శ్రీ కృష్ణ రావు .**

సప్త మోక్ష నగరాలు లో భాగంగా మానవుని గురించిన జీవిత సత్యాలను మార్గాలను ఎంతో అనుభవంతో సూచిస్తూ, అందిస్తూ, మమ్మల్ని రాముడు నడయాడిన అయోధ్యకు దగ్గరుండి తీసుకువెళ్లి చూపించిన భావన కలిగించారు.

డా .భువనచంద్ర గారు వ్రాసిన ఎదురు చూపు కథ అత్యద్భుతంగా ఉంది. అధర్మ అన్యాయాల, అక్రమ మార్గాలన్నీ నిజంగానే పక్షులు కూడా అనుసరిస్తున్నాయా అన్నట్టుండే ఆ కథ మానవుడి జీవితానికి ప్రతి బింబముగా ఉంది. శ్రీమతి పమ్మి భారతి గారు చదివిన కరోనాపై వీడియో కథ చాలా బావుంది. పైగా ఒకహీరోయిన్ ఎవరో చదువుతున్నారా! అనిపించంది .
**శ్రీమతి కవిత , శ్రీమతి ప్రతిమ , శ్రీ రాజేష్. --- సికింద్రాబాదు . శ్రీ ప్రభాకర్ , శ్రీ కరుణాకర రావు --- వరంగల్ .**

పాలకుర్తి రామారావు గారు శ్రీ సూక్తం గురించి చాలా అద్భుతంగా వ్రాస్తున్నారు. శక్తి సామర్థ్యాలనుపెంచుకోవడం వల్ల సమున్నత లక్ష్యాలను సాధించగలుగుతాం అంటూ ఇంకా ఎన్నో మంచి విషయాలను తెలియజేసారు. పాలేపు బుచ్చిరాజు గారు రాష్ట్ర పతుల గురించి వ్రాయడం,

అందులో ఈ నెలలో భాగంగా 'శంకర్ దయాళ్ శర్మ' గారి గురించి చదువుతుంటే వీరి గురించి ఎన్నో తెలుసుకుని ఆచరించవలసిన విషయాలు ఉన్నాయి అనిపించింది. పత్రికలో ఏ పేజీకి వెళ్ళినా, అన్నీ చాలా బావున్నాయి అనిపిస్తోంది ఎప్పుడూ .

**శ్రీమతి విజయ లక్ష్మి , శ్రీ రామ మూర్తి , శ్రీమతి భాను ---- ఏలూరు . శ్రీ అరవింద , శ్రీ లక్ష్మీ నారాయణ , శ్రీమతి కల్పన --- పూనా .**

కరోనా విషాణువు ---19 కథ వెనుక కథ అంటూ వేమూరి వెంకటేశ్వరరావు గారు చాలా విపులంగా 2013 లో జరిగినవి దగ్గరనుండీ వ్రాసారు. కలిశపూడి శ్రీనివాసరావు గారు వ్రాసిన వ్యాస సంపదను మాకు బాగా అందిచ్చారు. ఇంద్రగంటి సుబ్బారావు గారు వ్రాస్తున్న 'ప్రేమంటే ఇంతే' కథ హాయిగా అనిపిస్తోంది. ఈ కరోనా గోలలో. బావా మరదళ్ల సంభాషణ ఆహ్లాదంగా అనిపిస్తోంది .

**శ్రీమతి సావిత్రి . శ్రీమతి పద్మ , శ్రీ రవి --- రాజమండ్రి. శ్రీ సుధాకర్, శ్రీ వేణు, శ్రీమతి విజయ--- విజయవాడ.**

డా. చాగంటి కృష్ణ కుమారి గారు ఇస్తున్న గడి -- నుడి కొద్దిగా కష్టంగా ఉన్నా ఇంట్రెస్ట్ గా ఉంటోంది . చాలా ఉపయోగం అని కూడా అనిపిస్తోంది. ఆర్ శర్మ దంతుర్తి గారు గజేంద్ర మోక్షం లో పోతన గారు వ్రాసిన పద్యం చదువుతుంటే మా చిన్నతం గుర్తుకు వచ్చింది. గజేంద్ర మోక్షం చదువుతుంటే నిజంగా వారు వ్రాస్తున్నవి పద్య రత్నాలే .

**శ్రీ విశ్వేశ్వర రావు , శ్రీ పుండరీ, శ్రీమతి సావిత్రి --- పిఠాపురం . శ్రీమతి శారద , శ్రీ ఫణి కుమార్ , శ్రీమతి మణి . --- కరీంనగర్ .**

శ్రీమతి ఆదూరి హైమావతి గారు వ్రాసిన తరువు తపన కథ వల్ల మఱ్ఱి చెట్టు, కాకి జీవిత కాలం ఇలాంటి విషయాలు కూడా తెలుస్తున్నాయి.పోడూరి శ్రీనివాసరావు గారు హాస్యానికి రాజు అంటూ పద్మనాభం గారి గురించి ఎన్నో విశేషాలు అందిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గారి ఊరే పద్మనాభం గారిదీ అన్నమాట. వారి గురించి చాలా బాగా వ్రాసారు .

**శ్రీమతి కుమారి . శ్రీ శ్రీనివాస్ , శ్రీమతి సుబ్బలక్ష్మి --- ఆదిలాబాద్ . శ్రీ మధు , శ్రీమతి అపర్ణ --- కాకినాడ.**

నందుల ప్రభాకర శాస్త్రి గారు ప్రతీ నెలా పల్లెటూరు తీసుకు వెళ్లి, అక్కడి కబుర్లే కాక ప్రేమ వివాహం మనిషి మనుగడ నుండీ ఉంది అంటూ బాగా వ్రాస్తున్నారు.

ఆచార్య మాదిరాజు రంగారావు గారు ఎనుబది ఐదేండ్ల సాహిత్యాభిమాని అని, తెలంగాణా మట్టి మీద ఆయనకున్న అభిమానం వారి సాహిత్యంలో ప్రస్ఫుటమవుతోంది అని తుమ్మూరి రామ మోహన్ రావు గారు చాలా బాగా వ్రాసారు .

**శ్రీమతి కనక దుర్గ, శ్రీ నరసింహ మూర్తి , శ్రీమతి దివ్యశ్రీ --- కడప . శ్రీ రవి కుమార్ , శ్రీ ఫణి , శ్రీమతి సుధ --- హైదరాబాదు .**

ఎలక్ట్రాన్ గారు స్వయం వరం కథ చాలా సరదాగానూ, ప్రస్తుత సమాజానికి తగినట్టుగాను ఉంది. ఎలక్ట్రాన్ గారు వ్రాసే ప్రతీ కథ సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది అనిపిస్తుంది.

**శ్రీరామారావు , శ్రీమతి అన్నపూర్ణ , శ్రీమతి ప్రసన్న, శ్రీ విజయ్ భాస్కర్ --- కర్నూలు.**

**అలాగే "ప్రహేళిక" -- జవాబు చెప్పగలరా? కి జవాబులు చాలామంది వ్రాస్తున్నారు. అందరి పేర్లు ఇవ్వలేము కాబట్టి ప్రతీనెలా కొందరి పేర్లు మాత్రమే వ్రాస్తున్నాము. అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము. అలాగే 'చైతన్యం సంకల్పబలం' పత్రికను అంటే ముఖ్యంగా అందులో వ్రాసే రచయితలను ఎంతో మంది విద్యాధికులు, పండితులు ప్రశంసిస్తున్నారు. ఈ అభినందనలు రచయితలవి, రచయిత్రికులవి.**

**అందరికీ కృతజ్ఞతలు**

**- ఎడిటర్**

# చర్చ

## భువనచంద్ర



శ్రీనాథుడు పండితుడు. శ్రీనాథుడి కొడుకు పుండరీకుడు. వేదవేదాంగాల గురించీ, ఇతిహాసాల గురించీ మాత్రమే కాక, వ్యాకరణ మీమాంసాది శాస్త్రాలని కూడా కొడుక్కి కూలంకషంగా వివరించి చెప్పాడు శ్రీనాథుడు. పుండరీకుడు ఏక సంథాగ్రాహి.

పద్దెనిమిది ఏళ్లకే తండ్రితో సమానుడయ్యాడు పుండరీకుడు-

"తండ్రీ.... నాకు అన్నీ అర్థమయ్యాయి. కానీ ఒక సందేహం మాత్రం నా మనసును విడిచిపోవటంలేదు. ఆత్మ పరమాత్మ, జీవుడు దేవుడు ఇవి వేర్వేరా ఒక్కటేనా? శరీరంలో వుండే ఆత్మ శరీరం వదలగానే పరమాత్మలో ఐక్యమవుతుందని అంటారు గదా! ఇన్ని కోట్ల జీవరాసులున్నాయి. దేని పద్ధతి దానిదే. దేని జీవలక్షణం దానిదే. అన్నింటిలోనూ ఉన్నది ఒకటే అయితే ఇన్ని వైవిధ్యాలు ఎందుకూ?

సరే, అన్నిటిలోనూ ఉన్నది ఒకటే అయితే పుణ్యాపాపాలు రెండూ చేసేదీ చేయించేదీ ఆ ఒక్కటేగా? అంతే కాదు... ప్రతి జీవికీ జాగృత్ స్వప్న సుషుప్తి అవస్థలు ఉన్నాయి. అలాగే ప్రతి జీవికీ సత్త్వ తమో రజో గుణాలున్నాయి. అలాగే సృష్టి సర్వమూ ఆధారపడింది పంచ భూతాలమీదనే గదా. ఆ పంచభూతాలూ లేనినాడు రూపమూ, నామమూ, యదార్ధమూ, శక్తీ అనబడేవే ఉండవు గదా! దీన్ని మీరు నాకు చెప్పాలి!"

"నాయనా... అన్నీ నీకు తెలిసిన విషయాలే. అన్నింటికంటే ముందు పుట్టింది లేక సృష్టించబడింది ఆకాశం. ఆకాశం అంటే అవకాశాన్ని ఇచ్చేది. ఇదిగో,



ఈ గదినిండా ధాన్యం బస్తాలు వున్నాయి. ఇక్కడ ప్రత్యేకంగా నీకు ఓ మంచాన్నీ, మేజానీ, కూర్చునేందుకు ఓ కుర్చీనీ వెయ్యాలంటే ఈ గదిలోని బస్తాలని తీసెయ్యాలి గదా. అలా తీసినప్పుడేగా నీకు మంచమూ, మేజాబల్లా, కుర్చీ వేసే అవకాశం లభించేదీ! కనక సర్వసృష్టికీ అవకాశమిచ్చే ఆకాశం సృష్టించబడ్డది. రెండవది వాయువు. వాయుకణాలు ఒకదానితో ఒకటి ఘర్షణ పడటం వల్ల వచ్చింది అగ్ని. ఒక ప్రత్యేక ఉష్ణోగ్రతలో వాయువు నుంచి ఉద్భవించింది జలం, ఆ జలం ఘనీభవించి ఏర్పడినదే భూమి. వరసగా చూస్తే, ఆకాశం, వాయువు, అగ్ని, జలము, భూమి. వీటిని మనం పంచభూతాలని వ్యవహరిస్తాం. ఈ పంచభూతాలవల్లే సర్వ సృష్టీ సాధ్యమయినది. ఇక నీవు చెప్పిన అవస్థా త్రయం, గుణత్రయాలు, సృష్టింపబడ్డ సకల చరాచర జీవులకీ వర్తిస్తాయి. కొన్నింటిలో అతి ప్రస్ఫుటంగా వ్యక్తమయితే, కొన్నిటిలో అతి స్వల్పంగా వ్యక్తమవుతాయి. రూపనామాలు సర్వ

జీవులకీ వున్నాయి. ఇక పదార్థమూ శక్తి విషయానికొస్తే అతి ముఖ్యమైనవి అవే. శక్తి పదార్థంలో వుంటే, పదార్థం శక్తి స్వరూపమే! వాటి స్థితి వేరే గానీ, అవి రెండూ ఒకే నాణేనికి రెండు పార్శ్వాలు. వాటిని విడదీయలేము" వివరించాడు శ్రీనాధుడు.

"ఇంకొంచెం స్పష్టంగా చెప్పండి" అడిగాడు పుండరీకుడు.

"ఈ కట్టెను కాస్త వెలిగించు" అగ్గిపెట్టె ఇచ్చాడు శ్రీనాధుడు. వెలిగించాడు పుండరీకుడు.

కట్టే అనేది పదార్థం. ఇప్పుడా పదార్థం నుంచి తన్నుకొస్తున్నది ఉష్ణశక్తే గదా! అంటే శక్తి పదార్థ రూపంలో ఉన్నదన్నమాట" నవ్వాడు శ్రీనాధుడు.

"మరి శక్తి పదార్థంగా మారడం?" అడిగాడు పుండరీకుడు.

"సూర్యశక్తి లేకపోతే యీ చెట్టు జాతులూ, జంతుజాలం, పక్షిజాలం, మనం, అసలు ఏమైనా ఉంటుందా?" అనునయంగా అన్నాడు శ్రీనాధుడు.

"అర్థమయింది తండ్రీ... ఆ సూర్యచంద్రులు లేనిరోజున సృష్టే వుండదు. సూర్యరశ్మి వలెనే కదా పత్రహరితం సృష్టింపబడేదీ, అదే లేనిరోజున ఆహారమెక్కడిదీ, జీవులెక్కడివీ! సర్వం గడ్డ కట్టిపోయి, ఆ మంచు కింద సర్వం సమాధి అవుతుంది" తండ్రి వంక చూస్తూ అన్నాడు పుండరీకుడు.

"మంచిది. ఇంకా ఇంకా మననం చేసుకో. మరిన్ని ఉదాహరణల్ని నువ్వే సమకూర్చుకో"



లేచాడు శ్రీనాధుడు.

*****

"తండ్రీ ఒక ప్రశ్న నన్ను నిన్నటినుంచీ వెంటాడుతోంది" అడిగాడు పుండరీకుడు.

"అడుగు..." వీరాసనంలో కూర్చుని అన్నాడు శ్రీనాధుడు.

"నిన్న తాతగారి ఆబ్దీకం జరిగింది కదా. మీరు పిండప్రదానం చేసి తర్పణాలు వదిలారు కదా. అసలు మనిషే పోయాక ఆ మనిషి శరీరం మళ్ళీ పంచభూతాల్లో కలిసిపోయాక యీ తద్దినాలూ పిండప్రదానాలూ, కాక-పిండాలూ అవసరమా?" అడిగాడు పుండరీకుడు. శ్రీనాధుడు చాలాసేపు మౌనంగా వుండి, "నాయనా, మంచి ప్రశ్న అడిగావు. ఈ కార్యక్రమాలు మన భారతదేశంలో తప్ప, అందునా బ్రాహ్మణుల్లోనూ, కొన్ని క్షత్రియ వంశాల్లోనూ తప్ప ప్రపంచంలో ఎక్కడా జరుగుతున్న దాఖలాలు లేవు. దశదిన కర్మతో అందరూ సరిపెడతారు. పాశ్చాత్యులకి అదీ లేదు. అయితే ఈ కర్మలవల్ల ప్రయోజనం ఉన్నదా లేదా అనేవిషయంలో స్పష్టత లేదు. శాస్త్రాలలో ఉన్నది. గరుడ పురాణంలో కొంత వున్నది. పిల్లలు లేనివారు చనిపోయాక ఆత్మ రూపంలో ఆకలి దప్పులతో అల్లాడుతూ ఉంటారని మహాభారతంలో వున్నది. పాండు రాజు కుంతి, మాద్రిలతో, కుంతి కున్న వరం వల్ల సంతానం పొందటం కూడా తన పితృదేవతలకు పిండం పెట్టే యోగ్యతా కోసమే. అయినా...." ఆగాడు శ్రీనాధుడు.

"చెప్పండి తండ్రీ... కుతూహలంగా అన్నాడు పుండరీకుడు.

"మన భారతీయ పురాతన



గ్రంథాల/ శాస్త్రాల ప్రకారం, అనేకానేక సూక్ష్మ/స్థూల లోకాలున్నాయి. ఈ భూగోళం వంటి అనేక వేల లక్షల గోళాల్లో, మనం ఊహించను కూడా వూహించలేని జీవులూ జీవరాశులూ ఉన్నాయి. అసలీ భూగోళంలోని జీవరాశుల్ని మనం నూటికి ఒక వంతు కూడా చూడలేదు. భూచర, ఖేచర (ఆకాశంలో చరించేవి), 'క్షే'చర (భూమి లోపలి పొరల్లో జీవించేవి, జలచర (నీటిలో జీవించేవి) జీవుల్లో ఎన్నిటిని చూశాం? రాక్షస బల్లులని చూడలేదు. రాబందుల్ని చూడలేదు. అనంత జలరాశిలో అద్భుతమైన తిమింగలాల్ని సముద్రపు ఒడ్డున నిలుచుని చూడగలమా? లేదు, అది సాధ్యం కాదు. కానీ శాస్త్రజ్ఞులు వాటినన్నిటినీ కనీసం శిలాజరూపంలోనైనా మన కళ్ళ ముందుకు తెస్తున్నారు. ఇప్పుడు నీ ప్రశ్నకు సమాధానం ఆలోచిస్తే, ఇన్ని వేల కోట్ల జీవరాశులకూ మూలమైన 'చైతన్యం' ఒక్కటే కదా!

మనిషికి పిండాలు పెట్టాల్సి వస్తే వీటన్నిటికీ కూడా తరవాత తరం జీవులు పిండాలు పెట్టాల్సిందేగదా. కానీ, పెద్దలేమన్నారంటే 'మనిషి బుద్ధిజీవి కనుక' అన్నారు. మరి ఇతర ఖండాలవారూ, ఇతర దేశాలవారూ జీవులు కారా?

మన పెద్దలు చెప్పినదాన్ని యథాతథంగా, ప్రశ్నలు వేయకుండా, కనీసం ప్రశ్న వేసే ప్రయత్నం కూడా చెయ్యకుండా ఆచరిస్తున్నామే గానీ, నిజంగా మనస్ఫూర్తిగా, నిస్సంశయంగా చేస్తున్నామా?" ఆగాడు శ్రీనాథుడు. పుండరీకుడు మౌనంగా తండ్రి వంకే చూడసాగాడు.

"ఒకప్పటి కొన్ని ఆచారాలు ఇప్పుడు మూర్ఖంగా కనపడవచ్చు. ఉదాహరణకి మడి కట్టుకోవడం, ఎవరితోటీ కరచాలనం చేయకుండా చేతులు జోడించడం, బయట నుంచి ఇంటికి రాగానే కాళ్ళూ, చేతులూ, ముఖమూ శుభ్రంగా కడుక్కోవడం కట్టుకోవడం ఇవన్నీ ఛాందసంగా కనపడేవి. కానీ ప్రస్తుతం 'కరోనా' అనే క్రిమి చేతుల్లో మానవులు చిక్కుకున్నాక, ఆనాటి ఆ పద్ధతులన్నీ అద్భుతమైనవీ, ఆరోగ్యవంతమైనవీ అని ఋజువు అయ్యింది. అలాగే రేపు యీ అపరకర్మలు కూడా అద్భుతమైనవీ, కేవలం భారతీయులు మాత్రమే అవగాహన చేసుకున్నవీ అని ఋజువు కావచ్చు. అందుకే అంటాను, ఈ విషయాలని నేనో, మరో పదిమందో కాక, పీఠాధిపతులూ, శాస్త్రాలను క్షుణ్ణంగా పఠించి నిష్ణాతులైన పండితులు సమావేశమై నిర్ణయించాల్సిన అవసరం వుందని!" ఆగాడు శ్రీనాథుడు.

"మీ ఉద్దేశ్యం ఏమిటి తండ్రిగారూ?" తండ్రినే సూటిగా చూస్తూ అడిగాడు పుండరీకుడు.

ఓ క్షణం ఆగి శ్రీనాథుడన్నాడు "నాయనా ఓ కిలో మట్టితో ఓ కోతి బొమ్మను చేశావు. కొంతకాలం తరవాత విసుగొచ్చి ఆ మట్టిని నీటితో తడిపి, ముద్దను చేసి, ఆ మట్టితోనే ఏనుగు బొమ్మను చేశావు. ఇప్పుడు ఆ కోతి ఏమయ్యిందీ అని?"

"కోతిని పూర్తిగా మట్టిగా మారిస్తేనేగా ఏనుగు బొమ్మ చేయటానికి వీలయిందీ?" అన్నాడు పుండరీకుడు.

"ఇప్పుడా ఏనుగు బొమ్మను మళ్ళీ తడిపి మట్టి చేసి, సింహం బొమ్మ చేశావనుకో, ఏనుగేమవుతుందీ?"

"అక్కడ ఏనుగూ లేదు, కోతీ ఉండదు. చేసిన సింహం బొమ్మ మాత్రమే వుంటుంది" స్పష్టంగా చెప్పాడు పుండరీకుడు.

"కదూ! మనిషి అనే బొమ్మ సృష్టికి మూలమయిన పంచ భూతాలలో కలిసిపోయింది. అది ఏ రూపు సంతరించుకున్నా తిరిగి 'అదే మనిషి'గా రూపు దిద్దుకోలేదుగా! అందుకే నా దృష్టిలో అపరకర్మలు అనవసరమనిపిస్తుంది. అలాగే ఏనుగు కోతికి మరుజన్మ కాదుగా. ఏనుగు సింహం యొక్క గతజన్మ కాదుగా. పదార్థం అక్కడే వుంది. మారింది రూపనామాలు, గుణాలూ మాత్రమే. ఏమైనా మళ్ళీ మళ్ళీ చర్చిద్దాం" అంటూ లేచాడు శ్రీనాథుడు. పుండరీకుడూ లేచాడు... ఆలోచనతో.

మళ్ళీ కలుద్దాం,

భువనచంద్ర

# పూరి జగన్నాధ స్వామి వైభవం

డా.పోచనపెద్ది వెంకట మురళీ కృష్ణ



పూరి జగన్నాధుని రధయాత్ర తెలుగువారికి అత్యంత ప్రీతి పాత్రమైనది. కాని ఆ స్వామికి సంబంధించిన పురాణగాధ సంపూర్ణంగా కొద్దిమందికి మాత్రమే తెలుసు.
స్కాందపురాణాంతర్గతమైన జగన్నాధ క్షేత్ర మాహాత్మ్యాన్ని యధామూలంగా, సరళ, వ్యావహారిక భాషలో అనువదించి మన పాఠకులకు ప్రతి నెల అందిస్తున్నాము. చదవండి, చదివించి మోక్షాన్ని పొందడి.

\- సంపాదకురాలు

## 12.వ అధ్యాయం

## జైమిని - ఋషి సంవాదం

## ( ఏకామ్రనాధుని వృత్తాంతం)

నారదుని మాటలు విని ఇంద్రద్యుమ్నుడు ఆనందించి,"గత జన్మలో నేను చేసిన పుణ్యాం చాల గొప్పది. బ్రహ్మాదులుకూడా నాకు సహాయ పడుతున్నారు. నారదుని సహాయకునిగా బ్రహ్మ పంపించారు." అని మనస్సులో అనుకొని ఆనాటి సభ ముగించాడు.

మరుసటిరోజు ఉదయం నిత్య కర్మలు ముగించుకొని, ఓఢ్ర దేశపు రాజు మార్గంచూపిస్తూఉండగా ఏకామ్రము అను ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడనుండి ముందుకు వెళ్ళి "గంధవతి" అను నదిని దాటారు. అక్కడికి చేరగానే శంఖము, కాహలము, మృదంగ ధ్వనులు, వినబడ్డాయి." మహర్షి`1 ఈ శబ్దం ఎక్కడనుండి వస్తోంది? సమీపంలో ఏదైనా దేవాలయం ఉందా? మనం పరమేశ్వరుని సమీపించామా?" అని అడిగాడు.

" రాజా1 ఈ క్షేత్రం రహస్యమైనది. ఇక్కడ ఉన్న దైవంగూర్చి ఎవరికి తెలియదు. విద్యాపతి ఇంద్రియ నిగ్రహం కలవాడు కనుక స్వామిని ప్రత్యక్షంగా చూడకలిగాడు. నీలాద్రి ఇక్కడికి మూడు

యోజనాలదూరంలోఉంది. ఈ క్షేత్రం ఏకామ్రవనం. శివుడు భయపడి పారిపోయి వచ్చి ఇక్కడ శరణు పొందాడు." అని నారదుడు చెప్పాడు.

"నారదా! మీరు చెప్పిన విషయంఆశ్చర్యంగా ఉంది. త్రిపురాలు జయించిన పరమేశ్వరుడు ఎందుకు భయపడ్డాడు? ఇక్కడ ఎవరిని శరణు కోరాడు?"అనిఇంద్రద్యుమ్నుడు నారదుని అడిగాడు.

"రాజా! పార్వతి తపస్సుకు శివుడు మెచ్చుకొని ఆమెను వివాహం చేసుకున్నాడు. ఆనాటినుండి పరమేశ్వరుడు హిమవత్పర్వతంపై ఉంటున్నాడు". ఒకరోజున పార్వతి తల్లితో కలిసి దేవాలయానికి బయలు దేరింది. "పార్వతీ1 నీవు కష్టపడి తపస్సు చేసావు. కులహీనుడిని,గుణహీనుడిని,వృద్ధు ని వివాహం చేసుకున్నావు. వివాహం అయినా మాదగ్గరే ఉంటున్నావు. లోకంలో కన్యలు వివాహం అయినతరువాత పుట్టింటినుండి అత్తారింటికి వెడతారు. ఈ విషయం అల్లుడిదగ్గర అనకు. హాస్యానికి అన్నాను' అని మేనక పార్వతితోఅంది.

పార్వతి తల్లి మాటలకు కోపగించి, భర్తను సమీపించి" నాధా! మనం ఇక్కడ ఉండవద్దు. ముల్లోకాధిపతియైన మీరు ఇక్కడ ఉండకూడదు. మీకు నచ్చిన ప్రదేశంలోనే నేను ఉంటాను" అని పార్వతి పరమేశ్వరుని ప్రార్ధించింది. శివుడు పార్వతి కోరికను మన్నించి, వృషభ వాహనాన్ని ఎక్కి, అనేక తీర్థాలు దాటి, ప్రయాగ దాటి, వారాణసి చేరుకున్నాడు. అక్కడ పార్వతికోసం ఒక నగరం నిర్మించాడు. ఐదుక్రోసుల దూరం వ్యాపించి ఉంది. విశ్వకర్మ నిర్మించిన ఆ నగరంలో అనేకసుందరభవనాలు,ఉపవనాలు, పెక్కుతీర్థాలు ఉన్నాయి. ఒకభవనంలో పార్వతీ పరమేశ్వరులు ఉంటున్నారు. విశ్వనాధుడు ఎప్పుడు ఆ నగరాన్ని విడిచి పెట్టడు. అందువలన కాశీనగరాన్ని అవిముక్తక్షేత్రం అని పిలుస్తారు. పరమేశ్వరుడు అక్కడ కోటి ఆత్మ లింగాలను ప్రతిష్టించి, కైలాసానికి వెళ్లిపోయాడు. తరువాత ఆ నగరాన్ని అనేకమంది రాజులు పాలించారు. ద్వాపరయుగంలో కాశిరాజు తపస్సు చేసి పరమేశ్వరుని మెప్పించి, యుద్ధంలో శ్రీ కృష్ణుని జయించునట్లు వరాన్ని పొందాడు.

కాశిరాజు వరగర్వితుడై శ్రీకృష్ణుని యుద్ధానికి పిలిచాడు. ఈవిషయం తెలుసుకొని కృష్ణుడు చక్రాయుధాన్ని ప్రయోగించాడు.ఆ చక్రం కాశి రాజు తలను నరికి, నగరాన్ని దహించి వేసింది. చక్రాయుధాన్ని చూసి పరమేశ్వరుడు కోపంతో పాశుపతాస్త్రాన్ని ప్రయోగించాడు. ఒకప్పుడు శివుడు తపస్సుచేసి నారాయణుని మెప్పించి పాశుపతాన్ని వరంగాపొందాడు."ఈ పాశుపతాన్ని నాపై ప్రయోగిస్తే నిష్ఫలం అవుతుంది' అని నారాయణుడు ఆనాడు చెప్పాడు. పాశుపతం చక్రాయుధాన్ని ఏమి చేయలేక పోయింది. చక్రాయుధం కాశీ నగరాన్ని దహించి వేస్తోంది. శివుడు భయపడి, నారాయణుని ఈ విధంగా స్తుతించాడు.

పరమేశ్వరుడు నారాయణుని స్తుతించుట--------

**నారాయణ పరంధామ పరమాత్మన్పరాత్పర**

**సచ్చిదానంద విభవ నిరంజన నమోఽస్తుతే**

**జగత్కారణ సృష్ట్యాది కర్మకృద్గుణ భేదతః**

**మాయయా నిజయా గుప్తస్వప్రకాశ నమోస్తు తే**

నాంతర్బహిశ్చాంతర్దూరస్థోనికటాశ్రయః

గురుర్లఘుఃస్థిరో&ణీయాన్స్థవీయాంశ్చనమోస్తుతే

కోటయశ్చతురాస్యస్య పలార్ధం మమ చాతుల

యదపాంగ విలాసోత్థం తస్మై కాలాత్మనే నమః

ఏకైక రోమాకలిత బ్రహ్మాండ గణసంవృతమ్

మానాతీతం వపుర్యస్య తస్మై విశ్వాత్మనే నమః

స్వకాలపరిమాణేన వేధసః ప్రలయోద్భవౌ

మన్వంతరాది ఘటనా కలనాయ నమో&స్తుతే

సృష్టో&హం తమసా నాధత్వత్ ప్రభావానభిజ్ఞకః

తత్ క్షమస్వాపరాధం మే త్రాహిమాంశరణాగతమ్

నారాయణా, పరంధామా, పరమాత్మా, పరాత్పరా, సచ్చిదానందవిభవా, నిరంజనా నీకు నమస్కారము. జగత్తు ఏర్పడుటకు కారణమైన వాడవు. గుణ భేదముచే లోకాలను నడిపిస్తున్నావు. మాయచే కప్పివేయబడిన వాడవు. లోపల బయట, దగ్గర దూరం, గురువు లఘువు, అణువు స్థూలము వంటి భేదము లేని వాడవు. బ్రహ్మకు, నాకు అనేక యుగాలు గడిచిపోయినా నీకు ఒక్క క్షణంకూడా గడవదు. ఇదంతా నీ కడగంటి చూపు వలన జరుగుచున్నాయి. కాల స్వరూపుడవయిన నీకు నమస్కారం. నీ ఒక్కొక్క రోమంలో బ్రహ్మాండాలు ఇమిడి ఉన్నాయి. వాటిని లెక్కించుట ఎవరికి సాధ్యం కాదు. విశ్వాత్మకుడవయిన నీకు నమస్కారం. చీకటిచే సృష్టించబడిన నేను నీ ప్రభావాన్ని తెలుకోలేకపోయాను. నిన్ను శరణు కోరాను, నన్ను క్షమించు అని శివుడు నారాయణుని వేడుకు న్నాడు. ( 1 - 64 )

విష్ణువు చక్రరూపాన్ని విడిచిపెట్టి ప్రత్యక్షమయ్యాడు. శంఖ చక్ర గద దరించి, గరుడినిపై కూర్చుని ఉన్నాడు. ఎడమవైపున లక్ష్మీ దేవి ఉంది. కుడివైపున సత్యాదేవి ఉంది. భయకంపితుడైన శివునితో నారాయణుడు ఈవిధంగా అన్నాడు.

శివా! ఇంతకాలానికి ఇటువంటి దుర్బుద్ధి ఎట్లు కలిగింది? నా శక్తిని నీవు తెలుసుకొన లేవు. నా కోప స్వరూపమయిన ఈ చక్రము నిన్నుకూడా విడిచి పెట్టదు. ఈ కాశీ నగరం నిలవాలంటే నీవు పురుషోత్తమక్షేత్రానికి వెళ్ళు. దక్షిణసముద్రతీరంలో నీలాద్రి పర్వతం ఉంది. పదియోజనాల దూరం వ్యాపించి ఉంది. చిత్రోత్పలా నది వరకు వ్యాపించి ఉంది. దక్షిణాన్ని సముద్ర తీరం వరకు వ్యాపించి ఉంది. అక్కడ నారాయణుడు నాలుగు రూపాలలో ఉన్నాడు. అక్కడికి ఉత్తర దిక్కున ఏకామ్రము అను వనం ఉంది. పార్వతీ సహితుడవై నీవు అక్కడ నివసించు. బ్రహ్మ అక్కడ కోటిలింగాలు ప్రతిష్టించి నీకు అభిషేకాలు చేస్తూఉంటాడు. మణికర్ణిక అనుతీర్థం అక్కడ ఉంది. నీవుఅక్కడికి వెళ్ళి నివసించు అని విష్ణువు ఆదేశించాడు.

శివుడు నారాయణునికి నమస్కరించి ప్రభూ నీ అజ్ఞను తప్పక పాటిస్తాను. నేను పురుషో త్తమ క్షేత్రానికి వెడతాను, కాని ఆక్షేత్రాన్ని నీవే పరిపాలించాలి అని పరమేశ్వరుడు ప్రార్థించాడు. నారాయణుడు బలరామునితోను, లక్ష్మీ దేవితో కలిసి అక్కడ ఏకామ్రనాథుని సేవిస్తున్నారు. ఏకామ్ర నాథుని బ్రహ్మ ప్రతిష్టించాడు. మనం అక్కడికి వెళ్ళిపార్వతీపరమేశ్వరులను అర్చిద్దాం. మనలోని అజ్ఞానం నశిస్తుంది. మనలోని రజోగుణం నశిస్తుంది. ఈ క్షేత్రాన్ని విరజ మండలం అని పిలుస్తారు. మనలో సత్వగుణం పెరుగుతుంది. మన మనస్సులో విశ్వాసం పెరుగు తుంది. ఈ విషయాన్ని విష్ణువు ఆజ్ఞచే రహస్యంగా ఉంచబడింది అని నారదుడు చెప్పాడు.

ఆమాటలు విని ఇంద్రద్యుమ్నుడు ఆశ్చర్యపోయాడు. బ్రహ్మర్షి! మనం ఆ క్షేత్రానికి వెడదాం. అని రాజు ప్రార్థించగా, నారదుడు ముందుకి కదిలాడు. మధ్యాహ్న సమయానికి ఏకామ్ర వనానికి చేరుకున్నారు. అక్కడ ఉన్న బిందు తీర్థంలో స్నానం చేసారు. పురుత్తముని యధావిధిగాఅర్చించారు.కోటీశ్వరుని అర్చించి అనేకదానాలుచేసాడు.శివునిస్తుతించాడు. వీణావాద్యం చేసాడు. రాజు భక్తికి సంతసించి పరమేశ్వరుడు ప్రత్యక్షమయి రాజుతో ఈ విధంగా అన్నాడు. రాజా! నీవంటి వైష్ణవ భక్తుడు మరొకడు లేడు. నీ చిరకాల కోరిక తీరుతుంది అని చెప్పి పరమేశ్వరుడు అక్కడే అంతర్ధానమయ్యాడు.

ఓ నారదా! ఇంద్రద్యుమ్న మహారాజు చేత ఇక్కడ అశ్వమేధ యాగం చేయించి, పురుషోత్తమ క్షేత్రంలోని అంతర్వేదికి తీసుకొనిరా. ఆక్షేత్రాన్ని రక్షించడానికి నేను ఎనిమిది రూపాలలో ఉన్నాను. అక్కడ నేను నీలకంఠుని రూపంలో దుర్గా దేవితో కలిసి ఉన్నాను. నీలస్వరూపంలో ఉన్న విష్ణువు అంతర్ధానమైన ప్రదేశంలో శ్రీ నరసింహ స్వామిని ప్రతిష్ఠింప చేయి. రాజు అశ్వమేధ యాగం చేసిన తరువాత దివ్యమైన కల్ప వృక్షాన్ని చూపించు. విశ్వకర్మ ఆ వృక్షముయొక్క కొమ్మలనుండి నాలుగుప్రతిమలు చేస్తాడు. ఆ విగ్రహాలను, బ్రహ్మ ప్రతిష్ఠిస్తాడు. ఈ స్వామి చరిత్రను నీవుకాని, నేను కాని, బ్రహ్మ కాని తెలుసుకో లేము. స్వామి ఆజ్ఞలనుపాటించిన వారిని అనుగ్రహిస్తాడు. అని నీలకంఠుడు ఆజ్ఞా పించాడు.

స్వామి! నీవు చెప్పినట్లు చేస్తాను. బ్రహ్మ కూడా నాకు ఈ విధంగానే చెప్పారు. బ్రహ్మ, మీరు ఒకటే. ఇంద్రద్యుమ్నుని సహాయంతో పురుషోత్తముడు అందరికి అందుబాటులో ఉంటాడు. అతని బలగాన్ని తీసుకొని వెడతాను అని నారదుడు పరమేశ్వరునికి విన్నవించాడు. అలాగే అని శివుడుఅంతర్ధానమయ్యాడు.

నారదుడు రాజు రధాన్ని ఎక్కి పురుషోత్తమ క్షేత్రానికి బయలు దేరాడు.రెండురోజులు ప్రయాణం చేసి కపోతేశుని క్షేత్రానికి చేరుకున్నారు. అక్కడికి తూర్పుదిక్కున సముద్రతీరంలో బిల్వేశుని క్షేత్రం ఉంది. రాజు, నారదుడు అక్కడ పూజాదికాలు నిర్వహించి, మనస్సులో పురుషోత్తముని స్మరించుకుంటు.నీలాద్రికిబయలు దేరారు.

**స్కాంద పురాణంలోని వైష్ణవఖండంలోని పురుషోత్తమ క్షేత్ర వైభవంలోని, జైమిని ఋషి సంవాదము అను పన్నెండవ అధ్యాయం సమాప్తం.**

# సప్త మోక్ష నగరాలు



కొత్త రామానందం

జీవితం ---- ముఖ్యంగా మానవ జీవితం గొప్పది. అమూల్య మై నది. ఆధ్యాత్మిక లో చెప్పాలంటే దుర్లభమై నది. కేవలం లౌకిక జీవితాన్ని ఆరాధించే వారి సంగతి పక్కనుంచితే భగ- వంతుడే పర- మావధిగా ఆయనను పొందేందుకే మానవ జీవితం అనే స్పృహ కలిగి, ఆ గమ్యానికే దృఢ చిత్తంతో సమాయతమ్తై న వారికి జీవితం అపురూపమై నది. మానవ జన్మ ఓ దివ్య వరంగా లభించింది. దీనిని దుర్వినియోగం చేసుకోకూడదంటారు మన పెద్దలు. జ్ఞానం లేకుండా ముక్తి లక్తి భించదు. అందుకే మహాపురుషులను ఆశ్రయించి, ఆత్మ --పరమాత్మ జ్ఞానం పొందాలి. ధర్మార్థ కామమోక్షాన్ని విడిచి మధ్య ఉన్న అర్థ కామాల వెంట నేటి మనిషి పరుగులు చేస్తు న్నారు. పరమాత్మ పట్ల చిత్తం అంటే మనసును లగ్నం చేయాలి. మన మనసు ప్రవరనను నిరో త ధించడమే యోగం.

ఎన్ని ఒడుడుకులు ఎదురైనా పదిలంగా బతకాలని ప్రతి జీవి తాపత్రయపడుతుంది. అందులో ప్ర- మాదరహితంగా, ప్రమోద భరితంగా సాగాలనే కాంక్ష అంతర్లీనమై ఉంటుంది. జటిల సమస్యలు ఎదు- రైనప్పుడు ఏమై నా మహిమాన్విత శక్తి తనకు సహక క్తి రించాలని ఆశించడం సహజం. భగవంతుని అనుగ్రహం పొంది, సమస్యలను అధిగమించగల శక్తి పొందాలనే ప్ర- యత్నమే --- భక్తి మార క్తి గం . భగవంతుడు అపార కరుణా సముద్రుడు. దయాళుడు. ఆయన మానవునికి సద్బుద్ధినిచ్చి సన్మార్గంలో నడిపిస్తా డు. అందరికీ ప్రేరణ ఇస్తా డు. ఆయన ప్రేరణ జగతి జాగృతికి ఆధారం. భవ బంధాలనుండి విముక్తి చేయడానికి ఎ క్తి న్నో మార్గాలు చూపాడు. ఎన్నో దివ్య ధామాలను సృష్టించాడు. వేదాలు పుట్టిన ఈ పవిత్ర భూమిపై ముక్తి ధామాలుగా సప నగరాలు ఉన్నాయి. అందు పరో త - మాత్మ అనేక అనేక అవతారాలుగా ఉద్భవించి దుష్ట శిక్షణలు గావించి తన మహిమలతో కృపాదృష్టితో కాపాడుతున్నాడు, మరియు నూతనోత్సాహాన్ని నింపుతున్నాడు.. "అయోధ్యా, మధురా మాయా, కాశీ కంచి అవంతికాపురి ద్వారవతి చైవ సప్తైతే మోక్ష దాయకా" భారత దేశంలో అనేక దివ్య క్షేత్రాలు ఉన్నాయి. అయితే సప మోక్ష నగరాలు మోక్ష్ త ధామాలుగా ప్రసిద్ధి గాంచి మనందరకూ సుఖ శాంతులు, విజయ కాంతులు ప్రసాది- స్తు న్నాయి. అందువల్ల మనకు ఆధ్యాత్మిక చైతన్యం విరాజమానమై దైవం పట్ల భక్తి ప్రపక్తి త్తులు పెరిగి ఆత్మ విచారణ చే- యగలుగుతున్నాము. ధర్మ బద్ధమై న జీవనాన్ని ఎంపిక చేసుకుని పుణ్యా క్షేత్రాలను సందర్శిస్తూ ముక్తి కోసం ప్రయ క్తి త్నించడం మన ధ్యేయంగా చేసుకోవాలి. ముఖ్యంగా జీవిత కాలంలో సప్త మోక్ష ధామాలను దర్శించి పునీతులమవ్వాలి. భగవంతుడు భక్తుని నుండి కోరుకునేది కూడా అదే.

ఆసేతు హిమాలయ పర్యంతం వ్యాపించిన మన భారతావనిలో ఎన్నో జాతులు, తెగల ప్రజలు, భాషలు ఉన్నా మొత్తం జాతినంతటి- నీ సమై క్య పరచి ముందుకు నడిపిస్తుంది మన సనాతన సంస్కృతి. అట్టి సంస్కృతికి ప్రతిరూపాలు మన పుణ్యా క్షేత్రా- లు, తీర్థాలు. వాటిలో అనాదికాలం నుంచి విఖ్యాతి చెంది భక్తులకు మోక్షదాయికాలుగా ఏడు పుణ్యా క్షేత్రాలు అత్యంత ప్రాముఖ్యత పొందాయి.

**అవి అయోధ్య, మధుర, మాయ (నేటి హరిద్వార్), కాశీ, కంచి, అవంతిక(నేటి ఉజ్జ- యిని) మరియు ద్వారక.**

# 2. మధుర

**పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం**
**ధర్మ సంస్థాపనాయ సంభవామి యుగే యుగే**

అధర్మపరులను, దుష్టులను శిక్షించి, ధర్మపరులను, సాధువులను రక్షించి, ధర్మాన్ని ప్రతిష్ఠించడానికి శ్రీ మహావిష్ణువు అంశగా అవతరిస్తుంటాడు. ఇదే అవతారాల ప్రధాన ఉద్దేశ్యం.

శివ భక్తులను శైవులనీ, విష్ణు భక్తులను వైష్ణవులనీ, శాక్తేయులనీ, గాణపత్యులనీ వివిధ దేవతల భక్తులని పిలుస్తూ, ఒక కృష్ణుని భక్తులను మాత్రం మనం భాగవతులంటున్నాం. కృష్ణ చరిత్ర చెప్పే గ్రంధాన్ని భాగవతమనియూ, కృష్ణుడు చెప్పిన గీతను భగవద్గీత అంటున్నాం. శ్రీకృష్ణ పరమాత్మది పరిపూర్ణ అవతారం. మత్స్య, కూర్మ తదితర అవతారాలు, ఆ యా ప్రయోజనాలు సిద్ధించిన తర్వాత ఉపసంహరింపబడ్డాయి. రాములవారు తన పరమాత్మ లక్షణాన్ని మరుగున పరుస్తూ వచ్చారు. రామయ్య తాను ఆకృతి పొందిన ధర్మమై వుండి, ఇతరులకు మార్గదర్శకమైన జీవితాన్ని గడిపారు. అయితే శ్రీకృష్ణ సమయంలో 'కృష్ణస్తు స్వయం భగవాన్' అని తన లీలలు ప్రదర్శించాడు. భగవంతుడనని చెప్పుకున్నాడు. మానవుడిగా కనిపించినా భగవతత్వం బహిర్గతం చేశాడు.



కృష్ణావతారంలో శ్రీకృష్ణ పరమాత్మ మన కష్టాలను తొలగించడమే కాకుండా ఎంతోమందిని భవ బంధ విముక్తులను చేయడానికి పూనుకున్నాడు. మునుపు రామావతారంలో ఎంతోమందికి ఇచ్చిన వాగ్దానాలు, వరాలు తీర్చడం జరిగింది. ఈవిధంగా ద్వాపరంలో ప్రతి చర్యా, ప్రతి లీలా భూభారాన్ని తగ్గించడానికీ, కొందరికిచ్చిన వాగ్దానాలు తీర్చడానికీ, శాప విమోచనాలు చేయడానికీ ధర్మ సంస్థాపనకి దారితీస్తూ భగవత్తత్వాన్ని వెల్లడించేటట్లుగా స్పష్టం అవుతుంది.

భూదేవికి అభయమిచ్చి ఏర్పరిచిన పథకం ప్రకారం, దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణుడు ఉద్భవించవలసి ఉంది. కంసునిగా పుట్టిన కాలనేమిని ప్రధానంగా సంహరించాల్సి ఉంది. మగధరాజు జరాసంధుని, ప్రాగ్జోతిష్యపురాధిపతి అయిన నరకుని, మరియు ఎంతోమంది రాక్షసులను హతమార్చుటకు, నలకుబేర మణిగ్రీవులకు శాప విముక్తి కలిగించుటకు, తనను ఆశ్రయించినవారి పాపాలను

గ్రహించి వారియందలి దుర్గుణాలను నిర్మూలించుటకు నిష్కామ కర్మయోగిగా లోకోద్ధరణ చేయు కృష్ణావతారాన్ని ఎన్నుకుని దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా చెరసాలలో అవతరించాడు. తను ఉద్భవించగానే దేవకీ వసుదేవులకు పీతాంబరము, వనమాల, కిరీటము, శంఖ చక్ర గద సాంగములను ధరించి శ్రీ మహావిష్ణువుగా దర్శనమిచ్చాడు.

శ్రీకృష్ణుడు రాజకుటుంబానికి చెందిన వ్యక్తి అయినా పుట్టింది మధురా నగరి నరేశుడయిన ఉగ్రసేనుడి రాజ్యంలో, చెరసాలలో, ద్వాపర కలియుగాల సంధిలో శుక్ల నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి నాడు రెండు ఝాముల రాత్రి సమయాన జన్మించాడు. ఉదయించిన శిశువు చిరునవ్వులు చిందిస్తూ సమస్త కళామయమూర్తిగా తేజరిల్లుతున్నాడు. తన కడుపు పంట అయిన శ్రీహరిని చూసి దేవకీదేవి సంతోషించింది. శిశువు వక్షస్థలంపై శ్రీవత్సమనే పుట్టుమచ్చ గోచరిస్తోంది.

చిన్నారి శిశువును చూసి 'ఈ పాపడు' బ్రహ్మను కన్న విష్ణువేనని ఆశ్చర్యంతో, ఆనందంతో వసుదేవుడు సాష్టాంగ నమస్కారం చేశాడు. లోకాలన్నింటినీ ఏలే తండ్రియే నా చిట్టి తండ్రిగా అవతరించాడని సంబరపడ్డాడు. భగవానుడు శ్రీకృష్ణునిగా దేవకీ వసుదేవులకు పుట్టడానికి గల



కారణం తెలిపాడు. స్వాయంభువ మన్వంతరంలో వృశ్ని, సుతవులు భార్యాభర్తలుగా ఉండి, పన్నెండువేల దివ్య సంవత్సరాలు తీవ్ర తపస్సు చేయగా, శ్రీహరి ప్రత్యక్షమై వరం కోరుకోమనగా శ్రీహరినే మూడు జన్మలు కొడుకుగా పుట్టమని కోరుకున్నారు. ఆ కారణాన ఆ జన్మలో వారికి శ్రీహరి వృశ్నిగర్భునిగాను, తరువాత జన్మలో అదితి కశ్యపులకు వామనునిగాను జన్మించి, ద్వాపరయుగంలో మూడవసారి కూడా దేవకీ వసుదేవులకు జన్మించి వృశ్ని సుతవులకే కొడుకుగా ఆవిర్భవించాడు. జన్మించిన వెంటనే శ్రీహరి రూపుగా దేవకీ వసుదేవులకు కనబడి, ఇక జన్మలు లేనట్లూ, ఈ జన్మలోనే ముక్తి లభించేట్లు తెలిపాడు. తరువాత శిశువు రూపంలోకి మారిపోయాడు.

భగవానుని ఆదేశం మేరకు వసుదేవుడు బాలుడిని తన శిరస్సుపై ధరించి కారాగారం నుంచి బయటకు హరి మాయ తోడుతో వచ్చాడు. కారాగారం తలుపులు తెరుచుకున్నాయి. అంతకుముందు కదులుతున్న కాపలాదారులందరూ చేష్టలుడిగి నిద్రించారు. బిడ్డను తీసుకుని జడివానలో యమునను దాటుచుండగా ఉరకలెత్తుతున్న యమునా నది నిలువునా చీలి రహదారిగా ఏర్పడింది. ఆదిశేషుడు తన పడగలతో గొడుగు పట్టాడు. ద్రేపల్లెలో నందుని సతి యశోద వద్ద బిడ్డను నుంచి, యశోదకు పుట్టిన ఆడశిశువును తీసుకుని తిరిగి కారాగారంలోకి ప్రవేశించాడు. పాపను దేవకికి ఇచ్చాడు. పరమాత్మని వదిలి దూరమైన జీవులకు మిగిలేది కారాగృహమేనేమో!

దేవకికి పుట్టిన శ్రీకృష్ణ పరమాత్మ యశోదవద్దకు చేరి, ఆమె స్తన్యాన్ని గ్రోలి, తన లీలలతో ఆనందింపచేశాడు. యశోద స్తన్యాన్ని గ్రోలి ఆమె వద్దే పెరగడానికి గల కారణం కొంత భాగవతం తెలుపుతుంది. ద్రోణుడనే వసువు, అతని భార్య ధరాదేవి వసుధపై జన్మించమని బ్రహ్మ తమకు తెలుపగా 'విశ్వేశ్వరుడైన విష్ణు సేవారతి మాకిస్తేనే మహిలో జన్మిస్తామని కోరారు. దానికి హరిని సేవించే భాగ్యాన్ని కోరిన కారణం వల్ల కృష్ణుని పెంచగలిగారని భాగవతం చెబుతున్నది.

కోరికలనే కంసుడు ఉన్నంతకాలం శ్రీకృష్ణుడు మధురలో ఉండలేడు. సజ్జనులు, కల్లాకపటం ఎరుగని గోపబాలురున్న గోకులానికి తరలివెళ్ళాడు. శ్రీకృష్ణుని అవతార క్రమాన్ని పరిశీలించినపుడు, గోకులంలో శైశవ దశ, బృందావనంలో బాల్యదశ, మధురలో కౌమారదశ, ద్వారకలో యవ్వన, ప్రౌఢ వృద్ధాప్య దశలను గడిపినట్లు తెలుస్తుంది. అయితే మన మనసులో బాగా ముద్రించుకుపోయినవి ఆ స్వామి చేష్టలే. బాలునిగా ఆయన లీలలు మిన్నవి. మన మనసులు అలౌకిక ఆనందానుభూతికి లోనవుతుంటాయి. అందుకే కృష్ణ కీర్తనలు చేసిన జీవులు తమ రచనలలో ఎక్కువ భాగాన్ని కృష్ణుని బాల్య లీలల వర్ణనకే అంకితం చేస్తుంటారు.

మహాకవి పోతనామాత్యుడు భాగవతంలో శ్రీకృష్ణుని డింభకునిగా వర్ణించాడు. ఆ డింభకుడు సామాన్యమైన డింభకుడు కాదు. లోక రక్షకారంభుడు. భక్త పాలన కళా సంరంభకుడు. మహా ఆనందాంగనా డింభకుడు!!!ఆ డింభకుని లీలా విశేషాలతో సృష్టిలోని సమస్త జీవులూ పులకించిపోతుంటాయి.

## 'మధుర' క్షేత్రం



యుగయుగాల చరిత్ర గల మధురా నగరం, కృష్ణుని ఆట స్థలంగా మాత్రమే కాదు, శాపగ్రస్తులైనవారికి విమోచనా క్షేత్రంగా శ్రీకృష్ణ భక్తుల పాలిత భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. ఈ క్షేత్ర మహాత్మ్యాన్ని శ్రీమద్ భాగవతం, విష్ణుపురాణం, వాయుపురాణం,- హరివంశం, మత్స్య పురాణం, గర్గ సంహిత వంటి గ్రంథాలలో విపులంగా తెలుపబడ్డాయి. సప్త మోక్ష క్షేత్రాలలో 'మధుర' ఒక మోక్ష ధామంగా విరాజిల్లుతున్నది. ఉత్తరదేశ యాత్ర చేపట్టిన ప్రతి భక్తుడు మధురా నగరాన్ని భక్తి శ్రద్ధలతో సందర్శించి పునీతుడౌతాడు. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి లోని అడుగడుగునా తిలకించే సన్నివేశాలు సంభ్రమాశ్చర్యాలకు లోనుచేస్తాయి. అట్టి మోక్షధామంలో నివసించేవారికి మోక్షం తథ్యం. కాశీలో వేయి సంవత్సరముల పాటు తపస్సు చేసిన ఫలితం మహాకుంభమేళాలో పూజాదులు చేసిన ఫలం, పుష్కర్ లో కార్తీక స్నానాలు చేసిన ఫలితం ఒక్క మధుర క్షేత్ర సందర్శనతో కలుగుతుంది.

ఉత్తరప్రదేశ్ లోని మధురకు దేశంలోని అన్ని ప్రాంతాలనుండి ప్రయాణ సౌకర్యాలున్నాయి. ఢిల్లీ నగరానికి 151కి.మీ. దూరంలో ఈ పుణ్య క్షేత్రం యమునానది తీరాన అలరారుతున్నది. రాధాకృష్ణుల దివ్య ప్రేమకు, రసమయ రాసక్రీడకు వేదిక అయిన బృందావనం మధురకు 8 కి.మీ. దూరంలో ఉన్నది. బతుకు బాధలు మర్చిపోయి, వెతల వేదనలు తీరి, కష్టాల కన్నీళ్లు కరిగిపోయి బ్రహ్మానందాన్ని దోసిళ్ళతో జుర్రుకోవాలంటే ప్రతి కృష్ణ భక్తుడు విధిగా దర్శింపదగిన ఆధ్యాత్మిక పుణ్యాస్థలి మధుర. ఇది భూలోకానికి దిగివచ్చిన భూలోకం.

మధురా నగరం గురించి రామాయణం ఉత్తర కాండలో ప్రస్తావించబడింది. కృతయుగంలో మధువనే రాక్షసుడు ధర్మ నిరతుడై వెయ్యి సంవత్సరాలపాటు శివుని వేడుకుంటూ తపస్సు చేశాడు. అతని తపస్సుకి మెచ్చిన రుద్రుడు తన శూలం నుంచి మరో లోకాన్ని సృష్టించి మధువుకి అనుగ్రహించాడు.

(ఇంకా వుంది)

# శ్రీసూక్తం

## పాలకుర్తి రామమూర్తి

ఉన్నత లక్ష్యాలను మరచిన మనస్సు కోరిన వరాలన్నీ నిజానికి తాను పురుష ప్రయత్నంతో సాధించ గలిగినవే. దానికి అమూల్యమైన తపస్సును వ్యయించడం జరిగింది.

ఏ కార్యానికైనా రెండు శక్తులు అవసరమౌతాయి. ఒకటి పురుష శక్తి రెండవది స్త్రీ శక్తి. పురుష శక్తి సృజనాత్మకతకు ప్రతీక కాగా స్త్రీ శక్తి అంగీకృతికి ప్రతీక. ఆవిష్కరణ పురుష శక్తికి సంబంధించినది. దీనిలో వ్యగ్రత ఉంటుంది. సృజనాత్మకతను స్వీకరించి ఉత్సవంగా తీర్చిదిద్ది నిలిపేది, స్త్రీ శక్తి. అందుకే వాక్కు యొక్క "అ"కార రూపం నారాయణుడు (జ్ఞానం), అదే సృజనశీలత కాగా "ఈం" కారం పద్మిని లేదా పద్మేస్థితా లేదా లక్ష్మీదేవిగా చెపుతారు. ఎప్పుడైతే సృజనాత్మకతను అంగీకరిస్తామో అప్పుడు వ్యగ్రత పోతుంది. మనసు నిర్మలమవడం వల్ల వికసన, విస్తరణలు కలుగుతాయి. దాని వల్ల కామక్రోధాదులు, రాగద్వేషాదులు తొలగిపోతాయి. అప్పుడు నిశ్చల ధ్యాన స్ఫూర్తిని పొందుతాము. ఆ స్థితిని కలిగించమని ఆ అమ్మను ప్రార్థిస్తున్నాము.

**ఉపైతుమాం దేవసఖః**
**కీర్తిశ్చ మణినా సహః**
**ప్రాదుర్భూతోస్మి రాష్ట్రేస్మిన్**
***కీర్తిం బుద్ధిం దదాతుమే!***

ఉత్తర దిక్కుకు అధిపతి, దేవతలకు మిత్రుడు, ధన ధాన్యాలకు నెలవు ఐన యక్షరాజు కుబేరుడు. ఇతని స్నేహితుడు శివుడు.

కుబేరుడు ఐహికమై న భోగభాగ్యాలను ప్రసాది స్తాడు. కాగా శివుడు ఆనం దమయుడు. ఆనందాన్ని ప్రసాదిస్తాడు. వ్యక్తి పురోగ తిలో ప్రేయస్సూ కావాలి, శ్రేయస్సూ కావాలి. కుబేరు ని అనుగ్రహం వల్ల పొందిన ధన ధాన్యాదులను త్యాగం చేయడం వల్ల యశస్సు, కీర్తి, ప్రతిష్ట లభిస్తాయి. యశస్సు మనం జీవించి ఉండగానే మనకు లభించేది. ఇది ఎప్పుడు వస్తుంది




అంటే సమానుల మధ్య ఉన్నత స్థితిలో లేదా స్థాయిలో ఉండడం వల్ల వస్తుంది. మన తదనంతరం మనకు లభించేది కీర్తి. కాగా తరతరాలుగా మన గురించి చెప్పుకునేది ప్రతిష్ఠ. ధర్మబద్ధంగా అమి తంగా సంపాదించండి, పొందిన ఐశ్వర్యానికి ట్రస్టీగా మాత్రమే ఉండి ఆ సంపదను అవసరానుగుణంగా అను భవించండి, సద్విని యోగం చేయండి, అని వేదం చెపు తుంది. ప్రాదుర్భూతోస్మి రాష్ట్రే౽స్మిన్ అంటున్నారి క్కడ. ఎక్కడైతే తాను జన్మిం చాడో అక్కడ ఈ యశస్సు కావాలి. ఈ భూలోకంలో కావాలి తన జన్మ స్థలంలో కావాలి. రాష్ట్రము అంటే శరీరము అనికూడా అర్థం

అర్థం ఉంది. ఈ శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఇవన్నీ అనుభవించ గలిగిన సమయంలోనే కావాలి. ఎందుకు? తాను మానవుడు కాబట్టి... ఇక్కడే ఆ భూతిని అనుభవించాలి.

సంపదను అర్హత ప్రాతిపదికగా అవసరా ర్థులకు ఉపయోగిస్తే అది సద్వినియోగం అవుతుం ది. లుబ్ధత్వం చేత వినియో గించకపోతే సంపద నిరుప యోగం అవుతుంది. అన ర్హుల చేతికి ఇస్తే అది దురుప యోగం అవుతుంది.

"కీర్తిశ్చ మణినా సహ" అంటే మణితో సహా కీర్తిని ఇవ్వమని ప్రార్థిస్తున్నాము.



మణి భౌతిక అయిశ్వర్యంలో ఉన్నతమైనది. అంతే కాక మణిపూరక చక్రంలో లేదా పద్మంలో నుండి ఉదయించిన వాడు బ్రహ్మ. బ్రహ్మ సృష్టికి ప్రతీక. సృష్టి నిరంతర వాహిని. అంటే నిత్య పురోగతిని కోరుకోవడం అన్నట్లుగా భావించాలి. కీర్తి ఉన్నచోట మతి ఉంటుంది, మేధ ఉంటుంది, శ్రద్ధ ఉంటుంది, తేజస్సు ఉంటుంది, సమృ ద్ధి ఉంటుంది. ఆరోగ్యం ఉంటుం ది, త్యాగం ఉంటుంది, అభ్యు దయం ఉంటుంది, జయం ఉంటుంది.

***క్షు త్పి పా సా మ లా ం జ్యేష్ఠాం అలక్ష్మీం నాశయా మ్యహం***

***అభూతిం అసమృద్ధించ సర్వాన్ నిర్ణుదమే గృహాత్!***

***గంధద్వారాం దురా ధర్షాం నిత్య పుష్టాం కరీషిణీం***

***ఈశ్వరీగ్ం సర్వ భూతా నాం తామిహోపహ్వయే శ్రియం!***

దరిద్ర్యానికి ఆకలి ఎక్కువ అంటారు. అపరి శుభ్రత ఉన్న చోటా రోగాలు వసిస్తాయి.

ఈ రెండూ ఉన్నచోట జ్యేష్ఠాదేవి ఉంటుంది. ఆ జ్యేష్ఠాదేవిని తొలగించమని ప్రార్థిస్తున్నాడు, సాధకుడు. జ్యేష్ఠ అంటే ముందున్నది. మనకు ఐశ్వర్యం ఈ నాడు వచ్చింది అంటే ముందు ఉన్నది దారిద్ర్యం. మన ఉనికి ప్రపంచానికి తెలిసేది సూర్యుని వెలుగు వల్ల. ముందు ఎందుకు తెలియదు అంటే అప్పుడు చీకటి ఉండడం వల్ల మనం ఉన్నా కనిపించడం లేదు. అలాగే ఐశ్వర్యానికి ముందు ఉన్నది జ్యేష్ఠ. ఈ జ్యేష్ఠ రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి అభూతి అంటే అసలు లేకపోవడం కాగా రెండవది అసమృద్ధి అంటే తగినంతగా లేకపోవడం. ఈ రెండూ తొలగిపోతేనే ఐశ్వర్య నిలుస్తుంది. కాబట్టి ఆ జ్యేష్ఠను తొలగించుకునే నా ప్రయత్నంలో సహాయపడమని ప్రార్థన చేస్తున్నాడు, సాధకుడు. నిజానికి ప్రలోభాల రూపంలో చెడు మంచిని అనుసరిస్తూనే ఉంటుంది. ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ మనల్ని పట్టేసి పతనావస్థకు చేర్చుతుంది. ఆ చెడునే జ్యేష్ఠాదేవిగా చెప్పుకుంటాము. మంచిని లక్ష్మిగా తలుస్తాము. అంతే కాదు. చెడును ద్వేషిస్తే చెడు బలోపేతమౌతుంది. కాబట్టి

చెడును తొలగించమని ప్రార్థిస్తున్నాము. నేను నా నిరంతర కృషివల్ల జ్యేష్ఠాదేవిని తొలగించుకుంటున్నాను.. నా పురుష ప్రయత్నంలో నీ సహకారం కావాలని లక్ష్మిని వేడుకుంటున్నాము.

ఈశ్వరీగ్ం సర్వ భూతానాం... ఉపాహ్వయే.... సకల చరాచర సృష్టికీ ఈశ్వరి అధినేత అయిన ఆ తల్లిని ఇక్కడ ఆవాహన చేస్తున్నాను. ఎక్కడ... ఈ భూమిపైన... భూమిపైనే ఎందుకు. భూవాచకం కృషికి నిదర్శనం. భూమి నుండే సకల సంపదలు వస్తాయి కనుక. గంధవతి అంటే భూమి... అంతేకాక దీనికి ఆకర్షణ శక్తి కూడా ఉన్నది. ఐశ్వర్యాన్ని ఆకర్షించేందుకై భూమిపై లక్ష్మిని సాధకుడు ఆవాహన చేస్తున్నాడు.

**మనసః కామ మాకూతిం వాచస్సత్య మశీ మహి**
**పశూనాగ్ం రూపమన్నస్యమయి శ్రీ శ్రయతాం యశః!**

మనస్సులో కలిగే కోరికలను సిద్ధింప చేయి. పలుకులలో సత్యం ప్రకాశించాలి. పశు సంపద వృద్ధి పొందాలి. సకల జీవరాసులకు సమృద్ధిగా సరిపోయే ఆహారం మాకు లభించాలి, అంటూ ప్రార్థిం చడం కనిపిస్తుంది. ఇక్కడ అంతర్గతమైన ఒక అంశాన్ని చూడాలి. మనసును వాక్కు ను మాత్రమే ప్రకాశం



చేయడం వల్ల, బద్ధిని వీటిని సక్రమంగా వినియోగించడంలో సహకరించాలని వేడుకోవ డం కనిపిస్తుంది.

ఇంకా మనో బుద్ధులను దాటాక అంతఃకరణలోని ఆశయాలను సాకారం చేసుకునేందుకు అవసరమైన శక్తి సామర్థ్యాలను అనుగ్రహిం చవలసిందిగా కోరడం కనిపి స్తుంది.

స్నిగ్ధము అంటే స్వచ్ఛత, స్నేహము, సామర స్యత. ఈ స్నిగ్ధత మా ఇంటిలో నిరంతరం నెలకొనాలని, పాలు, పెరుగు లాంటివి, నూనెల వంటివి సమృద్ధిగా లభించాలని కోరుతున్నారు.

సర్వవర్ణోప శోభితయై, సకల చరాచర సృష్టిలో ప్రకాశించే శ్రీ మహాలక్ష్మి ప్రకృతి సౌందర్యానికి ప్రతీక. ఈశిత్వాన్ని కలిగినది కాబట్టి ఆమె ఈశ్వరిగా కీర్తింప బడుతుంది. ఆ మహాలక్ష్మి నన్ను ఆవహించును గాక.

ఎందుకు మనం ప్రతి క్షణం దేవతా శక్తులు నన్ను ఆవహించును గాక... అసురీ శక్తులు నానుండి తొలగిపోవును గాక అంటూ ప్రార్థిస్తున్నాము? ప్రార్థనను ఇంగ్లీషులో PRAYER అంటాం. (Periodical Repetition of Affirmations Yields Excellent Results)

మనకు మనసు ఉన్నది. మనయేవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః. అదే అన్నింటికీ మూలం. అది మనం పుట్టకముందూ ఉన్నది, పుట్టాక ఉన్నది, ముందు జన్మలో కూడా ఉంటుంది. అయితే ఈ మనసు భయం, ఆందోళన, దుఃఖం, లేమి, నిరాశ, నిస్పృహలాంటి అనేక ఆవరాణాలలో చిక్కుపడి ఉన్నది. ఈ మనసుకు స్వేచ్ఛను ప్రసాదించగలిగితే, మనసు ఆ పరిమితులలో నుండి బయ లుపడి సత్యాన్ని అన్వేషించ గలుగుతుంది. దీనినే Dissolving the limitations.

ఒక ఇనుప ముక్కకు ఆయస్కాంత శక్తిని సమకూర్చితే అది దానికి 12 రెట్ల బరువును ఎత్త గలుగుతుంది. ఆయస్కాతం లేని ఇనుప ముక్క కనీసం ఒక పక్షి రెక్కను కూడా లేపలేదు. ఈ ఆయస్కాంత శక్తినే నమ్మకం లేదా విశ్వాసం అంటున్నాము. నమ్మకం ఉంటే ఏదైనా సాధిం చగలం. నమ్మకాన్ని కోల్పోతే అనామకులుగా మిగిలిపోతాము.

ఈనమ్మకంఅహంనులేదాఅహం కారాన్ని ప్రసాదించవచ్చు. నేను చేయగ లను అంటే అది అహం. నేను మాత్రమే చేయగలను అనుకుంటే అది అహంకారం. అహం వల్ల ఉన్నతి, అహంకారం వల్ల పతనం సంభవిస్తాయి. మన ఆలోచనా విధానాన్ని మార్చుకొని, భావోద్వేగాలను అదుపులో పెట్టుకోగలిగితే జీవన గమనం సరైన దిశలో సాగుతుంది. కాని చాలామందికి అది ఎలా చేయాలో అవగాహన ఉండదు.

భావన, అనుభూతి, శక్తి, సామర్థ్యము, ప్రేమ, సౌంద ర్యం... వీటి అంతరంగ శక్తిని ఊహించగలిగితే, వీటిని వినియో గించకోగలిగితే అత్యు న్నత ఫలితాలు ఆవిష్కృతమౌ తాయి. ఇది ఫాంటసీ కాదు. ఉదాహరణకు మనం ఆక్సిజన్ హైడ్రోజన్ లను 1-2 నిష్పత్తిలో కలిపితే నీరు వస్తుంది. అది ఏదో యాదృచ్ఛికంగా కాదు. మీరెన్ని మార్లు కలిపినా ఆ మిశ్రమం నీటినే ఇస్తుంది. అలాగే మనం మన సుప్తచేతనాత్మకమైన మనస్సుకు (Sub-Conscious Mind) ఇచ్చుకునే సూచనలనే Affirmations అంటాం. ఆ సూచనలు ఎంత బలంగా ఉంటే మన ఆశయం అంత బలంగా సిద్ధిస్తుంది. చేతనాత్మక మనస్సు, సుప్త చేతనాత్మకమైన మనస్సుల మధ్య పరస్పర సంబంధాలు ఎంత బలపడితే అంత ప్రభావవంతంగా కార్యావిష్కరణ జరుగుతుంది. నిజానికి ప్రతి ఆలోచనా ఒక కారణం కాగా ప్రతిస్థితీ ఒక కార్యం.

చివరగా ఒక మాట....

మన జీవితానికి రెండు పార్శ్వాలున్నాయి. ఒకటి వస్తుగతమైనది రెండవది, వ్యక్తిగతమైనది. వస్తుగతమైనది కనిపిస్తుంది. వ్యక్తిగతమైనది కనిపించదు. ఇందులో ఒకటి ఆలోచన వస్తుగతమైనది. రెండవది దాని వ్యక్తీకరణ వ్యక్తిగతమైనది.

మనలో చాలామందిమి మన సామర్థ్యాన్ని ఉన్న దాని కన్నా తక్కువగా (under utilisation) ఉపయోగిస్తున్నాము. Most of the times, we are playing not to lose but we should learn to play to win. Once we learn how to play to win everything is at our doorsteps. ఇతరులు ఇచ్చే సూచనలను Hetro-suggestions అంటాం. నిజానికి ఇతరులు ఇచ్చే సలహాలు,సూచనలు ఏ విధమైన ప్రభావాన్ని మనపై చూపలేవు. మరి వాటి ప్రయోజనం ఏమిటి? ఆ సూచనలను తీసుకున్న మన సుప్తచేతనాత్మక మనస్సు ప్రభావితమై బలం పుంజుకోవడం వల్ల మాత్రమే ఆ సూచనలు ఫలితాన్ని ఇస్తాయి.

ఇక్కడ మరొక ప్రశ్న... ఇలా అన్నీ మనసే చేస్తుంది అనుకుంటే... దేవతలు, వారి ప్రార్థన ఎందుకు? Form follows the Function. ఆకృతి ఉంటేనే దానికి ప్రయోజనం ఉంటుంది. మానసిక ప్రపంచంలో రూపం ఏర్పడితేనే అది దాని కర్తవ్యాన్నినిర్వహిస్తుంది. నిజానికి మానసిక ప్రపంచంలో ఒక రూపం ఏర్పడాలి అంటే అది నిజంగా ఉన్నట్లుగా మనం భావించాలి. ఎంత బలంగా భావిస్తే... ఎంత బలంగా ఊహించుకోగలిగితే, ఎంత స్పష్టంగా దానిని దర్శించగలిగితే మనం మన ఆశయానికి అంత దగ్గరగా వెళ్లగలుగుతాము. నాకిది కావాలి అని కోరుకుంటాము. నిజంగా అది సాకారం కావాలంటే మన ప్రయత్నం కావాలి. "కల్పన, నమ్మకం అనే రెండు రెక్కలున్న పక్షి అనబడే ఊహ"నే మనం కోరిక అంటాం. కోరిక బలంగా ఉన్నచోటనే లక్ష్యం నిలుస్తుంది.

అమ్మవారు నా కోరికలను తీర్చగలదనే నమ్మకం మనలనా వైపుకు నడిపిస్తుంది. ఈ శ్రీసూక్తం మొదటిసారి చదివినప్పుడు అన్నీ కోరికలే కనిపిస్తాయి... కాని ఆ కోరికలనే సూచనలుగా సు ప్త చే త నా త్మ క మై న మనస్సుకు ఇవ్వడం వల్ల ఆ సుప్తచేతానాత్మకమైన మనస్సును ఆ సూచనలతో బలోపేతం చేయడం వల్ల మన ఆశయం సాకారమౌతుంది. లేకపోతే ఎన్ని మార్లు చదివినా అది అలాగే ఉంటుంది.. మనమూ ఇలాగే ఉంటాము.

స్వస్తి

## పదవ రాష్ట్రపతి


# కే. ఆర్. నారాయణన్



పాలెపు బుచ్చిరాజు

కే. ఆర్. నారాయణన్ జననం 1920వ సంవత్సరం అక్టోబరు నెల 27వ తేదీన కేరళ రాష్ట్రంలోని కొట్టాయం జిల్లాకి చెందిన 'ఉజావూర్' అనే పల్లెలో జరిగింది. తండ్రి పేరు ఆర్.. కే. వడియార్. వారిది దళిత కుటుంబం. తండ్రికి కొంత ఆయుర్వేద వైద్యం తెలుసును. ఆ జ్ఞానంతో, చుట్టుప్రక్కల పల్లెటూళ్ళలో తిరిగి బీదాబిక్కీకి వైద్యం చేస్తూ వచ్చిన దానితో కాలక్షేపం చేసుకుంటూ, కుటుంబాన్ని పోషించేవాడు. కాని ఆ ఆదాయమ అంతంత మాత్రం గానే ఉండేది. అతి కష్టం మీద రోజులు గడిచేవి. అయినప్పటికీ ఆయన కొడుకు విషయంలో అశ్రద్ధ చేయలేదు. ఎలాగో సర్దుకుని, నారాయణ్ ని మాత్రం బడికి పంపగలిగేవాడు. ఉన్న ఊరిలో బడి సదుపాయం అయితే లేదు. దగ్గరలో ఉన్న 'కురిచిత్తం' అనే ఊరికి వెళ్లి చదువుకోవాలి. నారాయణన్ ప్రారంభ విద్య ఆ బడిలోనే జరిగింది. ప్రయాణ సౌకర్యాలు లేని పల్లెటూళ్ళలో కాలినడక మీదనే ఆధారం. నారాయణన్ రోజూ నడిచే బడికి వెళ్ళేవాడు.

కొంచెం పెద్ద క్లాసులోకి వచ్చాక, నారాయణన్ కి ఇంకా దూరంగా ఉన్న 'కురువిలంగూడు' అనే ఊరికి వెళ్ళవ-



లసి వచ్చింది. తండ్రికి కొడుకుని చదువు కోసం దూరంగా హాస్టల్ లో పెట్టి చదివించగల ఆర్థిక పరిస్థితి లేదు. ఇటు కుటుంబాన్ని పోషిస్తూ ఆయన్ని పై ఊరికి పంపే ప్రసక్తే లేదు. కాని నారాయణన్ పట్టుదల, దీక్ష, చదువుపట్ల ఆయనకిగల శ్రద్ధ వల్ల క్లాసులో ఎప్పుడూ అగ్రగామిగా ఉండేవాడు. అందువల్ల చదువుకి సరిపడ ఉపకారవేతనాలు లభించేవి. ఆ విధంగా ఆర్థిక ఇబ్బంది అయితే తొలగి పోయింది. కాని దాని కంటే ఎక్కువైన ఆటంకం నారాయణన్ ని వెంటాడుతూ వచ్చింది. అప్పట్లో నిమ్నజాతులవారిని అగ్రకులాలవారు హీనంగా చూసేవారు. సమాజంలోని ఈ దుస్థితి విద్యాభ్యాసంలో కూడా వ్యాపించింది. వారితో బాటు వీరూ బడిలో చదువుకోవడం వారికి ఇష్టం ఉండేది కాదు. దీనిని అనుభవించడం అవమానకరం, అధిగమించడం కష్టతరము కూడా. భీమ్ రావ్ అంబేద్కర్, బాబూ జగ్ జీవన్ రామ్ వంటి ప్రభుతులు కూడా ఈ సామాజిక తిరస్కారానికి గురి అయిన మాట వాస్తవం,. అంటరాని తనం, ధనవంతుడు,

పేదవాడు అనే భేదభావం ఎక్కువగా ప్రబలి ఉండడం వల్ల విద్యాలయాల్లో నిమ్న వర్గాల పిల్లలు అవమానాలకి గురికావలసి వచ్చేది. ఆర్థిక లోపాన్ని సరిదిద్దుకోవచ్చును. కానీ ఇటువంటి సామాజిక దుశ్చర్యల్ని తట్టుకోవడం చాలా కష్టం అయిన పని. అదృష్ట వశాత్తూ అప్పటికే దక్షిణాదిలో అగ్రవర్ణాలపై పెరియార్ స్వామి లేవదీసిన ఉద్యమం ఊపందుకుని ఉంది. ఇటు అంబేద్కర్ కూడా ఆ దిశలో పోరాటం సాగిస్తున్నాడు. దేశంలో నెలకొన్న ఈ పరిణామం కారణంగా నారాయణన్ పరిస్థితి కొంత మెరుగు అనిపించినా, దాని నీడ మాత్రం వెంటాడుతూనే ఉండేది.

నారాయణన్ లో ఉన్న మరొక ప్రత్యేకత ఏమిటంటే, ఆయన చదువేదో ఆయనది. మిగతా విషయాలు ఏమీ పట్టించుకునే వాడు కాదు. నిరంతర కృషిని నమ్ముకుని ముందుకు సాగిపోయేవాడు. శ్రమించి చదువుకుని మంచి మార్కులు సంపాదించాలి. ప్రథముడిగా వచ్చి. ఉపకార వేతనాలు పొందాలి. తన బీదరికం చదువుకి అడ్డురాకుండా జాగ్రత్త పడాలి. అదే లక్ష్యంతో ఆయన పని చేసేవాడు. అందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా ఆయన్ని మెచ్చుకునేవారు. అది ఆయనకి అమితమైన ఆనందాన్ని ఇచ్చేది. వమానాల మీద, మర్యాదల



మీద ఆయన ధ్యానం పోయేది కాదు. ఇటువంటి దృష్టి కోణం ఆయనకి జీవితంలో ఎంతో మేలు చేసింది. ప్రతి క్లాసులోనూ ప్రథముడిగా వచ్చి ఉపకారవేతనాలు పొందేవాడు. తన చదువుకి సరిపడా ధన సముపార్జన తనే చేసుకునేవాడు.

తిరువనంత పురం విశ్వ విద్యాలయంలో డిగ్రీ పూర్తి చేసి ఆయన 'లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్' లో బి.ఎస్.సి. చదివాడు. తరవాత 1943వ సంవత్సరంలో తిరువాన్కూరు విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయుడిగా చేరాడు. ఆయన బోధనాశైలి ఎంతో సరళంగా ఉండి విద్యార్థుల్ని ఇట్టే ఆకట్టుకునేది. ఆ కారణంగా, ఆయన విద్యార్థి లోకంలో అతి ప్రియమైన గురువుగా పేరు తెచ్చుకున్నాడు. విద్యార్థులంతా ఆయన్ని ఆదర్శంగా తీసుకునేవారు. ఆయన క్లాసులో పాఠం చెప్పుతున్నప్పుడు విద్యార్థులు ఏకాగ్రతతో వినేవారు. ఆ విధంగా బోధకుడిగా విద్యార్థులపై తనదైన ముద్ర వేసుకో గలిగాడు.

నా రా య ణ న్ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన కేవలం తన పాఠ్య పుస్తకాలనే కాకుండా రకరకాల విషయాలపై వివరాలున్న పుస్తకాలన్నీ చదివేవాడు. దేశంలోని సామాజిక, రాజకీయ పరిస్థితుల్ని, వాటిలో వచ్చే మార్పుల్ని నిశితంగా పరిశీలించేవాడు. అప్పట్లో ఆంగ్లేయుల పాలనని వ్యతిరేకిస్తూ, మహాత్మా గాంధి 'క్విట్ ఇండియా' ఉద్యమం లేవదీశాడు. దేశం అంతా ఒక్క త్రాటిమీదబ ఆయనకు అండగా నిలిచింది. ఉద్యమాల్లో ముందుండి, ప్రముఖ పాత్ర వహించిన నాయకులెందరో జైళ్ళలో బంధించ బడ్డారు. ప్రజలందరిలోను స్వాధీనతా సమరంలో పాలుపంచుకోవాలనే తపన బాగా పెరిగింది. ఇక భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేరోజు దగ్గర పడింది. ఒక విధంగా ఆంగ్లేయులు కూడా దేశం విడిచి పోవడం తప్ప గత్యంతరం లేదని గ్రహించారు. ఒకప్రక్క రెండవ ప్రపంచ మహా యుద్ధంలో జర్మనీ జోరుతో యూరోపు అల్లకల్లోలంగా ఉంది.

దేశంలోను, ప్రపంచంలోను రాజకీయాలు ఇలా ఇంత చిందర వందరగా ఉంటే, నారాయణన్ వంటి గొప్ప వ్యక్తి, కేరళలోని ఒక యూనివర్సిటిలో పాఠాలు చెప్పుకుంటూ తనకేమి పట్టనట్టుగా, ఆనందంగా జీవించగలడా? తనవంతు కృషి తానూ చేయాలని సంకల్పించు-

కున్నాడు. అందరు విద్యాధికుల లాగే జ్ఞాన సముపార్జన, బోధనా, ఆయనకి అత్యంత ప్రియమైన విషయాలు. అయినప్పటికీ, ఆయన హృదయంలో ప్రతినిత్యము కలుక్కుమనే కంటకం దేశంలో వెనుకబడిన వర్గాలవారి అధోగతి. వారి మీద జరిగే అత్యాచారాలు. వారికి ఎలా న్యాయం చేకూర్చగలమనే ఆవేదన. కొన్ని వేల సంవత్సరాలుగా అగ్ర వర్ణాలవారు, కడజాతివారిని అణగ దొక్కారు. వారి అత్యాచారాల్ని దళితులూ నిశ్శబ్దంగా భరిస్తూ వచ్చారు. తన స్వానుభవమే దానికి నిదర్శనం. ఈ పరిస్థితిని ఎదుర్కొనే బాటలో ఇప్పుడిప్పుడే నిరసనలు. ఆందోళనలు బాహాటంగా తలెత్తుతున్నాయి. భీమ్ రావ్ అంబేద్కర్ ఈ దిశలో దేశంలో ఒక విప్లవం తీసుకురావడంలో సఫలుడయ్యాడు. దళిత సమాజంలో జాగృతి వచ్చింది. కాని దేశంలోని పరిస్థితులు అందుకు అనుకూలంగా లేవు. బలవంతులైన అగ్ర వర్ణాలవారికి పెద్ద పీట వేసి ఆంగ్లేయులు వారిని తమవైపు తిప్పుకున్నారు. అందువల్ల వారిని ఎదిరించడం కష్టతరం అయిన పని.

ఆలోచిస్తే అటునుంచి నరుక్కురావడం మంచిదేమో ననిపిస్తోంది. ముందు ఆంగ్లేయుల్ని దేశం నుంచి వెళ్ళగొట్టితే కాని కార్యం సాఫల్యం కాదు. వర్గ పోరాటం



అంతర్గత మైనది. దీనితో పెరవారికి సంబంధం ఏమిటి? ఇలా ఆలోచించిన అంబేద్కర్, మిగిలిన దళిత నాయకులు, మహాత్మా గాంధీజీతో చేయి చేయి కలిపి స్వాతంత్ర్య పోరాటంలో పాలు పంచుకోసాగారు.


ఆ సమయంలో బాబూ జగ్ జీవన్ రామ్ రాజకీయాల్లో దళితుల పక్షాన పోరాటం సాగిస్తున్నాడు. ఆయన వారిని ఒక్క త్రాటిపై నడిపించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. సమస్య కష్టతరమైనది. ఒక ప్రక్క విదేశీయుల్ని దేశం నుంచి తరిమి కొట్టు, ప్రజల్ని బానిసత్వం నుంచి విడిపించడం. మరొక ప్రక్క స్వదేశంలోనే అగ్ర వర్గాల వారు దళితుల్ని పీడించకుండా కాపాడడం. దేశంలోని ప్రజలే దళితులూ. అగ్ర వర్ణాలు అనే రెండు భాగాలుగా చీలిపోయి తమలో తము పోట్లాడుకుంటూ ఉంటే, వారిలో వారికి విభేదాలు, విద్వేషాలు సృష్టించి ఆ లాభాన్ని విదేశీయులు ఆయుధంగా వాడుకోకుండా చూడడం ఎంత కష్టమైన పని!!

దేశం ఇంతటి గడ్డు సమస్యలతో సమసి పోతూ ఉంటే, ఒక విద్యాధికుడిగా నారాయణన్ తాను చేతులు ముడుచుకుని కూర్చోగలడా! ఇంతకాలం తను కష్టపడి పెద్ద చదువులు చదివి సంపాదించిన లోకజ్ఞానం ఈ నాడు తనే దేశ పురోగతికి ఎలా ఉపయోగపడగలదు? అని ఆలోచించాడు. విద్యాబోధనతోబాటు తనకున్న మరొక ప్రజ్ఞ చక్కగా ప్రజల మనసుల్ని ఆకట్టుకునేలా రాయ గలగడం. నాడు దేశం ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరిస్తూ, పరిష్కార మార్గాలని సూచిస్తూ పత్రికల్లో వ్యాసాలూ రాస్తే వాటి ద్వారా ప్రజల్ని ఉత్తేజితుల్ని చేయ వచ్చు. తన రచనల ద్వారా ప్రేరేపితులైన ప్రజలు ఇతోధికంగా ఉద్యమాల్లో పాల్గొంటారు. ఇదికూడా పరోక్షంగా దేశ సేవే అని నమ్మాడు నారాయణన్.

అప్పట్లో ఆయన తిరువాన్కూర్ విశ్వవిద్యాలయంలో పని చేస్తూ ఉండేవాడు. తన సామాజిక, రాజకీయ పరిజ్ఞానాన్ని వినియోగించి, వివిధ పత్రికల్లో వ్యాసాలు రాయ సాగాడు. మద్రాసు నుంచి ప్రచురించ బడే వార్తా పత్రిక 'ద-హిందూ', లోను, ముంబై నుంచి వచ్చే 'ద- టైమ్స్ ఆఫ్ ఇండియా' దిన పత్రికలోను విలేకరి గా పని

చేయడం ప్రారంభించాడు. తను రాసే వ్యాసాలు ఎలా ఉండాలి? వాటి స్వరూపం ఎలా ఉంటే ప్రజల్ని ఆకర్షించ గలవు? అన్న అంశాల మీద ఆయనకీ నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉండేవి. మనసులో ఉన్నది స్పష్టంగా అక్షర రూపంలో వ్యక్తం చేయగలిగేవాడు. దళితుల్ని ఉద్ధరించడానికి, అగ్రవర్ణాల వారు వారిని కించపరచకుండా చేసేందుకు సమాజంలో తీసుకురావలసిన మార్పుల గురించి స్పష్టంగా రాయ గలిగే వాడు. కానీ ఆపేరుతో నిమ్నజాతులవారిని వేరు చేసి, వారికోసం ప్రత్యేకంగా ఒక దేశమే కావాలనడం మంచిది కాదని ఆయన అభిప్రాయం. ఆ బాటలో ప్రయాణించి అప్పటికే విసుగెత్తిపోయిన అంబేద్కర్ ప్రభృతులు దళితోద్ధరణ కోసం ఎంత దూరమైనా, ఆఖరికి వేరే దేశం కోసమైనా సరే వెళ్ళడానికి ఉద్యుక్తులై ఉన్నారు.

కాని, నారాయణన్ ఆంగ్లేయులు ఆడే నాటకాలని బాగా అర్థం చేసుకోగల సమర్థుడు. స్వాతంత్ర్య సమరంలో అప్పటికే చీలికలు తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు ఆంగ్లేయులు. ముస్లిం లీగ్ నాయకుడు మహమ్మదాలీ జిన్నా మతం ప్రాతిపదికగా, దేశాన్ని విభజించి, ముస్లిముల కోసం ప్రత్యేక దేశం సృష్టించడానికి అంగీకారంతో ఉన్నాడు. ఇప్పుడు ఇలా దళితులూ, ధనికులు అనే విభేదాలు వస్తే ఈ



చీలికల్ని ఆధారంగా చేసుకుని, ఆంగ్లేయులు మరింతకాలం దేశాన్ని పరిపాలించ వచ్చుననే దురుద్దేశంతో ఉన్నారు. ఈ పరిస్థితిని గమనించిన నారాయణన్ ప్రచార మాధ్యమాల ద్వారా మహాత్మా గాంధీ వంటి నాయకుల బాధల్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నిశ్చయించుకున్నాడు. వార్తా పత్రికల్లో ఈ విషయమై ఆయన రాసిన వ్యాసాలు పెద్దల మన్ననలు పొందాయి.


నారాయణన్ దృష్టిని ఆకర్షించిన మరొక ముఖ్యమైన విషయం ఆ రోజుల్లో విద్యకి ప్రముఖమైన స్థానం లేకపోవడం. ముఖ్యంగా స్త్రీల విషయంలో ఇది మరీ ఘోరంగా ఉండేది. అసలు ఆడదానికి చదువు అనవసరమని దేశంలో ఆనాటి ప్రజల అంధ విశ్వాసం. విద్యావిహీనత వల్ల దేశంలో స్త్రీజాతి ఎంత వెనుకబడి ఉందో వివరిస్తూ పత్రికల్లో ఎన్నో వ్యాసాలు రాశాడు. ఇందులో దళితులూ, ధనికులు అనే భేదం లేకుండా అంతా వెనుకబడే ఉన్నారని రాశాడు.

నారాయణన్ అర్థశాస్త్రంలోను, పొలిటిక్సు లోను ఉన్నతవిద్యాభ్యాసం కోసం 1945 వ సంవత్సరంలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకానమిక్స్ కి వెళ్ళాడు. అప్పుడాయనకి 'టాటా స్కాలర్ షిప్' దొరికింది. అదే సమయంలో బొంబాయి నుంచి ప్రచురించబడే 'సోషల్ వెల్ ఫేర్' పత్రికకి లండను ప్రతినిధిగా కూడా మూడు సంవత్సరాల పాటు పని చేశాడు.

నారాయణన్ 1948వ సంవత్సరంలో చదువు ముగించుకుని తిరిగి వచ్చేసరికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేసింది. పాకిస్తాన్ భారత దేశం నుంచి వేరు పడింది. దేశ విభజనలో లక్షలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మహాత్మా గాంధీ హత్య చేయబడ్డాదు కూడా. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్ర పతిగాను, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగాను 1950లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక అయ్యారు. నారాయణన్ భారత దేశపు విదేశాంగ శాఖలో చేరి, రాయబారిగా ఎన్నో విదేశాలతో సత్సంబంధాలు ఏర్పడానికి కృషి చేశాడు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీకి వైస్ చాన్సలర్ గా ఉన్నాడు. తన అనుభవాన్ని పురస్కరించుకుని ఎన్నో పుస్తకాలు రాశాడు. ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి సేవ చేశాడు.

దళిత కుటుంబంలో పుట్టి, అతి బీదవాడైనప్పటికీ అకుంఠిత దీక్షతో శ్రమించి, దేశంలో అత్యున్నత స్థానానికి ఎదగ గలిగిన నారాయణన్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమైనది.


# బేక్టీరియంలు, విషాణువులు



## వేమూరి వేంకటేశ్వరరావు

ఒకొక్కప్పుడు సమీపార్థాలు ఉన్న రెండేసి ఇంగ్లీషు మాటలు తారసపడుతూ ఉంటాయి. ఉదాహరణకి: "ఇన్వెన్షన్, డిస్కవరి" (invention, discovery); "ఇన్ఫెక్షన్, కంటేజియన్" (infection, contagion); "ఛానల్, కెనాల్" (channel, canal); బేక్టీరియం, వైరస్ (bacterium, virus) మొదలైన పదబంధాలు విన్నప్పుడు ఈ జంటల మధ్య ఏ రకమైన సంబంధం ఉందో తెలుసుకోవాలని అనిపిస్తుంది. ఈ విషయాల గురించి తెలుగులో రాయవలసి వచ్చినప్పుడు "ఈ మాటలకి సమానార్థకాలైన తెలుగు మాటలు ఏమిటి?" అనే సమస్య ఎదురవుతుంది.

ఇక్కడ ప్రస్తుతానికి బేక్టీరియం, వైరస్ అనే మాటల జంటని పరీక్షిద్దాం. ఈ రెండూ కంటికి కనబడనంత సూక్ష్మమైన శాల్తీలు. బేక్టీరియంల కంటే వైరస్ లు 200 రెట్లు చిన్నవి. బేక్టీరియం అనేది ప్రాణం ఉన్న శాల్తీయే కనుక దీనిని "సూక్ష్మజీవి" అనొచ్చు. వైరస్ అనేది ప్రాణం ఉన్న శాల్తీ కాదు; అలాగని జీవం లేని జడపదార్థమూ కాదు. వైరస్ అనేది త్రిశంకు లోకంలో ఉండి, తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే ఒక ఆషాఢభూతి. "వైరస్" అనే మాటకి మూలం సంస్కృతంలోని "విషం," లేటిన్ లోని "విస్కమ్." దీనికి తెలుగులో "విషాణువు" అని పేరు పెడదాం.




కలరా, ప్లేగు, క్షయ, కుష్టు మొదలైనవి బేక్టీరియం వంటి సూక్ష్మజీవుల వల్ల వచ్చే జబ్బులు.



మసూచికం, పోలియో, జలుబు, ఫ్లూ, మొదలైనవి విషాణువుల వల్ల వచ్చే రోగాలు. బేక్టీరియంలు అన్నీ రోగకారకులు కావు; కొన్ని మంచి చేసేవి కూడా ఉన్నాయి. విషాణువులు కూడా అన్నీ - నాకు తెలిసినంత మట్టుకి - రోగ కారకులు కావు. బేక్టీరియంలు వల్ల వచ్చే రోగాలని కుదర్చటానికి మందులు ఉన్నాయి. ఉదాహరణకి రకరకాల "ఏంటీ బయటిక్స్." విషాణువులు వల్ల వచ్చే రోగాలని కుదర్చటానికి మందులు లేవనే చెప్పాలి; రోగం అంటకుండా జాగ్రత పడడానికి టీకాల మందులు తయారు చేసుకోవచ్చు కానీ వస్తే అనుభవించాలి తప్ప సుగమమైన మరో మార్గం లేదనే అనుకోవచ్చు. ఉదాహరణకి మసూచికం, పోలియో వంటి రోగాలు వస్తే మందులు లేవు - అవి సోకకుండా కాపాడుకోవడమే ఉత్తమమైన మార్గం.


ఇప్పుడు కోవిడ్-19 (COVID-19) అనే రోగానికి కారణభూతమైన SARS-CoV-2 అనే పేరుగల విషాణువుల గురించి - మరి కొంచెం తెలుసుకుందాం. COVID-19 అంటే Corona Virus Disease-2019 - అనగా




2019 లో బయటపడ్డ కిరీటం వంటి ఆకారం గల విషాణువు కలుగజేసే రోగం. ఈ విషాణువు పేరు SARS-CoV-2 (అనగా, Severe Acute Respiratory Syndrome ని కలుగజేసే రెండవ కరోనా వైరస్).


ముందస్తుగా ప్రాణం లేని విషాణువు మన ప్రాణాలకి ఎలా ముప్పు తెస్తుందో చూద్దాం. విషాణువు తామరతంపరలా విస్తరిల్లి వ్యాపించాలంటే అది తలదాచుకోడానికి ఒక గృహస్థు చోటు ఇవ్వాలి. మన శరీరంలో-ఉన్న జీవకణాలు ఈ పని చెయ్యడానికి సర్వ సమర్థులు. మన జీవకణాలు కర్మాగారాల లాంటివి; మన మనుగడకి కావలసిన సాధనసంపత్తి అంతా ఈ జీవకణాలలో ఉంది. విషాణువు జీవకణంలో ప్రవేశించి, ఈ సాధనసంపత్తిని వశపరచుకుని, తనని పోలిన నకళ్లని వేలకొద్దీ తయారు చేసుకుని వాటిని రక్త ప్రవాహంలోకి విడుదల చేస్తుంది. ఈ నకళ్లు అన్నీ ఇతర జీవకణాల మీదకి దండయాత్ర చేస్తాయి. ఇలా అతి త్వరలో విషాణువులు జీవన ప్రక్రియలకి మూల స్తంభాలయిన జీవకణాలు తాము చెయ్యవలసిన పనిని చెయ్యలేక పోయేటట్లు చేస్తాయి.

కోవిడ్-19 ఎంత ప్రమాదకరమైన రోగం? తిష్ట రోగాలు (infections) అంటురోగాలు (contagious) అయినప్పుడు రెండు రకాల శక్తులు రంగంలోకి దిగుతాయి. ఉదాహరణకి పిచ్చికుక్క కాటు వల్ల వచ్చే తిష్ట




మరొకరికి అంటుకోదు కానీ, తిష్ట తగిలిన వ్యక్తి బతకడం కష్టం. ఫ్లూ తేలికగా మరొకరికి అంటుకుంటుంది కానీ ఫ్లూ వచ్చినవాళ్లు అంత తేలికగా చచ్చిపోరు. ఈ కోణంలో ఆలోచిస్తే ఫ్లూ కీ కోవిడ్-19 మధ్య పెద్ద తేడా కనిపించకపోవచ్చు. కానీ ఏటేటా మనని పరామర్శ చేసి వెళుతున్న ఫ్లూ ని చూసి మనం భయపడడం లేదు కానీ కోవిడ్-19 పేరు వింటేనే భయం వేస్తున్నది. ఎందువల్ల? ఫ్లూ మనకి పరిచయం అయిన రోగం. దానిని ఎదుర్కోడానికి మన దగ్గర టీకాల మందు ఉంది. కోవిడ్-19 సరి కొత్త రోగం. దీని వ్యవహారం మనకి ఇంకా సమగ్రంగా అర్థం కాలేదు. ఈ తిష్ట సోకకుండా అడ్డుకోడానికి మన దగ్గర టీకాల మందు లేదు. ఈ తిష్ట సోకిన వారి ప్రాణాలు కాపాడడం ఎలాగో మనకి ఇంకా అర్థం కావడం లేదు. ఒకరినుండి మరొకరికి అంటుకోకుండా ఈ తిష్ట సోకిన వారిని దూరంగా ఉంచుదామా అంటే ఇది ఎవరికీ సోకిందో, ఎవరికీ సోకలేదో తేల్చి చెప్పడానికి మన దగ్గర పరీక్షాపరికరాలు చాలినన్ని లేవు. ఇవన్నీ సమకూరిననాడు ఫ్లూని అదుపులో పెట్టినట్లే కోవిడ్-19 కూడా అదుపులో పెట్టవచ్చు. ఆ రోజు రాడానికి కొంచెం సమయం (ఒక సంవత్సరం వరకు) పడుతుంది. ఈ లోగా ఎవరి జాగ్రతలలో వారు ఉండడం కంటే చేయగలిగేది ఏదీ లేదు.

# కరోనా తో పోరు - 2



**వేదుల సుబ్రహ్మణ్యం**

విశ్వ మెల్లను వ్యాపించి వేల జనుల
మృత్యువాతను పడవైచి మెలగుచున్న
వ్యాధిని "కరోన" నరికట్టు యోధుల శ్రమ
పూర్తి ఫలమిచ్చి శుభము పెంపొందు గాత II 1

వైరి చీకటిలో నుండి పోరు సలుప
నెదురు పోరాడ నొక్కింత బెదురు కలుగు
ధైర్యమును బట్టి వీడక దాడి జరిపి
తరిమి కొట్టంగ వలయు నిబ్బరము తోడ II 2

అంచెలంచెల జేయు ప్రయాణమందు
బాధ్యతలు పంచుకొను టేమి భారమనక
గమ్యమును జేర్చు మార్గము గణన జేసి
ముందు కరుగుటయే ధర్మ మెందు నైన II 3

ఇంతటి వైపరీత్యమును నెన్నడు కానగరాదు, విశ్వమం
దంతట విస్తరిల్లి తిరుగాడుచు నున్న "కరోన" వ్యాధినిన్
అంతమొనర్చు శక్తుల నహర్నిశముల్ సమకూర్చ
నెందరో
స్వాంతము మీరి జేయుకృషి సత్ఫలితంబులు గల్గజే-
యుతన్ II 4

పట్టె డన్నమునకు పడిగాపులంబడి
దొన్నెపొట్ల మొకటి నిన్న బడసి
మందు కొరకు నేడు ముందుకు నెగబడి
వత్తురౌర జనులు జిత్తు మీరి ! II 5

బారులు తీరి ఎండనక పండుగ రోజని పర్వశించుచున్
"వీర" పిపాసులై నిలిచి వెంపరలాడుచు దూకుచుండ న
వ్వారల "ఆర్తి" దీర మధుపాత్రలు చేతుల కందునట్లు గా
కోరిన మేర నిచ్చెడు అకుంఠిత సేవకు సాటి
లేదొకో ! 6

'వైరసు' పుట్టు పూర్వముల వైనమెరుంగమి శాస్త్ర-
వేత్త లా
భారము మీద వైచుకొని బాధ్యతతో శ్రమియించి
గుట్టు ని
ర్ధారణ జేసి ప్రాణముల రక్షణకై తగు నౌషధంబు-
లన్
కోరిన మేర నేర్పరచి కోట్ల జనంబుల మెప్పు
నొందరే ! 7

పదవులు సంపదల్ తగిన భద్రత కల్గిన నాడు
'మాకునే
కొదవయు లేక నుంటి' మను గుంభిత భావము
చెల్లుగాని బు
ద్బుదమని యెంచి నేటి సుఖభోగము లీశు కటా-
క్షమిచ్చు సం
పదలని నమ్ము నెల్లరు నపార కృపానిధి నోలలా-
డరే ! 8

శక్తి వంచన లేకుండ శ్రమకు నోర్చి
భీతి విడనాడి సేవించు బృందములకు
ప్రాణభిక్ష ప్రసాదించు వైద్యులకును
వందనమ్ములు శతకోటి వందనములు II 9

విషపు జ్వాలలు దేశాల విస్తరించి
ఇప్పటికె మ్రగ్గి రెందరొ ఎగ్గు నుడిగి
శరణు వేడెద నయ్య ఓ గరళకంఠ !
భోగలింగేశ! మమ్ముల బ్రోవు మీశ II 10

# ప్రేమంటే ఇంతే



## ఇంద్రగంటి వేంకట సుబ్బారావు

(గతసంచికతరువాయి)

అంతే అనూరాధ ఒక్కసారి దిగ్గున లేచి దూరముగా జరిగి "బావా దూరంగా వుండు ప్లీజ్ పొరపాటున తగిలావంటే అమ్మ నీ చేత స్నానం చేయిస్తుంది" అంది.

"మరి నిద్ర నటించి నన్ను ఏడిపిస్తావా?"

"మరి ఎంతసేపు అయ్యింది నువ్వు వెళ్ళి, ఇక్కడ నాకు ఎంత విసుగు పుట్టింది, నా ఉత్సాహమంతా ఆవిరి అయిపోయింది"

"రాధా నీకు చాలా సార్లు చెప్పాను, 'మనిషికి ఓర్పు, సహనం వుండాలి అవి లేకపోతే ఎవ్వరు తమ లక్ష్యాన్ని చేరుకోలేరు. ఆతృత, ఆరాటం పడితే అనవసరమయిన సమస్యలు తలెత్తుతాయి, అవి పరిష్కరించుకోవడానికే మన సమయం అంతా సరిపోతుంది, మన దృష్టి లక్ష్యం నుండి మరలి మన గురి తప్పుతుంది'. ఫలహారాలు అయిన తరువాత సతీశ్ తనకి లెక్కల్లో సందేహాలు వున్నాయి అంటే వాటిని నివృత్తి చేసి వచ్చే సరికి ఈ సమయం అయ్యింది. అలా కాకుండా నేను రాధతో కబుర్లు చెప్పుకోవాలి అని వచ్చేయమంటావా? అదీగాక రేపటి సాయంత్రం దాకా నేను ఇక్కడే వుంటానుగా మరి అలాంటప్పుడు ఈ కినుకలు ఎందుకు?" అని మందలించాడు.

"సారీ బావా"

"ఓకే, ఇక ఆ విషయము మరచిపో, ఇదిగో నీ చాక్లెట్స్"

"బావా ఒక్క సారి వాణిని పిలవవా?"

వాణి వచ్చిన తరువాత అనురాధ వాణిని ప్రక్కకి తీసుకెళ్ళి ఏదో చెప్పింది. పది నిముషాల తరువాత వాణి వచ్చి "ఇదిగో బావా కాఫీ ఫ్లాస్కు, కప్పులు ఇక్కడ పెడుతున్నాను"...అని చెప్పి క్రిందకి వెళుతూ,

"అక్కా నిన్ను ఐదు గంటలకి అలారం పెట్టుకొని లేవమంది అమ్మ, నేనింక పడుకుంటాను నీకు ఏమైనా కావాలా?" అని అడిగింది.

"అలాగే, మంచి నీళ్ళు వున్నాయి నాకు ఇంక ఏమీ అక్కర్లేదు, నువ్వు పడుకో" అంది అనూరాధ.

"అవును ఈ కాఫీ ఎందుకు పెట్టించావు, నీ రెస్ట్ వల్ల పాపం వాణికి పని ఒత్తిడి ఎక్కువగా వుంది కదా, వెర్రి పిల్లని ఎందుకు ఇబ్బంది పెట్టావు"

"పరవాలేదులే, నేను కలపడానికి అవకాశం లేదుగా"

"ఓకే, ఇందాక అడిగితే తరువాత పాడతాను అన్నావు, ఒక మంచి పాట పాడు"

"ఆధా హై చంద్రమా రాత్ ఆధి రహన జాయే తెరి మెరి బాత్ ఆధి మూలాకాత్ ఆధి" అని నవరంగ్ సినిమాలో పాట చక్కగా పాడింది. పాట విన్న కృష్ణమోహన్ కి రాధ మదిలో ఏదైనా శంక వుందా అని అనుమానం వచ్చింది.

"అవును నిన్ను క్రిందకి కూడా రానియ్యడం లేదు, ఈ ఇరవయ్యవ శతాబ్దంలో కూడా మరీ ఇంత చాదస్తమా?"

"ఇదివరకే చెప్పానుగా మా వాళ్ళు చాంధసులు"

"మా ఇంట్లో కూడా ఈ పద్ధతులు పాటిస్తారు గాని ఇలా వెలి వేసినట్లు ఎక్కడో కూర్చోబెట్టరు"

"బావా నువ్వు ఒక కప్పు కాఫీ పోసుకుని నాకు ఒక కప్పు ఇయ్యి"

*******

కాఫీ త్రాగుతూ "బావా మన పెద్దలు మన ప్రేమని అంగీకరించి మన పెళ్ళికి ఒప్పుకుంటారంటావా? నాకు అప్పుడపుడు సందేహం వస్తున్నాది" అంది అనూరాద. ఆ ప్రశ్నతో కృష్ణమోహన్కి ఇందాక వచ్చిన అనుమానం రూఢి అయింది.

"నీ సందేహం వెనుక కారణం ఏమిటి?"

"ఎందుకంటే సత్యం అన్నయ్య పెళ్ళిలో జరిగిన సంఘటనల నేపథ్యంలో మీ వాళ్ళు ఒప్పుకుం

టారంటావా?"

"మా వాళ్ళు ఆ విషయాలు ఎప్పుడో మర్చిపోయారు, అందుకని అటువంటి శంకలు పెట్టుకోకు"

"హమ్మయ్య! అయితే ఫరవా లేదు"

"మరి మీ వాళ్ళ సంగతి ఏమిటి?"

"నీ అంత మంచివాడు అల్లుడుగా వస్తుంటే ఎవరు కాదంటారు? మా వాళ్ళు కాకినాడలో రెండేళ్ళు నిన్ను బాగా దగ్గరనుండి చుసారు, నీ మంచితనం గురించి, నీ గుణగణాల గురించి వారికి అవగాహన వుంది. నువ్వు మాకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలిచి మాకు సహాయం చేసావు, అందుకని మా వాళ్ళకి ఎలాంటి అభ్యంతరాలు వుంటాయని నేను అనుకోవడం లేదు"

"గుడ్ ఏ అవరోధాలు వుండవని ఆశిద్దాము, వుండకూడదని కోరుకుందాము"

"అవును, ఏ అవాంతరాలు లేకుండా మన పెళ్ళి జరగాలని ఆ భగవంతుని ప్రార్ధిద్దాము"

"రాధా టైము రెండు అవుతున్నాది తెల్లవారురుఝామున నిన్ను అత్తయ్య లేవమని చెప్పింది, ఇక పడుకో"

"వుండు బావా ఇన్నాళ్ళకి తీరుబడిగా నీతో కబుర్లు చెప్పే అవకాశము దొరికింది, మళ్ళీ ఇలాంటి అవకాశం ఎప్పుడు వస్తుందో"...

అలా ఉంకో గంట కబుర్లు చెప్పుకుని ఇద్దరూ నిద్రపోయారు. ఉదయం ఎనిమిది గంటలకి అనూరాధ వచ్చి కృష్ణమోహన్ నుదిటి మీద ముద్దు పెట్టి "గుడ్ మార్నింగ్ బావా, ఇక లే కాఫీ



త్రాగుదుగాని" అని అతనిని లేపింది.

ఆ సాయంత్రం కృష్ణమోహన్ తన గదికి తిరిగి వెళ్ళే ముందు "అబ్బాయ్ మోహన్ మరచిపోతాను వచ్చే నెల ఐదవ తేదీన పెద్దాడి కొడుకుకి అక్షరాభ్యాసం ముహూర్తం పెట్టాము, ఆ రోజు ఆదివారమే గనుక తప్పకుండా రా, రెండ్రోజుల ముందు పిల్లలు ఫోన్ చేసి జ్ఞాపకం చేస్తారు" అన్నారు పార్వతమ్మగారు.

అక్షరాభ్యాసం రోజు వరకు అనూరాధ ఇంటికి వెళ్ళడానికి కృష్ణమోహన్కి తెరిపి అవలేదు. అక్షరాభ్యాసం రోజు వెళ్ళాడు. కవిత తరపున తల్లితండ్రులు ఇంకా కొంతమంది బంధువులు వచ్చారు అందులో "ఒకాయన" కృష్ణమోహన్ని చూసిన దగ్గర నుండి తనిని నిశితంగా పరిశీలించటం కృష్ణమోహన్ గమనించాడు.

భోజనాలు అయిన తరువాత అందరూ కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆ సమయంలో ఆ "ఒకాయన" కృష్ణమోహన్ని చూపించి "ఈ అబ్బాయి ఎవ రు" అని విశ్వనాధంగారిని అడిగాడు, విశ్వనాధంగారు అతనికి కృష్ణమోహన్ని పరిచయం చేశారు.

అతను కృష్ణమోహన్ ఇంటిపేరు, గోత్రం, చదువు, ఉద్యోగం వివరాలు, తల్లితండ్రులు, కుటుంబవివరాలుఅన్నీవిశ్వనాధంగారిని అడిగి తెలుసుకున్నాడు. ఆ "ఒకాయన" వరస చూస్తూ వుంటే ఏదో పెళ్ళిసంబంధం గురించి అని కృష్ణమోహన్కి అర్ధమయి అక్కడి నుండి జారుకుందామని లేచాడు. అయితే అతను "బాబూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం కదా, బదిలీలు వుంటాయా? లేక హైదరాబాదులోనే స్థిరంగా వుంటావా?" అని అడిగాడు.

"అవసరం బట్టి మూడు నుంచి ఐదేళ్ళ వరకు ఒక చోట వుంచుతారు, ఇండియాలో ఎక్కడికైనా బదిలీ అవవచ్చు" మొహమాటంగా ఇబ్బంది పడుతూ సమాధానం చెప్పాడు కృష్ణమోహన్. చాలాసేపటి బట్టి ఈ వ్యవహారమంతా గమనిస్తున్న అనూరాధ "బావా ఒక్కసారి ఇలా రావా?" అని పిలిచి అతనిని ఆ ఇబ్బందికర పరిస్థితి నుండి తప్పించటమే గాక కృష్ణమోహన్ తనవాడు అని పరోక్షంగా ఆ "ఒకాయనకి" తెలియచెప్పింది. దూరంగా తీసుకు వెళ్ళి "బావా వాళ్ళ అమ్మాయికి సంబంధాలు

చూస్తున్నారు, అందుకే ఆయన అన్ని వివరాలు అడుగుతున్నారు, ఇందాక వాళ్ళ ఆవిడ నీ గురించి అమ్మని అడిగి అన్ని వివరాలు తెలుసుకుంది...వాళ్ళది రాజోలు దగ్గర గుడిమెళ్ళంక, బావా కోనసీమలో పదిహేను ఎకరాల మాగాణి, ఐదు ఎకరాల కొబ్బరి తోట, అక్కడ ఒక ఇల్లు, ఈ వూళ్ళో ఒక ఇల్లు వున్నాయి, బాగా ఆస్థిపరులు, ఒక్కర్తే ఆడ పిల్ల, మగ పిల్లలు కూడా లేరు, నువ్వు కోరుకున్న కోనసీమ పిల్ల, మాట్లాడమంటావా?" అని ఆట పట్టించడం మొదలెట్టింది అనూ రాధ.

"నువ్వు ఇంతగా చెబుతున్నావంటే నేను ఎలా వద్దనగలను, ప్లీజ్ మాట్లాడు" అని కృష్ణమోహన్ కూడా రివర్సులో ఆట పట్టిం చాడు.

"అబ్బా! ఆశ నిన్ను ఉంకొకరికి అప్పచెప్పడానికా నేను ఇన్నాళ్ళు ఎదురు చూసింది"

"మరేం తిక్క కుదిరిందా? ఇంకె ప్పుడూ ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలాడకు"

"అయితే బావా నువ్వు నిజంగా హైదరాబాద్ నుండి బదిలీ మీద వెళ్ళవలసి వుంటుందా? లేదా ఆయనని భయపెట్టడానికి అలా అన్నావా?"

"లేదు, నిజంగానే ఈ వుద్యోగంలో బదిలీలు వుంటాయి"

జనవరి నెలలో పండగకి విశా ఖ వెళ్ళి పదహారో తారీఖు హైదరాబాద్ తిరిగి వచ్చాడు కృష్ణమోహన్. మర్నాడు అనూరా ధ కృష్ణమోహన్కి ఫోన్ చేసి "బావా ఈ మధ్య అమ్మ, నాన్నగారు, అన్నయ్యలు, వదిన నా వివాహం గురించి మాట్లాడుకున్నట్లు రవి చెప్పాడు, నాలుగు రోజులలో మాఘమాసం వస్తున్నాది, మంచి రోజు చూసి నా పెళ్ళి ప్రయత్నాలు మొదలుపెడదామని అనుకుం టున్నారు, విషయం నీకు చెబు దామని ఫోన్ చేసాను" అని చెప్పింది.

"సరే రేపు నాకు ఉప్పల్లో ఆఫీస్ పని వుంది, నీ క్లాసెస్ అయి నువ్వు ఎన్ని గంటలకు ఫ్రీ అవు తావో చెప్పు, దాని ప్రకారం నా పని పూర్తి చేసుకుని నేను యూనివ-ర్సిటీకి వచ్చి నిన్ను పికప్ చేసుకుంటాను, అప్పుడు వివరం గా మాట్లాడుదాము" అన్నాడు.

"సరే నువ్వు మధ్యాహ్నం మూడుంపావుకి ఆర్ట్స్ కాలేజి దగ్గరకు వచ్చెయ్యి"

మర్నాడు అనూరాధని యూనివర్సిటీ నుండి పికప్ చేసు కొని పబ్లిక్గార్డెన్కి వచ్చి అక్కడ కూర్చుని ఇద్దరు చాలాసేపు మాట్లాడుకున్నారు. తను సంక్రాం తి పండుగకి వెళ్ళినపుడు తన తల్లితండ్రులకి రాధ విషయం తన అక్కా బావల ద్వారా తెలి యజేసినట్లు అనూరాధకి చెప్పా డు కృష్ణమోహన్.

"ఓహ్! నువ్వు ఇంట్లో చెప్పేసావా? ఏమన్నారు? అంగీకరించారా? అత్తయ్యగారు, మామయ్యగారు ఒప్పుకున్నారా?" అని ఎంతో ఆతృతగా అడిగింది అనూరాధ.

******

సంక్రాంతి పండుగకి విశాఖ వెళ్ళినపుడు వైదేహికి, సత్యనారా-యణకి విషయం చెప్పాడు కృష్ణమోహన్. విన్న వెంటనే "లావణ్యా బారసాలకి వచ్చినపుడే మీరిద్దరు చాలా చనువుగా వుంటున్నారని నేను గమనించా ను, అనూ నిన్ను బావా అని పిలవడం, నువ్వు తనని రాక్షసి అనడం అన్నీ గమనించాను, మీ బావగారితో కూడా ఈ విషయం చెప్పాను" అంది వైదేహి.

"అవును బారసాల హడావిడి అయిన వెంటనే మీ ఇద్దరి వ్యవహారం చూస్తూవుంటే ప్రేమ లో పడినట్లున్నారని మీ అక్క నాకు చెప్పింది. 'సరే ఏదైనా వుంటే మోహన్ మనకి చెబుతా డు, నువ్వు తొందరపడి అడగద్దు' అన్నాను. ఇంతకీ మామయ్యగారి కి, అత్తయ్యగారికి, మా పిన్ని, బాబయ్యలకి విషయం తెలుసా?" అని అడిగాడు సత్యనారాయణ.

"లేదు బావగారు, ఈ విష యం మొట్టమొదట మీకే చెబు తున్నాను, రాధ కూడా ఇంకా ఎవరికీ చెప్పలేదు. లావణ్యా బారసాలకి వచ్చినపుడు, బారసా ల రోజున భోజనాలయినాక సాయంత్రం రాధ స్నేహితురాలు ఇంటికి వెళతామని చెప్పాము గుర్తుందా? వాస్తవానికి రాధ బీచ్కి తీసుకెళ్ళమంటే భీమిలి వెళ్ళి అక్కడ నుండి తిరిగి వచ్చి రామకృష్ణ బీచ్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నపుడు తన అభిప్రాయాన్ని చెప్పింది రాధ"... అని ఆ రోజు జరిగిన చర్చ, అంతకు ముందు కాకినాడలో జరిగిన విషయాలు, తరువాత హైదరాబాద్లో జరిగిన విషయాలు

అన్ని వివరంగా చెప్పాడు కృష్ణమోహన్.

"ఈ సంవత్సరం పెళ్ళి చేసేద్దామన్న ఆలోచనలో వున్నట్లు ఆరు నెలల క్రిందట అమలాపురంలో మా సావిత్రి పిన్ని కొడుకు పెళ్ళిలో కలిసినపుడు పార్వతి పిన్ని చెప్పింది" అన్నాడు సత్యనారాయణ.

"అందుకే నాన్నగారికి అమ్మకి విషయం చెప్పి ఈ విషయాన్ని నా వైపునుండి ఒక కొలిక్కి తెద్దాము అనుకుంటున్నాను, మీరిద్దరూ రేపు పండుగకి వచ్చినపుడు మీరే ఈ విషయాన్ని అమ్మకి, నాన్నగారికి చెప్పి వారిని ఒప్పించి మా ప్రేమ కథని సుఖాంతం చెయ్యాలి" మనసులోని మాటని మెల్లిగా బయటపెట్టాడు కృష్ణమోహన్.

"అలాగేలేరా అనూరాధ మన ఇంటికి కోడలయితే మాకంటే సంతోషించేవారు ఎవరుంటారు. నేను, మీ బావగారు పిన్ని బాబయ్యలతో మాట్లాడతాము" అంది వైదేహి.

"మా పిన్నితో సమస్య లేదు, కాని మా బాబయ్యతోటే సమస్య, అతను అదో రకం మనిషి. మా పెళ్ళిలో చూసావుగా అనవసరంగా గొడవ పెట్టుకున్నాడు. అసలు ఆ గొడవ వెనుక కూడా ఒక కారణం వుంది" అన్నాడు సత్యనారాయణ.

"బావగారు మీ పెళ్ళికి నా వయసు పద్నాలుగు సంవత్సరాలు, అందువలన అప్పుడు గొడవ జరిగిందని అర్థమయ్యింది కాని గొడవకి కారణం తెలియదు, అసలు ఏం జరిగింది?" కుతుకముతో అడిగాడు కృష్ణమోహన్.

"మా బాబయ్య తన చెల్లెలు కూతురిని నాకు చేసుకోమని మా నాన్నగారిని అడిగాడు...మా నాన్నగారు నా అభిప్రాయాన్ని అడిగారు...ఆ అమ్మాయి ఐదవ తరగతితో చదువు ఆపేసింది నేను చేసుకోను, కనీసం ఎస్.ఎస్.ఎల్.సి. అయినా చదువుకున్న అమ్మాయిని చేసుకుంటాను అని చెప్పాను...మా నాన్నగారి మీద చాలా ఒత్తిడి తీసుకువచ్చాడు మా బాబయ్య...మాకు ఒక్కడే సంతానం, వాడికి నచ్చిన అమ్మాయినే చేస్తాము" అని నిక్కచ్చిగా చెప్పారు నాన్నగారు. అప్పటినుండి తన మేనకోడలుని కాదన్నామని మా కుటుంబం మీద ఆయనకి కోపం వచ్చింది... ...ఆ దుగ్ధ వల్లే నా పెళ్ళిలో భోజనాలు అవుతున్నపుడు ఆడపెళ్ళివారు కూడా మొగపెళ్ళి వారితో కూర్చుని భోజనాలు చేస్తున్నారని రభస చేసాడు. నిజానికి మీ నాన్నగారు స్నాతకం తరువాత భోజనాలకి ముందు మా నాన్నగారితో "మీరు అనుమతిస్తే మా తరపున ఒక పదిమంది వయసు పైబడినవారు మీ పంక్తిలో కూర్చుని భోజనం చేస్తారు" అని అడిగినపుడు మా నాన్నగారు "అలాగే తప్పకుండా కూర్చోబెట్టండి" అని అన్నపుడు మా బాబయ్య దగ్గరలోనే వుండి ఆ మాటలు విన్నాడు... అయినా ఏమీ తెలియనట్లు గొడవ చేసాడు. ఆ తరువాత విడిదిలో మా నాన్నగారు "నేను అనుమతించిన తరువాత మీరు ఇలా రభస చేయడం ఏమీ బాగాలేదు, మీరు చేసిన ఈ రభస వల్ల నా మాటకు విలువ లేకుండా పోయింది" అని తీవ్రంగా అతనిని మందలించారు. దానికి అతను అలిగి మా పిన్నితో "బట్టలు సర్దు, మనం వెళ్ళిపోదాము అన్నాడు... కాని మా పిన్ని "ఇంతవరకు మీరు చేసింది చాలు, దీన్ని ఇంకా పెంచకండి. రేపు మనం కూడా మన పిల్లల పెళ్ళిళ్ళు చెయ్యాలి, ఇలాంటి తగువులు మీరు పెట్టుకుంటే అవి వాళ్ళ పెళ్ళిళ్ళ మీద ప్రభావం చూపిస్తాయి" అని గట్టిగా హెచ్చరించడం వల్ల మారు మాట్లాడలేదు. ఆ తరువాత సాంతం పెళ్ళి కార్యక్రమము పూర్తయ్యే వరకు ముభావంగా వున్నాడు" అని అప్పటి గొడవ గురించి వివరంగా చెప్పాడు సత్యనారాయణ.

"అవునురా ఈ గొడవ అయిన తరువాత నాన్నగారికి చాలా కోపం వచ్చింది. ఇదేమిటి పెళ్ళికాకుండానే వీళ్ళు ఇలా గొడవలు పెడుతున్నారు, రేపు పెళ్ళిఅయినతరువాతఅమ్మాయి ఎన్ని కష్టాలు పడుతుందో అని బాబయ్యని పిలిచి..."ఒరేయ్ నరసయ్యా మన పిల్లకి పెళ్ళి కాకపోయినా పరవాలేదు, కాని ఇలాంటి వాళ్ళతో మనము వేగ లేము" అన్నారు.

...దానికి బాబయ్య "ఒరేయ్ అన్నయ్యా అసలు వాళ్ళు బాగానే వున్నారు, మధ్యలో వాళ్ళే హడావిడి చేస్తున్నారు నువ్వు కంగారు పడకు నేను

చూసుకుంటాను" అన్నారు... ఇంతలో శేషాద్రి తాతగారు మా మామగారిని వెంటబెట్టుకు వచ్చి నాన్నగారితో, బాబయ్యతో స మా వే శ మ య్యా రు ... మా మామగారు "ఇలా జరగడము దురదృష్టము, దీని వలన మీరు భయాందోళనలకి గురి కావడం సహజం. మాకు ఒక్కడే సంతానం, కోడలైనా, కూతురైనా మీ అమ్మాయే. మీ అమ్మాయి గురించి మీరు దిగులు చెందొద్దు, ఏ కష్టము కలగకుండా చూసుకుంటాము, జరిగినదానికి నేను విచారిస్తున్నాను, మా షడ్రకుని తరపున నేను క్షమాపణ కోరుతున్నాను" అని చాలా హుందాగా అడిగారు. ఇదే మాటలు మా అత్తగారు పిన్నికి కూడా చెప్పారు. వారిరువురి మాటలు విన్నాక నాన్నగారికి, బాబయ్యకి, పిన్నికి బెంగ తీరింది, నాన్నగారు మెత్తబడ్డారు" అంది వైదేహి.

"అబ్బో చాలా కథ వుంది, మరి ఇప్పుడు దాని ప్రభావం వలన అమ్మా, నాన్నగారు ఒప్పుకుంటారంటావా?" తన సందేహాన్ని వ్యక్తపరిచాడు కృష్ణ మోహన్.

"మా వివాహం జరిగి పన్నెండు సంవత్సరాలు గడిచాయి. ఈ పన్నెండేండ్లలో మామయ్యగారిని, అత్తయ్యగారిని చాలా దగ్గరగా చుసాను, వారు అలా అంటారని నేననుకోవడం లేదు, అయితే వారికి కొన్ని సందేహాలు వుండ వచ్చు, వాటి సంగతి నేను చూసుకుంటాను. నా మాట మీద వారికి నమ్మకం వుంది" అన్నాడు సత్యనారాయణ.

మరుసటి రోజు భోగీనాడు సత్యనారాయణ, వైదేహి, పిల్లలు నరసింహారావుగారి ఇంటికి పండుగకి వచ్చారు. ఆ సాయంత్రం కృష్ణమోహన్ తన స్నేహితుడు షాజహాన్తో కలిసి సినిమాకు వెళ్ళాడు. ఆ సమయంలో వారిద్దరు నరసింహారావు దంపతులతో "బాబయ్యా, పిన్నీ మీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి" అంది వైదేహి.

"ఏమిటో చెప్పు" అన్నారు సుబ్బలక్ష్మిగారు.

"అనూరాధ మీద మీ అభిప్రాయం ఏమిటి?" అని సూటిగా విషయంలోకి వచ్చేసింది వైదేహి. అనూరాధ అంటే మీ పిన్నత్తగారి అమ్మాయి కదూ? లావణ్య బారసాలకి వచ్చింది, ఆ అమ్మాయేనా?" అని అడిగారు సుబ్బలక్ష్మిగారు.

"అవునే ఆ అమ్మాయే, బాగా పాడుతుంది, సంగీతం కూడా నేర్చుకుంది, ఆ రోజు మీరిద్దరూ కచేరి చేసారు, గుర్తుందా" అన్నారు నరసింహారావుగారు.

"ఎందుకు గుర్తు లేదూ బేషుగ్గా గుర్తుంది, అందమైన ముఖం, పొడుగాటి జుట్టు, చక్కటి కళ్ళు, మేలిమి బంగారు మేని ఛాయతో అపరంజి బొమ్మలా లక్ష్మికళ ఉట్టిపడుతూ లక్షణంగా వుంది. సంగీతం కూడా వచ్చును గనుక సంగీత సరస్వతిలా వుంది" అన్నారు సుబ్బలక్ష్మిగారు.

"అవును చిదిమి దీపం పెట్టచ్చు...బాగానే వుందిగాని ఆ అమ్మాయి గురించి మా అభిప్రాయాన్ని ఎందుకు అడిగావు! దీని భావమేమి తిరుమలేశా?" అని నవ్వుతూ అడిగారు నరసింహారావుగారు.

"బాబయ్యా మోహన్, అనూ ఒకరినొకరు ఇష్టపడుతున్నారు, పెద్దల అంగీకారంతో పెళ్ళి చేసు కుందాము అనుకుంటున్నారు. నిన్న మోహన్ మా దగ్గరకు వచ్చి వాళ్ళిద్దరు ఒకరినొకరు ఇష్టపడుతున్నట్లు, ప్రేమించు కున్నట్లు చెప్పాడు. మీతో విషయం మాట్లాడమన్నాడు, మీరు మనస్ఫూర్తిగా వాళ్ళిద్దరిని దీవిస్తారన్న నమ్మకం తనకి వుందని అన్నాడు"


"సీతమ్మా అదీ విషయం, అర్థమయ్యిందా? నీ కొడుకు ప్రేమలో పడ్డాడు, మనం దీవి స్తామని నమ్మకం వుందని కబురుపెట్టి ముందర కాళ్ళకి బంధం వేస్తున్నాడు, మంచి వ్యవహారకర్త. నీ అభిప్రాయం చెప్పు" వేళాకోళంగా అన్నారు నరసింహారావుగారు.

"అమ్మాయికిసంబంధించినంత వరకు మంచి పిల్లలాగే వుంది. లావణ్య బారసాలకు వచ్చినపుడు చూసాము కదా. వినయం విధేయతలు కలిగిన పిల్ల, మంచి పనిమంతురాలు, కలుపుగోలుగా వుంటుంది కొత్త వాళ్ళతో ఇట్టే కలిసిపోతుంది. ఇక వాళ్ళమ్మగారు చాలా సౌమ్యురాలు, తండ్రి మాత్రం కొరకంచు.

(36 వ పేజీ చూడండి)

# గడి - నుడి

డా. చాగంటి కృష్ణకుమారి




## సూచనలు : అడ్డం:

2. చేనాలోని వుహాన్ నగరం నుంచి వ్యాపించిన అంటు-వ్యాధులకు కారణమైన వైరస్(9)

10...ఊరికే కూర్చొని వుంటె పాతకాలం నాటి జ్ఞాపకాల దారపువుండ తిరగడం సహజమేకదా! (2)

11. కమలములు నీట బాసిన కమలాప్తుని రశ్మి సోకి ---- భంగిన్ (4)

14. వేదాలను,శాస్త్రాలను అనుసరించే వారు; ప్రధానం-గా ఆది శంకరాచార్యుడు ప్రవచించిన అద్వైత వేదాంత తత్త్వాన్ని వీరు అనుసరిస్తారు. (3)

15. అనుమండ్ల భూమయ్యా గారి అనువాద రచన ----- కౌసల్య (3) వెనకనుండి ముదుకి

16. మంచి -- మున కొంచమేనోయ్ (2)

17. కాలిన, మండిన (3)

18. Meningococcus అనే బాక్టీరియా వల్ల ఈ జబ్బు వస్తుంది . అరుదైనదప్పటికీ ప్రధాన రక్త ప్రవాహానికి వచ్చే ఈ అంటు వ్యాధి మృత్యువుకి దారితీయగలది. దీనితో పాటూ sepsis అనేమరో రుగ్మత కూడా తోడ-వుతుంది.(9) ఆంగ్లం తెలుగు లిపిలో !

20. ఓ బండీరాజా! ఇలా రా ఒక మాటుంది. ! (1)

21 . తెలుగు అక్షర మాల లో హల్లులలో చివరనుడి మూడవ అక్షరం (1)

22 . కేంద్ర పాలిత ప్రాంత పుదుచ్చేరిలో గౌతమి నుండి ఆత్రేయ నది రెండు భాగాలుగా విడిపోయే ప్రాంతం లో వున్న పట్టణం. (2)

23.తెలుగు వర్ణ మాలలో పన్నెండవ హల్లు. (1)

26. ఈప్రశ్నలో ఒకత్తెర సంయుక్తమ్మింది.(1)

27. తిన్నడు కాల్చి శివునకు నైవేద్యం పెట్టినది (5)

28. తెలంగాణ రాష్ట్ర జంతువు (5)

30 కుత్తుక కాదిది, ఒత్తుక అని చెప్పానా? (1)

31. మరోప్రపంచపు కణ కణ మండే త్రేతాగ్నిలో ఎవరో

పాతరెండనాలు వేశారు. (1)
32. బూం బూం - రా, - రా, - రా జూం జూం - రా, - రా, - రా (2)
33 .ఋషులు శాంతంగా వుంటారు, అరుస్తారా? నేను ఋషినని చెప్పుకొంటూ అరుస్తాడేం టీయన ? (1)
38 . 'క్షణభంగురం' మొదటిదే క్షవరం (1)
40. ఎండో టాక్సిన్ కి తెలుగు పేరు (9)
42. మధ్య ప్రదేశ్ రాష్ట్రములోని అమర్‌కంఠక్ పర్వతా-ల్లో పుట్టిన ఈ నది ఉత్తర, దక్షిణ భారతానికి సరిహద్దుగా వున్నది (3).
44.బాణము (3)
45. తెలుగులో పెద్దమ్మవారు అంటాము, ఒక అంటురోగము (3)
46 అడవి బాపిరాజు గారి నవల మంచు చుక్క (4) వెనకనుండి ముందుకి
48.గ్రు డ్డులోనుండి అప్పుడె వచ్చిన పురుగు దశ(2) వెనకనుండి ముందుకి
50. తొలిసారిగా ఈ తెగులుని టొబాకోకి సోకినట్టు గుర్తించారు. ఇతరమొక్కలకు సోకుతున్నాట్టుగా ఆరువా వాత తెలుసుకొన్నారు. దీనివల్ల ఆకుల-మీద మొజాయిక్ లా మచ్చలు ఏర్పడుతాయి .(9)

## సూచనలు : నిలువు:

1.మనశరీర కణాలలో చేరే పరా-న్నబుక్కు.ఈసూక్ష్మ క్రిమిని "Mind-Altering Parasite"అని అంటారు.(8)
3.' కరోల్ బాగ్' ఉద్యానవనము ఎక్కడుంది? (3)
4. శతృవు (2) కిందనుండి పైకి
5.పందుల కి వచ్చే ఫ్లు ; కనుక వాటి ద్వారా మనిషికి సంక్రమించ వచ్చు ( 5)
6. మరమరాలు .Puffed rice(3)
7. అంబుజోదర దివ్య పాదారవింద చింతనామృత పాన విశేష మత్త చిత్తమే రీతి నితరంబు చేరనేర్చు ------ గుణశీల మాటలు - (3)
10 నేత చీరకాదు( 4)
11.కోరిక (4) కిందనుండి పైకి
13. " అడుగులే ---- కొలువగ ఆగి పోనేలా!" (3)
14. ఫరంకుల్ (Furuncle) వెంట్రుకుల కుదుళ్ళగుం-డా సంక్రమించు సూక్ష్మజీవి సంపర్కం వల్ల వంటిపై గడ్డలా ఏర్పడుతుంది సంధిని విడదీయి, "సెగ" తగు-లుతుంది (2) కిందనుండి పైకి
17.మాత్ర(2) కిందనుండి పైకి
21.గారెలు (3)
22.వీ ణ (3)
24. " --- పెట్టేనురా కోదండ పాణి చూడరా" (3)
25. పదములఁ బట్టినందలకుబాటకయింతయు లేక శూరతన్

మదగజవల్లభుండు ధృతిమం-తుఁడు దంతయుగాంత ఘట్టనం

జెదరఁగఁ జిమ్మె నమ్మకరిచిప్పలు --- --- --- దప్పనొప్పఅన్

వదలి జలగ్రహంబు కరివాలముమూలముఁ జీరెఁ గోఅలన్.(3)

29. ఒకరకానికి చెందిన వైరస్ జ్వరము సంక్షిప్తంగా EHF అంటారు . ఇది ఇబోలా వైరస్ వల్ల వ్యాపి-స్తుంది. తొలిసారిగా దీనిని 1976లో ఇబోల నది దగ్గర గుర్తించారు(8)
34. దైవము యొక్క అంశము (4)
35. "అస్థ వ్య స్తం' - రెండోది కాదు (2)
36. దున్నపోతు (4)
37.అంకురార్పణ - ఆరంభము, ప్రారంభము, శ్రీ-కారము, మొదలు, ఆముఖము... ఇటువంటి ఒకే అర్థాన్నిచ్చే పదాలను పర్యాయ ---- అంటారు
39. మలేరియాని సోకించే దోమ పేరు (5)
41. నాతరం కాకపోతే, పోనీ నీ తరం. ! (2)
43 . Artemisia persica సువాసన గల మూలిక; మరువం లాగా దీనిని పూలమాలలో చేరుస్తారు (3)
45. ఏలకులు Elletaria candamonum(3)
47. సీత.
49.పకోడిలో పక్షి పైకి చూస్తున్నది (2)

# ప్రేమంటే ఇంతే (33 వ పేజీ తరువాయి)

వైదేహి పెళ్ళిలో చాలా రభస చేసాడు, పరాయి వాళ్ళ ముందు పరువు తీసాడు, అమ్మాయికి తండ్రి పోలిక రాకుంటే పరవాలేదు. ఆ తండ్రి వ్యవహారమే ఆలోచించవలసిన విషయం, మీరు ఏమంటారు?" అని సుబ్బలక్ష్మిగారు తన ఉద్దేశ్యాన్ని నరసింహారావు గారికి స్పష్టంగా చెప్పారు.

"అవును అమ్మాయికి సంబంధించినంతవరకు ఎంచడానికి ఏమీలేదు, కాని వివాహసంబంధం కలుపుకునే టప్పుడు ఎన్నో విషయాలు గణనములోకి తీసుకోవాలి, ముఖ్యంగా విశ్వనాధంగారి కుంకుడుకాయ వ్యవహారం. అయితే ఇది ప్రేమ వ్యవహారం గనుక కొన్నింటిని సడలించాలి, ఇంతకీ అనూరాధ తల్లితండ్రులకి ఈ సంగతి తెలుసా? తెలిస్తే వారి అభిప్రాయం ఏమిటి? వారు సుముఖంగా వున్నారా?" అని అడిగారు నరసింహారావుగారు.

"లేదు మామయ్యగారు మా బాబయ్యకి,పిన్నికి ఇంకా విషయం తెలియదు, మనతో ఈ విషయం మోహన్ మాట్లాడిన తరువాత అనూ వాళ్ళకు చెబుతుందని మోహన్ చెప్పాడు...అనూ చాలా మంచిపిల్ల మా బాబయ్యలా కాదు, అందరితో ఆత్మీయంగా వుంటుంది,

(ఇంకా వుంది)

## మే నెల గడి-నుడి సమాధానాలు

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యు | రే | ని | య | మ్ | అ | నం | త | ర | మూ | ల | కా | లు |
| ద్ధ | | వృ | | | నం | | | క్తి | | వం | | రు |
| నౌ | క | రు | | పా | త | కా | రు | | | గం | ధ | ము |
| క | | | S | | వి | | గ | | వం | | | చ |
| | | భా | | | లీ | లా | వ | తి | గ | ణి | తం | |
| | | గ | | | న | | | ప్ప | | | | |
| అ | భ | ము | శు | భ | ము | | క | లు | పు | మొ | క్క | లు |
| | | | | | | | డ | | | ర | | |
| | లు | క | డ | త | ల | ప్పు | త | | | లు | | |
| క | | | ప్పు | | క్ష | | ళ్ళ | | K | | | ద |
| శం | ఖ | ము | | | లు | షా | వే | కా | | రం | గా | బం |
| ల | | మ | | తా | | | ట్టి | | | చ్చ | | ల |
| మూ | ల | కా | ల | వి | స్తు | తా | వ | ర్త | న | ప | ట్టి | క |

# తెలుగు పద్య రత్నాలు - 13

## ఆర్. శర్మ దంతుర్తి



ఏదైనా శుభకార్యం జరుగుతున్నప్పుడు భోజనాలు ఎలా జరుగుతాయనేది చూస్తే మొదటగా పెద్ద గదిలో రెండు మూడు బంతిలలో అరిటాకులు వేసి వడ్డన మొదలుపెడతారు. ఈ బంతిలో ఎవరెక్కడ కూర్చోవాలనేది, ముందు ఎవరు కూర్చుంటారనేదీ, తినేముందు ఏం చేస్తారనేదీ ముఖ్యమైన విషయాలు. అందరికీ నేలమీద కూర్చునే అలవాటే కనక బల్లలూ, కుర్చీలూ అవీ ఉండవు. హాయిగా బాసింపీట వేసుకుని కూర్చోవడమే. ఇంటికొచ్చిన బంధువుల్లో తిండి పుష్టి ఉన్నవారికీ, పెద్దలకీ ఒక వరసలో ముందు. వీళ్ళకి ఎదురుగా పిల్లలకీ మిగతావాళ్లకీ. అరిటాకులు కడిగి మొదట కొంచెం కొంచెంగా చిన్న గరిటతో అన్నీ వడ్డించడం జరుగుతుంది. కొంచెం కొంచెమే వడ్డించారేమిటీ అనే ప్రశ్నకి సమాధానం ఏమిటంటే, "ఈ పదార్థం ఉంది తినడానికి, ముందు ఎంతకావాలిస్తే అంత వడ్డిస్తారు" అని తెలియజేయడానికి తప్ప తక్కువ తినమని కాదు.


ఇవన్నీ వడ్డన అయ్యాక అన్నం పట్టుకుని వస్తారు. అది రాగానే ఈ బంతిలో కూర్చున్న పెద్దవాళ్ళు, ఓ శ్లోకం చెప్తారు. ఆ శ్లోకం అలవాటు బట్టి మారుతూ ఉండవచ్చు. రామకృష్ణామఠం అయితే తినడానికి ముందు మొదట చెప్పే శ్లోకం భగవద్గీత అధ్యాయంలోనిది:

**బ్రహ్మార్పణం బ్రహ్మహవి బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతం**
**బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా** (జ్ఞానయోగం, 4.24)

మరికొంతమంది అయితే "అన్నాద్భవంతి భూతాని .. (కర్మ యోగం 3.14) అనే శ్లోకం చెప్తారు. తర్వాత విస్తరి చుట్టూ నీళ్ళు జల్లుతూ గాయత్రీ మంత్రం చెప్పాక రెండేసి మెతుకులు నోట్లో పెట్టుకుని ఆపోసన చేయడం. ఈ మంత్రం చెప్తున్నప్పుడు వడ్డన ఆపుతారు. ఆ తర్వాత అందరూ కలిసి "హరిఃఓం" అని గట్టిగా అరిచి భోజనం మొదలుపెడతారు. ఆ వెనకనే పప్పూ, కూరలూ, ధప్పళం, అప్పడం, వడియం అన్నీ వస్తాయి ఒకదాని తర్వాత ఒకటి వడ్డనకి. పిల్లల బంతికి ముందు, తర్వాత మిగతావారికీ ఎవరికి కావాల్సినంత వారికి వడ్డిస్తారు. ఇవన్నీ ఒకసారి అయ్యాక చివరిలో పెరుగు వచ్చేసరికి ముందు అన్నీ తినేసినవారు ఆగుతారు అందరూ మిగతావన్నీ తినేదాకా. ఈ లోపున లడ్డూలో కాజాలో ఉంటే అవీ వడ్డించబడతాయి. నేను తినడం అయిపోయింది కదా అని వెంఠనే బంతిలోంచి లేవడం అపరాధం. తినేవారు కొంతమంది మెల్లిగా తింటారు కనక అందరూ తినే దాకా ఆగడం మర్యాద, ఈ లోపున లోకాభిరామాయణం మాట్లాడుకోవచ్చుకానీ 'ఏయ్ ఎంతసేపు తింటావురా, కానీయ్, నీకోసం ఇక్కడ అందరూ కాసుకుని ఉన్నాం' అనే మాటలు ఎప్పుడూ ఎవరూ అనకూడదు. ఈ వడ్డనలో మళ్ళీ బాగా తినేవాణ్ణి ప్రోత్సహించి ఇంకా తినమని పురి పెడుతూ నవ్వుతూ వినోదంగా

చూడ్డం ఒక సరదా. ఇలా అన్నందుకు కానీ అనిపించుకున్నందుకు కానీ ఎవరూ మొహాలు మాడ్చుకోరు. అందరూ ఒకరికొకరు బంధువులం కదా అనే అప్యాయత. అందరూ తినడం అయ్యాక అందరూ ఒకేసారి లేస్తారు “అన్నదాతా సుఖీభవ” అని గట్టిగా చెప్పి.

ఈ బంతిలో తినడం, వడ్డించడం ఎలా జరుగుతుందో చెప్పేదే ఈ నెల పద్యం. ఈ పద్యంలో వివరించడానికేమీ లేదు అతి సులభంగా అర్థమౌతుంది. వడ్డించేవారు (సూదకులు) ‘వద్దు వద్దు’ అంటూ విస్తరిమీదకి వంగుదామంటే అప్పటికే పూర్తిగా తిన్నందువల్ల వెన్ను,



పొట్టా వంగట్లేదుట. చేతులు అడ్డం పెడితే ఆ చేతులమీదనుంచే వడ్డించేస్తున్నారు. ముందు చెప్పిన “బ్రహ్మార్పణం...” అనే శ్లోకం ప్రకారం అన్నం పరబ్రహ్మ స్వరూపం కనక ఏదీ వృథాగా పారేయకూడదు. అందువల్ల కాదు, వద్దు అనలేక తినేస్తున్నారు వడ్డించినది. అదీ ఈ పద్యంలో చమత్కారం.

**ఉ. విస్తరి మీద వంగబడ వేయకమానెదరేమొ సూదకుల్**
**విస్తరిపైన వంగుటకు వెన్నును వంగదు పొట్టవంగదున్**
**హస్తము లడ్డముంచినను నాగక వడ్డన చేతురన్నియున్**
**గస్తిగ నట్లె తిందురవుగాదనలేక క్రతు ప్రసాదముల్**

ఈ రోజుల్లో అయితే మనకి కసరత్తులు చేయడం, ఆరోగ్యం కాపాడుకోవడం అంటే ఏమీ శ్రద్ధ లేదు కనక మనకి కాళ్ళూ చేతులూ నెప్పులు; కిందన కూర్చోవడానికి సహకరించవు. ఎత్తులో కుర్చీలమీద కూర్చోవడం, పెట్టినది తినీ తిననట్టూ ముట్టుకుని వదిలేయడం, లేకపోతే అందరితో పాటు వరసలో నుంచుని అక్కడ దొరికిన ఏ కంచమో ఏదో పట్టుకుని వాళ్ళు పెట్టినవి తినడమో, చాలలేదనో, రుచీ పచీ లేదనీ గొణుక్కోవడం మనకు కొత్తగా అంటుకున్న భ్రష్టుపట్టిన ఆచారం. మళ్ళీ ఈ వడ్డించే పదార్థాలు కొత్త, కొత్తవి ఎన్నడూ కనీ వినీ ఎరుగనివి; దేశ విదేశాల్లోంచి ఎత్తుకొచ్చినవి. అప్పడం, ధప్పళం, గడ్డపెరుగూ మనకి పడవు. మన ఆరోగ్యం సహకరించదు కనక “అబ్బే అందులో కొవ్వు ఎక్కువ, అవి తినకూడదని” మనకి మనం, మనం ఎదుటివాళ్లకీ చెప్పుకుంటూ ఉంటాం. ఇదీ మన కొత్త సంస్కృతి.

ఇంతకీ ఈ పద్యం ఎవరు రాసారో తెలిసిందా? ఇది కవి సామ్రాట్ విశ్వనాథ సత్యన్నారాయణ గారి రామాయణ కల్పవృక్షం లోది (334). దశరథుడు పుత్రకామేష్టి చేసినప్పుడు వచ్చినవాళ్లకి భోజనాలు ఎలా పెట్టాడనేది. కల్పవృక్షంలో కొన్ని పద్యాలు కష్టంగా ఉండడం నిజమే అయినా ఈ పద్యం సులువుగానే అర్థం చేసుకోవచ్చు. విశ్వనాథ గారి రామాయణ కల్పవృక్షంలో పద్యాలు పాషాణాలనీ, చాలా కష్టంగా ఉంటాయనీ నారికేళాపాకం అనీ అంటే విశ్వనాథగారనేది ఏమిటంటే – “పోయి తెలుగునేర్చుకోండిరా నన్ను వెక్కిరించక” అని. ఎంత కష్టమైనా కొత్త ఆంగ్లపదాలూ, లెక్కలూ, మిగతా విషయాల్లో అనేకానేక సూత్రాలూ, ఎక్కాలూ పిడికొట్టి భట్టీపట్టి గుర్తుపెట్టుకోవడానికి మనం భగీరథ ప్రయత్నం చేస్తాం కానీ తెలుగు నేర్చుకోవడానికి, మాట్లాడ్డానికీ చులకన భావం మనందరకీను. ఇలా మనం, మన భాషా, మన ఆచార వ్యవహారాలు భ్రష్టు పట్టడానిక్కారణం మనమే కదా?

# పర్యవేక్షకుని పాపభీతి



ఆదూరి హైమవతి

వివేకుని విద్యపూర్తైంది.తాను అభ్యసించిన విద్యలో ముందుగా కొంత అనుభవం గడించాలని భావించి భవన నిర్మాణాలు చేసే వారిని సంప్రదించాడు వివేకుడు.

ఆసమయంలో మాళవ రాజ్యంలో మహారాజు మహామాలుడు కొత్త రాజదర్బారు కట్టించాలనే ఆలోచనతో ప్రావీణ్యుడూ ,వి ద్యా వంతుడూ,- నాగరికుడూ ,యువకు డూ ఐన వానికోసం గాలించ సాగాడు. దీనికై మహారాజు కొంత మంది వేగులను నియమించాడు. భవన నిర్మాణపు పనులు జరిగే ప్రదేశాల్లో చారులు రహస్యంగా పనివారి వలే పనిచేస్తూ గమనించసాగారు.

వివేకుడు ఒక భవాన నిర్మాణం జరిగే ప్రదేశం చూసి అక్కడ తనకేదైనా పని లభిస్తుందేమో అని వెళ్ళి అడిగాడు.

ఆయజమాని వివేకునితో "నీవేం విద్య అభ్యసించావు?" అని అడగ్గా, దానికి వివేకుడు, "అయ్యా! నేను నాగార్జునుల వారి గురుకులంలో గత పదిహేనేళ్ళుగా విద్యార్థిగా ఉండి, భవన నిర్మాణ శాస్త్రంలో ప్రావీణ్యత పొందాను. ఐతే ముందుగా నిర్మాణం జరిగే ప్రదేశంలో పనిచేసి కొంత అనుభవం వ్యక్తిగతంగా ప్రత్యక్షంగా గడించాకే స్వయంగా నిర్మాణం చేపట్టాలని నా ఆలోచన. అందుకే ముందుగా మిమ్ము అభ్యర్థిస్తున్నాను. నాకు తగినపని లేదా మీకు ఉచితమని భావించేపని ఇప్పించండి" అని వినయంగా అడిగాడు.

వివేకుని వినయానికి సంతసించిన ఆయజమాని "ఐతే నీవు ఇక్కడ పనిచేసే వారిని పర్యవేక్షిస్తూ అంతా సరిగా పని చేస్తున్నారా? వస్తువులు సరిగా వాడుతున్నారా? కట్టే రాళ్ళు నీటి లోబాగా తడుపుతున్నారా? ఇవన్నీ బాగా గమనించు. నీవు ఉచితంగా ఒక వారంపాటు గమనించి నీ పని సవ్యంగా వుందనిపిస్తే నీకు ఏదోఒక పని ఇవ్వను ప్రయత్నిస్తాను. ఇప్పుడే పనిలో చేరు" అని చెప్పి చేయ వలసిన పని అప్పగించి లోనికెళ్లాడు.

అక్కడ పనిచేసే వారిలో అక్కడ పనిచేసే వారిపనినంతా పరిశీలిస్తూ ఒక్కొరినీ గమనించసాగాడు వివేకుడు. ఒక ముసలి వ్యక్తి మోయలేక మోయలేక రాళ్ల తట్ట లు మోసుకొస్తున్నాడు. మరో ముసలమ్మ ఇసుక తట్టలు అతికష్టం మీద మోసుకు రాసాగింది. వివేకుడు ఆ ముసలాయన రాళ్ళతట్ట అందుకుని తన తలమీద పెట్టు కోగానే అతడు "అయ్యా! మోస్తానయ్యా! నన్ను పనిలోంచీ తీయమాకండయ్యా!" అంటూ అర్థించాడు.

వివేకుడు "లేదులే పెద్దయ్యా! తట్ట ఎంత బరువుగా వుందో చూద్దామని అంతే" అంటూ తట్ట మోసుకొస్తూ, " నీకెవ్వరూ పిల్లలు లేరా? ఇలా ఈవయస్సులో ఇంత బరువైన తట్ట మోస్తున్నావ్?" అన్నాడు.

తట్టలో రాళ్ళు అక్కడ దించాక వివేకుడు "చెప్పు పెద్దయ్యా!" అన్నాడు.

"పిల్లల్లేకేం బాబూ! వున్నారు మా సొమ్మేకాక, మా కండలూ కరిగించుకొని తింటున్నారు. పగలంతా బలాదూర్ తిరిగి మేము తీసుకెళ్ళిన సొమ్ముతో, అదో ఆముసలమ్మ మాయావిడ, వండిపెడితే సుష్టుగాతిని పండుకుని మద్దెనేళకు లేస్తారు, ఏపనీ చేయరు." అని కన్నీళ్ళు కార్చాడు. పాపం అనిపించింది వివేకునికి.

ఈమారు ఆముసలమ్మ దగ్గరకెళ్ళి ఆమె నెత్తిమీది ఇసుకతట్ట ఆమెకు బదులుగా సాయంకాలం వరకూ మోశాడు.

అందరికీ కూలిడబ్బులు యజమాని సమక్షంలో పంచాడు. ఆయజమాని దూరం నుంచీ వచ్చే వలస కార్మికులు అక్కడే వుండను ఒక వసారా ఏర్పరచాడు.ఆముసలాయన్నీ ముసలా-

మెనూ అక్కడే వుండే ఏర్పాటు చేశాడు వివేకుడు.

రాత్రి పొద్దుపోయాక ఆముసలాయన కొడుకులు కోడె దూడల్లా బలిసి వున్నవారు వచ్చి వారి అమ్మా నాయనలకోసం అక్కడ వున్న వివేకుని అడిగారు.

వివేకుడు"ముసలి అమ్మా అబ్బలగురించీ అడుగుతున్నారు సిగ్గులేదా! పది బస్తా లు మోయగల మీరు ముసలాళ్ళ సంపాదనతో బతుకుతారా? సిగ్గులేదా! మీ విషయం మహారాజు కు వెళుతుంది జాగ్రత్త! ఇప్పుడు ఇక్కడ పని ఇప్పిస్తాను. చేయం డి. రాత్రులు చేస్తే రెట్టింపు కూలీ వస్తుంది. తిండిపెడతాము" అని గద్దించి కడుపు నిండా తిండి పెట్టించి రాత్రంతా ఇసుక, రాళ్ళూ రెండో అంతస్తుకు మోయిం చాడు.

మరునాడు ఒక నెలలు నిండిన మహిళ నీటి బిందెలు మోసితీసుకెళ్ళి రాళ్లను తడుపుతున్నది.అది చూసి వివేకుడు ఆమెను చెట్టుక్రింద కూర్చోబెట్టి తానే ఆమెకు బదులుగా సాయంకాలం వరకూ నీళ్ళబిందెలు మోశాడు. ఆమెనుంచీ ఆమె భర్త సోమరితనాన్ని తెల్సుకుని, ఆమెసమస్యనూ తీర్చను రాత్రికి ఆమెను ఆవసారా లో మహిళలమధ్యలో నిద్రించేలా వసతి చేసాడు .

ఆమె భర్త పొద్దుపోయాక ఆమెకోసం వచ్చాడు.వానికోసమే వేచి వున్న వివేకుడు ముసలాయన కొడుకులతో



పాటుగా వానిచేతా నీళ్ళబిందెలు మోయించి రాళ్ళన్నీ తడిపించి రెట్టింపుకూలీ ఇచ్చి పంపాడు .

రాత్రులు జరిగే పని భోజనానికీ, విశ్రాంతికీ ఆటంకం లేకుండా జోరుగా సాగింది. యజమాని అంతా గమనిస్తూ వివేకుని వివేకానికీ అతడి దయా హృదయానికీ సంతసించి అతడి సమర్థత తెల్సుకుని వారానికంతా అతడికి పూర్తి భవన నిర్మాణ బాధ్యత అప్పగించాడు.

పని చేయించడంతో పాటుగా కూలీల కష్ట సుఖాలూ బరువు బాధ్యతలూ తెల్సు కుంటూ అనుకున్న సమయం కంటే ముందుగానూ, అంచనా వేసుకున్న సొమ్ము కంటే తక్కువలోనూ మూడంతస్తుల భవనాన్ని నిర్మించి ఇచ్చాడు వివేకుడు. కూలీల ఇంటి సమస్యలూ తీర్చాడు. యజమాని వివేకుని పట్ల ఎంతో అభిమానం చూపాడు.

ఇదంతా చారులవలన విన్న మహారాజు వివేకుని పిలిపించి ఆదరంగా ఆహ్వా నించి అతనికి నూతన సభా భవనాన్ని నిర్మించే పని అప్పగించాడు. వివేకుడు మహారాజు అనుమతితో నగరంలోని సోమరిపోతులైన యువత నంతా పిలిపించి వారికి పనికల్పించి కడుపునిండా భోజనం పెట్టించి అక్కడే వుంచాడు.

రాత్రింపవళ్ళూ ఎవరికి ఇష్టమైన సమయంలో వారిచేత , స్త్రీ ,పురుషుల చేత చేయించ తగిన పనిని, వారి వయస్సులకు అనుగుణంగా కేటాయించాడు. పనివారంతా వివేకుని పట్ల ఎంతో కృతజ్ఞత చూపుతూ పనిని శ్రద్ధగా చేయసాగారు. నూతన సభా భవనాన్ని అంచానా కంటే ముందుగానే నిర్మించి మహారాజు మెప్పుపొందాడు. కూలీలకు బాంధవుడయ్యాడు.

పర్యవేక్షకుడు కేవలం పనినేకాక పనివారి బాధలు గమనిస్తే పని పూర్తికావడం సులువ వుతుంది. పనివారు కట్టిన భవంతుల్లో వారు నివసించరు. పనివారులేనిది భవనం రాదు ఈవిషయమ గమనించి వారిపట్ల కాస్త అభిమానం చూపితే చాలు.

# లాక్ డౌన్





భారతీ శర్మ

శీర్షిక పేరు లాక్ డౌన్. అంటే తెలుగులో నిర్బంధం.

గత 2 నెలలుగా మన దేశంలో, 5,6 నెలలు నుండే ప్రపంచంలోని మిగతా దేశాలలో కరోనా వైరస్ వాళ్ళ లాక్ డౌన్ ను అవలంబిస్తున్నారు. ప్రాణాంతక వైరస్ కావడంతో అందరం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నాము. అందరూ ఇంటినుంచే పని చెయ్యడం, ఆన్ లైన్ పాఠాలు, సామాజిక దూరం, స్వీయ నిర్బంధం అంటూ కొత్త జీవన విధానాన్ని అలవారచుకుంటున్నాము. మొదటి రెండు మూడు వారాలూ కడిగినవే కడుగుతూ, ఏది తాకినా సానిటైజర్ తో తుడుస్తూ, పదేపదే శుభ్రాలు చేసుకుంటూ గడిపాము. ఎవరైనా దగ్గినా, తుమ్మినా ఆమడ దూరం పరిగేట్టేవాళ్ళం.

మన పూర్వీకులు చక్కని వ్యవస్థతో. కట్టుబాట్లతో, నియమాలతో, నిరాడంబరంగా చక్కని జీవన శైలితో ఎలా గడిపారో తెలుసుకున్నాం. లేకపోతే మనమున్న స్పీడు యుగంలో క్షణం ఆగి వెనక్కి తిరిగి చూసేవాళ్ళం కాదేమో!

జీవితంలో సెటిల్ అవ్వడం, బాగా సెటిల్ అవ్వడం అంటే మంచి ఉద్యోగం, సౌకర్యవంతమైన ఇల్లు, వారానికోసారి బయట హోటల్లో తినడం, పార్టీలు, శెలవలకి బయట దేశాలు తిరగడం. ఇవే బాగా సెటిల్ అయినవాళ్ళు చేసే పనులు. అన్ని పనులూ 'యాప్' నొక్కగానే జరిగిపోయేవి. కాని ఈ లాక్ డౌన్ మనలో నిర్బంధించబడిన ఆలోచనలని, ఏళ్లతరబడి క్రొత్త పుంతలు తొక్కుతున్న జీవనశైలిని మార్చుకోమంటూ,చక్కని నైపుణ్యాన్ని పెంచుకుంటూ, సాధారణ జీవన శైలితో ఉల్లాసంగా ఉండమని నేర్పింది.

అందరూ ఇంట్లోనే ఉంటున్నాం కాబట్టి సమన్వయంతో ఓర్పుతో, నేర్పుగా ఓ చిరునవ్వు విసురుతూ, మాటలు పొదుపు చేస్తూ ప్రశాంతంగా ఈ గడ్డురోజులు జాగ్రత్తగా, ప్రశాంతంగా గడుపుదాం అన్న ఆలోచనతో.

ఈ సమయం నన్ను నాకే కొత్తగా పరిచయం చేసిందా అనిపిస్తోంది. మొదటి పదిరోజులూ అన్ని పనులూ చేస్తుంటే జీవితం దుర్భరంగా తోచింది. మాటకి పనిమనిషిపై విరుచుకుపడడం, ఎప్పుడైనా పని ఎగ్గొట్టితే దెబ్బలాడే నాకు దానిమీద అభిమానం, ఆదరం పెరిగాయి. పని చేస్తూ పోతుంటే నా పనిలో చురుకుదనం, నాణ్యత పెరిగిందని అనిపిస్తోంది నాకు. శారీరకంగా చాలా ఉల్లాసంగా ఉందిపుడు. ఉదయం లేవగానే కాఫీ తాగుతూ బాల్కనీలో కుహూ మని కూసే కోయిల గానం వింటుంటే గమ్మత్తుగా అనిపిస్తోంది. అపార్టుమెంట్ పై అంతస్థు నుండి చుట్టుపక్కలకి చూస్తూ అదే ప్రకృతి అనుకున్నాను ఇన్నాళ్ళూ! అంతే కాదు. నేను, మేము అంటే మా కుటుంబము వరకే! కాని సామాజిక మాధ్యమాలలో, వార్తల్లో చూస్తున్న, వింటున్న గంగానది పరిశుభ్రం అయ్యిందని, వన్యప్రాణులు ప్రధాన రహదారి చుట్టుపక్కల తిరుగాడి సందడి చేస్తున్నాయని, ఓజోన్ పొరలో వస్తున్న చక్కని మార్పులు, అనేక రాష్ట్రాలలో కొత్త పక్షులను చూస్తున్నారని వింటుంటే మేము అంటే మనందరమూ కదా అనిపిస్తోంది. ఇదివరకు ఎండ ఎక్కువగా ఉంటే బాబోయ్ వేడి అంటూ బాల్కనీ తలుపులు మూసి ఎ.సి. ఆన్ చేసేదాన్ని. ఇప్పుడు మట్టిపాత్రలో చల్లని నీరు పోసి పక్షులకు పెట్టి మరీ తలుపులు మూస్తున్నాను. సినిమా డైలాగు అయినా ఇప్పటి వరకు జరిగింది ఒక లెక్క, ఇప్పటినుండి జరిగేది ఒక లెక్క అన్నట్టు... వార్తలు వింటూ కోవిడ్ మరణాల సంఖ్య లెక్కపెట్టడం మానేసాను. లెక్కలేనన్ని పొరపాట్లు చేసాం ఇన్నాళ్ళూ. ప్రతి ప్రాణీ ఎంతో విలువైనది. ప్రతి క్షణం చాలా అపురూపమైనది. ఈ నిర్బంధం నన్ను నేను కొత్తగా ఆవిష్కరించుకునేలా చేసింది. ఏ మార్పు అయినా మన మంచికే. జాగ్రత్తగా ఉంటూ... 'మన' అనుకునే కోట్ల జీవరాశుల శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ చిన్న చిన్న సాయం అందిస్తూ ప్రకృతిలో మమేకమవుతాను. లాక్ డౌన్ కు మనస్ఫూర్తిగా నా సెల్యూట్ కొడతాను. నమస్తే...

భారతీలక్ష్మి

# మా ఊరి నందుల ఆత్మీయ కథ



## నందుల ప్రభాకర శాస్త్రి

(గత సంచిక తరువాయి)

పెద్దక్క తన చెల్లెలు నాగమ్మను మగరాయుడిలా అలంకరించింది. తలకు రుమాలు కట్టి వెంట్రుకలు కనిపించకుండా చేసింది. గోచీకట్టు పంచె కట్టి నాగిరెడ్డి మామ చొక్కా తొడిగి, కాటుకతో మీసాలు దిద్ది, చేతికి పెద్ద కట్టె ఇచ్చి నిలబెట్టింది. ఈ వేషంలో కుమారుని చూసిన నాగిరెడ్డి మామ కళ్ళు సెలయేళ్లయ్యాయి. తనకు మగ సంతానం వుంటే అచ్చం ఇలాగే వుండేవాడని మురిసిపోయాడు. తన పాతికేండ్ల యౌవనంలో తనెలా వున్నాడో ఇప్పుడు నాగమ్మ అదే పోలికలతో వుంది. ప్రేమగా ఒక్కసారి భుజం తట్టాడు.

మగవేషంలో వున్న చెల్లి నాగమ్మను సుబ్బారాయుడికి అప్పగించింది. 'దాన్ని తన భర్త దగ్గర చేర్చే బాధ్యత నీదే... ఆడపిల్లకు ఈ ఒక్క సహాయం చేసిపెట్టు. నీకు జీవితాంతం ఋణపడి వుంటా....బాధ్యతంతా నీమీదే పెడ్తున్నా' అంటూ సుబ్బారాయుడి చేతులు పట్టుకుంది పెద్దక్క.

ఈ సుబ్బారాయుడు మంచోడో, చెడ్డోడో తెలియదు కానీ ఊర్లో జరిగే ప్రతి మంచి పనికి, చెడు పనికి ఈయన హస్తం వుంటుంది. అప్పగించిన పనిని ఆనందంగా స్వీకరించి, 'నాగమ్మ'తో రాత్రిపది గంటలప్పుడు చిమ్మ చీకటిలో ఇరవై కిలోమీటర్ల దూరంలో వున్న ఊరికి బయలుదేరాడు. దారిలో ఊర్లు వస్తే ఊరు తప్పించుకుని పోవాలి. ఎవరికంటా పడకూడదు.

సాయంత్రం ఏడు గంటలకే ఊరంతా సద్దుమణిగింది. అప్పటికి కరెంటు దీపాలు లేవు. కిరసనాయిలు దీపాలు, లేకుంటే ఆముదపు దీపాలు వుండేటివి. 'గూట్లో దీపం, నోట్లో ముద్దా' అంతే. దీపాలార్పి పండుకునేవారు.

ఊరంతా నిశ్శబ్దం. అర్ధరాత్రి దాటింది. చిమ్మచీకటి. ఎవ్వరూ బయటకి రావటంలేదు. అప్పుడప్పుడు కుక్కలు మొరుగుతున్నాయ్. దూరంగా కొండ కింద గుంత నక్కలు ఊళలు వేస్తున్నాయి. .. ప్రపంచం అంతా నిద్రబో-



తోంది. ఒక్క పెద్దక్క తప్ప. నాగమ్మ పండుకునే స్థలంలో నాగమ్మ మంచం పైనే, నాగమ్మ కప్పుకునే దుప్పటి నిండా కప్పుకుని పడుకుంది.

పెద్దక్క సర్వేంద్రియాలు మేల్కొనే వున్నాయి. ఏ క్షణాన్నైనా ప్రమాదం ముంచుకురావచ్చు. పక్కనే రోకలిబండ పెట్టుకుని అరగన్నుతో పరిసరాలను గమనిస్తూ అతి జాగ్రత్తగా మెలకువతో ఉంది.

ఎక్కడో దూరం నుండి మోటారు కార్ల శబ్దం, లారీల హారన్లు వినిపిస్తున్నాయి. అవి రానురాను దగ్గరవుతున్నాయి. అవునా కాదా? ఇదంతా తన భ్రమేనా? అని ఆమెకు ఆలోచనగా వుంది. దేనికైనా సంసిద్ధంగా వుంది పెద్దక్క.

రెండు లారీలు ఇంటికి కొంచెం దూరంలో ఆగాయి. బిలబిలమంటూ జనం దిగారు. చేతుల్లో కర్రలు పట్టుకుని వున్నారు. ఒక వ్యక్తి సర్వస్వతంత్రునిలా ఇంట్లో జొరబడ్డాడు. ముఖానికి ముసుగేసుకున్నాడు. నాగమ్మ పండుకునే స్థలంలో మంచం దగ్గరకు వెళ్లి రెండు చేతులతో నాగమ్మను పైకి లేవనెత్తాలనుకున్నాడు. అంతే ఎప్పుడైతే మనిషి స్పర్శ తగిలిందో... పెద్దక్క సర్వ శక్తులు కూడగట్టుకుని పక్కనున్న రోకలిబండ తీసుకుని పొలికేక పెట్టి ఒక్కటిచ్చింది.

ముసుగేసుకున్న మనిషి ఊహించని ఈ పరిణామానికి భయభ్రాంతుడై చావుకేక పెట్టాడు. పొలికేక చావుకేక రెండూ ఒక్కసారి వినిపించేటప్పటికి ఇంట్లో వాళ్ళు, వీధిలో వాళ్ళు అందరూ లేచారు. నాగమ్మ కోసమై ఇల్లంతా గాలించారు. ఎద్దుల కొట్టం, పక్కింట్లో, బంధువుల ఇంట్లో గాలించారు. నాగమ్మ జాడ లేదు.

ఆ ముసుగు వ్యక్తిని రోకలిబండతో మోదింది పెద్దక్క అని తెలుసుకుని అందరు నివ్వెరపోయారు. చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు తల రెండు ముక్కలు కావాల్సిన దెబ్బ జారిపోయి తల చిట్లి రక్తం కారుతోంది ముసుగువ్యక్తికి. ఊరంతా లేచారు. ఊరిపెద్దలు రాయిపెద్ది వెంకటరమణయ్య, నందుల సుబ్బయ్య, మన్నెం రామయ్య, అందరూ రావిచెట్టు అరుగుమీద పంచాయతీ పెట్టినారు. ఊరి మీద లారీలతో దొమ్మీకి వచ్చినట్లు, సొమ్ములు దోచుకున్నట్లు పోలీసు కేసు పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఊర్లో వున్న యువకులు చాలామంది ఈ చర్యను అవమానంగా భావించారు. లారీల టైర్లకు గాలి తీశారు. 'ఎంత ధైర్యముంటే లారీలతో జనాలను తోలుకొచ్చి దొమ్మీకి దిగుతారు?' అంటూ పౌరుషాలు ప్రదర్శించారు.

(ఇంకా ఉంది)



# అట్టడుగు వర్గం నుంచి అంతర్జాతీయ స్థాయికెదిగిన నవలా రచయిత



# అల్లం రాజయ్య

**తుమ్మూరి రాంమోహన్ రావు**

ఊపిరాడని సమాజం నుండి ఉద్యమ కెరటమై లేచిన రచయిత, ఉత్పత్తి రంగం ఏదైనా,కర్షకులైనా కార్మికులైనా వారి బతుకుల లోని వెతలు వెలికి తీసి తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను కల్పించుకున్న అగ్రశ్రేణి రచయిత అల్లం రాజయ్య. సాహిత్యం అంటే బతుకు ముచ్చట అని తేల్చి చెప్పిన రాజయ్య రచనలు చూస్తే ఆయన వ్యక్తిగా కనిపించ-కుం డా ఉద్యమ శక్తిగా కనిపిస్తారు. ఈయ న రచనలు అన్ని భారతీయ భాషల్లోకే కాకుండా పలు విదేశీ భా-షల్లోకి అనువదించబడ్డాయంటే ఆయన రచనా వైశిష్ట్యమెంతటి-దో తెలుస్తున్న ది. దాదాపుగా అన్ని విశ్వవిద్యాలయా లలో ఆయన రచనలు పాఠ్యాంశాలపై ఉండటమే గాక పాతిక మందికి పైగా ఆయన రచనలపై పరిశోధనలు జరుపు-తున్నారంటే అల్లం రాజయ్య కథా కథనమెంత శక్తివంతమైనదో అవ-గతమౌతుంది.


అంతే గాకుండా 1950 ప్రాంతం తూర్పు ఆఫ్రికాలో జరిగిన మవ్ మవ్ తిరుగుబాటు (Mau Mau revolt) మీద రాయబడిన రచన-తోను అల్లం రాజయ్య గారి రచన-లతోను గుర్రం సీతారామ గారు తు-లనాత్మక అధ్యయనం చేస్తున్నారు. ఆ మధ్య గొల్లపూడి (hmtv )మా-రుతీరావుగారి నిర్వహణలో జరిగిన దృశ్యమాధ్యమ కార్యక్రమం కథకు వందేళ్ల కథకు వందనాలు కార్య-క్రమంలో వీరి కథ చిలకా నువ్వెటు వెళ్లావ్? కథమీద విశ్లేషణ జరిగింది ఏడెనిమిది నవలలు,కొన్ని వందల



కథలను గత నలభయ్యేళ్లుగా రాస్తున్న రాజయ్య గారు ప్రాంతీ-య,దేశీయ,అంతర్జాతీయ ఉద్య-మాలను ముఖ్యంగా రైతాంగ పోరా-టాలు,అణచివేతకు గురవుతున్న పీడిత తాడిత వర్గాల ఆక్రోశాలను-,ఆవేదనలను కథల ద్వారా,నవలల ద్వారా అక్షరీకరించడమే గాక భూ-స్వాముల ,పెత్తందారుల, దళారుల కుటిల స్వభావాలను, కుట్రల-ను ఎండగడుతూ అనేక మంది అవినీతి పరుల గుండెల్లో సింహ స్వప్నమై నిల్చిన నిబద్ధ రచయిత. తానొక రచయితగా మారటానికి తన చుట్టు పట్ల ఉన్న పరిస్థితులే కారణమని తన జీవిత నేపథ్యాన్ని తెలియ పరచారు అల్లం రాజయ్య గారు ఇటీవల ఒక అంతర్ముఖ గోష్ఠిలో. మొన్నటి దాకా కరీంనగర్ జిల్లా,ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా లోని గోదవరీతీరస్థ బ్రాహ్మణాగ్రహార-మైన మంథనికి అయిదు కిలో-మీటర్ల దూరంలోని గాజులపల్లె లో బహుజన కులాల్లో ఒకటైన పెరక

కులంలో జన్మించారు రాజయ్య. జనుము పట్టాలు వేయడం,రవాణా సౌకర్యం అంతగా లేని ఆరోజుల్లో హనుమకొండనుండి ఉప్పు మొదలైన వస్తువులను బాడుగకు బండ్లలో చేరవేయటం,షావుకార్ల దగ్గర పాలేర్లుగా పనిచేయటం, అలాగే వ్యవసాయం చేయటం వృత్తిగా కలిగిన నిరుపేద జీవితం రాజయ్య కుటుంబీకులది.కాకపోతే ఐదవ శతాబ్దం నిండే గోదావరి తీరమంతా ఒకప్పటి జైన,బౌద్ధమత ప్రభావాలచే హేతుపూర్వకంగా ప్రశ్నించే ఎరుక గలిగిన జాతి కనుక జీవన సమరం సాగిస్తూనే సమస్యల మూలాలు వెదికే అలవాటు ఏర్పడింది.ఒంటి మీద బట్టలు లేక నెగళ్ల వద్ద చలికాచుకున్న తన నేపథ్యం గుర్తు చేసుకుంటూ సమాజంలోని అసమానతల మీద చిన్ననాడే తనలో పడిన విప్లవ బీజాలను ,అంతరంగమథనాన్ని అది చూపిన దారిని,తిరుగుబాటునీ ఉద్యమ స్ఫూర్తినీ వివరిస్తారు.

గత్తర వచ్చినపుడు తన తాత అనేక శవాలను పూడ్చే పనిలో తానూ ఆ మహమ్మారికి గురైనపుడు కుటుంబం ఎదుర్కొన్న దుర్భర పరిస్థితిని తెలియజేస్తుంటే హృదయం ద్రవించ మానదు.తన తల్లితండ్రులు కష్టపడి వ్యవసాయం చేసి తమను చదివించడానికి పడ్డ కష్టాలు తనకు తెలియకుండానే తనలో ఒక రచయితను తయారు చేశాయంటారు.ఉన్న ఊళ్లో మూడో తరగతి వరకు చదివి ఆ పై తరగతులకు అమ్మమ్మ గారి ఊరైన వెన్నంపల్లి వెళ్లటం,అభివృద్ధి చెందిన ఆ గ్రామంలో అనేక రకాలైన




జీవితాలు చూడటం,వివక్షలకు గురికావటం తనలోని రచయితను తట్టి లేపింది. రచయిత కావాలనే ప్రయత్నం చేయటం కాకుండా తన చుట్టూ జరుగుతున్న అన్యాయలను చూసి తట్టుకోలేక అగ్ని పర్వతంలా బద్దలైన రచయిత అల్లం రాజయ్య. ఏ కథా ఉబుసుపోకకు రాసింది కాదు. జల్,జంగల్ ,జమీన్ హమారాహై అని నినదించి గోండువనంలో నిజాం పాలకుల అఘాయిత్యాలను ఎదిరించడానికి గోండువీరులను తయారు చేసి తిరుగుబాటు చేసిన అమరవీరుడు ‘కొమురం భీం ‘జీవిత కథను మిత్రుడు సాహూతో కలిసి అక్షరీకరించారు.గిరిజన జీవితం నవలనిండా కళ్లకు కట్టినట్లు చిత్రించారు. 1985-86 మధ్య ఆదిలాబాదు జిల్లా మారుమూలగ్రామాల పరిస్థితిని చారిత్రక నవలగా చిత్రించిన రచన ‘వసంత గీతం’ ఇంకా కొలిమంటుకున్నది,ఊరు,అగ్ని కణం వంటి ఎనిమిది దాకా నవలలు, వందకు పైగా కథలు,మరెన్నో వ్యాసా లు, పాటలు, కవితలే గాక నాలుగు నాటికలు కూడా రాసారు.ఏది రాసినా జన చైతన్యమే లక్ష్యం.విప్లవమే ఆదర్శం.అక్షరమే ఆయన ఆయుధం అల్లం నర్సయ్య,బుచ్చమ్మ దంపతుల కు జన్మించిన అల్లం రాజయ్య గారి జన్మదినం రికార్డుల ప్రకారం 5-6-1952.గాజులపల్లి లో 3 వరకు, వెన్నంపల్లి లో H.S.C. హనుమకొండ లో డిగ్రీదాకా చదివిన అల్లం రాజయ్య గారు మంచిర్యాల A.C.C.(సిమెంటు ఫ్యాక్టరీ)లో మొదట టైం కీపర్ గా చేరి పర్సనల్ మేనేజర్ స్థాయికి ఎదిగారు. వీరి సోదరులలో ఒకరు అల్లం నారా యణ కవి,రచయిత,జర్నలిస్టుగా ప్రసిద్ధులు.ప్రస్తుతం వీరు తెలంగాణా ప్రభుత్వ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ గా పనిచేస్తున్నారు.ఇంకో సోదరుడు అల్లం వీరయ్య కూడా కవిఉపాధ్యాయుడు.

రాజయ్య గారి జీవన సహచరి శ్రీమతి శోభారాణి విశ్రాంత ఉపాధ్యాయిని. వీరికి ఇద్దరు కుమార్తెలు రజని, చంద నలు.ఇద్దరూ కంప్యూటర్ ఇంజనీయర్లు.ప్రస్తుతం వీరి కుటుంబాలతో అమెరికాలో ఉన్నారు. దురదృష్ట వశాత్తు వీరి కుమారుడు డా.కిరణ్ కుమార్ అమెరికాలోని లూసియానా లో దొంగల కాల్పుల్లో మరణించారు. వీరి జీవితంలో ఇది ఒక బాధాకరమై న సంఘటన. వీరి పుస్తకాలన్నీ కథల సంపుటు లు నవలల సంపుటులుగా వెలువడ్డాయి.ప్రకృతి ప్రేమికులను వీరు ప్రస్తుతం మంచిర్యాల లోని ఇంటిలో పెరటితోట,డాబాతోట పెంచుతూ ప్రశాంత జీవనం గడుపుతున్నారు.

# అందరూ అందలమెక్కితే...



ఎలెక్ట్రాన్

సుహాసిని ఏకపక్షంగా సోమరాజుని ప్రేమించేసింది. అతడు అందగాడు. ఠీవిగా ఉంటాడు. బి.ఎ. ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు. తనేమో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. చాలాసార్లు దారి అటకాయించి మాటల్లోకి దింపడానికి ప్రయత్నించింది. చాలసార్లు తప్పించుకొని వెళ్లిపోయాడు. కానీ ఒకసారి మీదపడినంత పనిచేస్తే నోరు విప్పాడు.

"'నాకు చదువు పూర్తికావాలి. తండ్రి లేడు. వ్యాపారంలో భాగస్వాముల మోసంవల్ల నష్టపోయి మా గురించి ఆలోచించక ఉరేసుకొన్నాడు. తల్లి బట్టలుకుట్టి కొంత సంపాదిస్తోంది. మేనమామ ఆదుకొని చేతనైన సహాయం చేస్తున్నాడు. విద్యారణ్య సంస్థవారి ఉపవేతనంతో చదువు కొనసాగుతోంది. నాకు ఇద్దరు చెల్లెళ్ళు. పదో తరగతిలో ఉన్నారు. వారికీ చదువు చెప్పించాలి. అత్తింటి గడపల్లో ప్రవేశపెట్టాలి. అందుచేత నా మీద అనవసరంగా ఆశలు పెంచుకొని, ధ్యాస చెడగొట్టుకొని చదువుని అశ్రద్ధ చేయకండి."

సుహాసిని వారం రోజులతర్వాత మళ్ళీ నిలదీసింది. "మా అమ్మా నాన్నలతో మాట్లాడాను. నా సెల్ ఫోన్లో దించిన మీ ఫోటోలు చూపించాను. రోదించి, జుట్టు పీక్కొని, ఉపవాసాలు చేసి వారిని ఒప్పించాను. మీ ఇద్దరి చెల్లెళ్ల బాధ్యత మానాన్న పూర్తిగా వహిస్తాడు. దానికి పూచీ నాది. మా నాన్న చేసే వ్యాపారబాధ్యతలు పూర్తిగా మీ చేతుల్లో పెట్టేస్తానన్నాడు. నేనంటే నా తల్లిదండ్రులకంత ప్రేమ!"

"అంతా బాగానే ఉంది. కిందటిసారి మొదటగా మాట్లాడినప్పుడు మీతో ఒక సంగతి చెప్పడం మరిచాను. నా మేనమామకు సుగుణ అనే అవిటి కూతురుంది. తను ఏడోతరగతి చదువుతోన్నప్పుడు రైతు బజారు దగ్గర ఒక లారీ దూసుకుపోవడంతో, కుడికాలు దెబ్బతిని, మోకాలువరకూ తీసేయాల్సి వచ్చింది. ఆ అమ్మాయీ, నా మేనమామా, నా మీదే ఆశలు పెంచుకొన్నారు. అమ్మ ఘడియ ఘడియకీ కృతజ్ఞత అనే పదానికి భాష్యం చెబ్తోంది. నేను మానసికంగా నిలదొక్కుకొని చదువు కొనసాగించే దిశలో ఉండగా నన్నిలా యిబ్బందిల్లోకి తోసివెయ్యడం మీకు న్యాయం కాదు, నా మేనమామకూ భావ్యం కాదు. అందుచేత నా చదువు పూర్తయి ఉద్యోగంలో చేరి కుటుంబపరంగా నా బాధ్యతలు నెరవేరే వరకూ వివాహం సంగతి ఆలోచించదలుచుకోలేదు."

"అంటే మీరు మీ మేనమామగారి కృతజ్ఞతా బంధంలో ఇంకా పడలేదని అనుకోవచ్చా?"

సోమరాజు కాస్సేపు మౌనంగా ఉండి తర్వాత అన్నాడు. "మీ ప్రేమబంధానికీ అదే ఆలోచన వర్తిస్తే మంచిది" అన్నాడు నిర్లిప్తంగా.

సుహాసిని విసురుగా వెళ్లిపోయింది. వారం రోజుల తర్వాత మళ్ళీ అటకాయించింది.

"నేనొక్కర్తినే కాదు. ఇంకా ఆరుగురు మిమ్మల్ని ప్రేమిస్తున్నారు. వారిలో ఒకరు మన కాలేజీలోనే ఒక ఉపన్యాసకురాలు. మాలో మేము రాజీకి వచ్చేసాం. మా ఏడుగురిలో ఎవర్ని ఎన్నుకొని వివాహం చేసుకున్నా అభ్యంతరం లేదు. మీరు ఊఁ అంటే ఆ ఆరుగురి ఫోటోలూ మీకిస్తాను. నన్ను ఎలాగూ చూశారు కాబట్టి నా ఫోటో అవసరం లేదు. మీ అమ్మగారు చూడాలనుకొంటే నా ఫోటో కూడా ఇస్తాను. మీ సమాధానానికి మరో వారం రోజులు గడువిస్తున్నాను. అప్పుడు ఊఁ అంటే వెంటనే ఫోటోల కవరు

అందజేస్తాను."
సోమరాజు ఆమె మాటల ధాటినుంచి తేరుకొనేలోగా సుహాసిని వెళ్లిపోయింది.
సోమరాజు ఆలోచనలో పడ్డాడు. ధైర్యం కూడకట్టుకొని తల్లితో అన్నాడు. "అమ్మా! క్షణక్షణానికి నువ్వు సుగుణ మెళ్ళో తాళికట్టా-లని అన్యాపదేశంగా చెప్తున్నావు. కుంటి సాకు చెప్పటల్లేదుకానీ, వైద్యపరంగా దగ్గరి సంబంధాలు మంచివి కాదని చెప్తున్నారు.నాకు బి.ఏ. పూర్తవడానికి ఇంకా ఆర్నె-ల్లు పడ్తుంది. తర్వాత ఉద్యోగం రావాలి. చెల్లెళ్ళిద్దరూ కనీసం గ్రాడ్యుయేట్లవాలి. అది కనీసం మరో అయిదేళ్ళ ప్రయాస. ఆ తర్వాత వారిద్దరి పెళ్లిళ్లు జరగాలి. ఈ బాధ్యతలన్నీ నెరవేరేదా-కా నేను వివాహం చేసుకోవడం ఏ విధంగానూ మంచిది కాదు. ఇక్కడ సుగుణా, మరొకరా అన్న ప్రసక్తి లేదు. ఆలోచించు" అన్నాడు.
"తెలుసురా! కానీ నీ మామయ్యా-కి మొహం చూపించలేను. ఏ విధంగా నచ్చచెప్పగలను? సా-మాజికంగా మేనరికాలు మన తెలుగు సంప్రదాయాలకి వి-రుద్ధంకాదు." సోమరాజు తల్లి అంది. భర్త ఉరేసుకొని చావడం కాదు కానీ, అన్న ఆదుకోకపోతే తమ పరిస్థితి ఏమయ్యేది. ఆమె ఇంకో విధంగా ఆలోచించ లేక-పోతోంది.
"అయితే నువ్వు మౌనంగా ఉండిపో. నేనే సుగుణతో నేరుగా మాట్లాడతాను."
సోమరాజు సుగుణను కలు-సుకొని మాట్లాడాడు. "చిన్న-ప్పట్నుంచి ఒకరికొకరు తెలు-సున్న కారణంగా నేను నిన్ను ఆ భావనతో చూడలేను. నీకు ప్రమాదం జరగకపోయినా కూడా, కృతజ్ఞతభావం అన్నమానసిక-పరమైన ఒత్తిడి మా అమ్మ మీద తీసుకురావడం నీ తల్లిదండ్రులకి భావ్యం కాదు. నీ పెళ్లి చేయించే బాధ్యత నాది."
సుగుణ అర్థం చేసుకొన్నట్లుగా తలూపింది. తల్లి దగ్గర మొర-పెట్టుకొంది "బావని నేను భర్తగా చూడలేను!" ఆమె చెప్పిన-ది సత్యదూరం కాకపోయినా, పిసరంత అనృతం లేకపోలేదు.
ఆ తల్లికూడా కూతురి మాటలకు సరేనంది. "మీరు మీ చెల్లి కొడుక్కి పిల్లనిద్దామని మహా ఉబలాట-పడిపోతున్నారు. కుంటిపిల్లని కోడలుగా చేసుకొన్న వంకతో తన ఇద్దరి కూతుళ్ల భారం మీ మీదకు పూర్తిగా నెట్టేస్తుంది. ఇంతకాలం నుంచి సాహసించి చెప్పలే-కపోయాను. అందుకని వేరే సంబంధాలు చూడండి. కట్నం దండిగా ఇస్తే ముందుకొచ్చేవారు ఉండక పోరు!" అందామె తన భర్తతో.
" నా చెల్లికి చేసిన సహాయం నామ మాత్రమే! దాన్ని నువ్వు గోరంతలు కొండంతలుగా చేసి, బంధుమి-త్రులందరిలోనూ ప్రచారంచేసి, మన ఉదారత్వాన్ని,ఔన్నత్యాన్ని గొప్పగా చాటుకొన్నావ్! నా చెల్లి బట్టలు కుట్టి కొంత సంపాది-స్తోంది. సోమరాజు స్కాలర్షిప్ మీద చదువుతూ, కాలేజీ తర్వాత ప్రైవేట్లు చెప్పి మరి కొంత సంపా-దిస్తున్నాడు. వాళ్ళిద్దరికీ ఆత్మాభి-మానం ఎక్కువ. మన పిల్లకి పెళ్లిచేయడం కష్టమని, నా చెల్లిని బలవంతం చేసిన మాట నిజమే. ఆ మాట నీకు తెలుసు. నీ ప్రో-ద్బలం కూడా ఉంది. అయినా సహాయం చేసి కుంటిపిల్లని అంటకడ్తున్నాడని మన బంధు-మిత్రులే అనుకొంటారని నేనూ భయపడి చస్తున్నాను. అమ్మాయి తనమనసులోని మాట చెప్పిన తర్వాత ఇక ఆ ఆలోచన మాను-కోవడం మనిద్దరికీ మంచిది," అన్నాడు ఆమె భర్త.
వారం తర్వాత సోమరాజు సుహా-సినితో అన్నాడు. "ఫోటోలూ అవీ ఇప్పుడు చూపించి నన్ను ఇబ్బం-దిలో పెట్టొద్దు. నా మేనమామ కూతురు పెళ్లివిషయం మాకు కృతజ్ఞత లేని కృతఘ్నులుగా ము-ద్రవెయ్యడానికి సిద్ధంగా ఉంది. అందుకని మా సుగుణ పెళ్లి చేసే బాధ్యత నా మీద వేసుకొన్నా-ను. ఆమె పెళ్లి తర్వాత ఆ పైన నా ఈ డిగ్రీ చదువు పూర్తయి, ఉద్యో-గంలో చేరేవరకూ మీరు నన్ను తొందరపెట్టకూడదు. సరేనా?"
సుహాసిని తను ఇవ్వదలచిన ఫోటోల కవరును బయటకు తి-య్యలేదు.
"సుగుణ పెళ్లి సంబంధం కుద-ర్చడానికి నేనూ ప్రయత్నిస్తాను !" అని వెళ్లిపోయింది.

అదే కాలేజీలో బోటనీ ప్రయోగశాలలో రామలింగం అనే యువ డిమాన్ స్ట్రేటర్ పని చేస్తున్నాడు. అతగాడు అంతగా అందగాడు కాకపోయినా కురూపిమట్టుకు కాదు.

అయితే ఆదర్శాలు మట్టుకు ఉన్నతమైన శిఖరాలంత! సుహాసిని బృందంలో ఒకామె అతనికి దగ్గరి బంధువు. ఆమె చేసిన సహాయం వల్ల ఆ సంబంధం కుదిరి, సుగుణ మెళ్ళో మూడుముళ్లూ పడిపోయాయి. సుగుణ తల్లిదండ్రుల ఆనందం అంతా ఇంతా కాదు.

సోమరాజుకి బి.ఏ. డిగ్రీ ప్రథమ తరగతిలో చేతికొచ్చింది. అభినందనలు తెలుపుతూ సుహాసిని కలిసింది. "వాగ్దాన భంగం చెయ్యను. ఉద్యోగం వచ్చేవరకూ ఆగండి" అన్నాడు.

రెండు నెలల్లోగానే సోమరాజుకి అదే ఊరి పొలిమేరల్లో ఉన్న ఒక ధాన్యం మిల్లులో మేనేజర్ గా ఉద్యోగం దొరికింది. సుహాసిని మళ్ళీ అభినందనలు తెలిపింది.

"మీరు జీవితంలో స్థిర పడిన తర్వాత నేను చెప్పిన ఓ ఆరుగురి ఫోటోలు చూస్తానన్నారు, దాని సంగతి మరి ....? సుహాసిని ప్రశ్నార్థకంగా ఆగింది.

"నేను చేసేది చిన్న ఉద్యోగం. అయినా మాట తప్పను. అలానే చూపిద్దురుగాని."

"అంటే మీరు పెళ్ళికి సిద్ధమేనన్నమాట?" సుహాసిని ప్రశ్నించింది.

"అన్నమాటేకదా!"

"నేనంటే ఇష్టం లేదనే అభిప్రాయం తెలుస్తోంది. వాళ్ళు నా కంటే అందంగా ఉంటారని ఆశా? లేక ఉద్యోగం చేసే కాలేజీ లెక్చరర్ మిమ్మల్ని ప్రభావితం చేస్తోందా?"

"ఆ ఆరుగురి ఫోటోల ప్రస్తావన తీసుకొచ్చింది మీరేగా? ఎవర్ని ఇష్టపడ్డా పర్వాలేదని చెప్పిందీ మీరే కదా? ఇప్పుడు వెనకడుగు వేస్తే ఎలా?"

సుహాసిని హ్యాండ్ బ్యాగ్ లోంచి ఫోటోల కవరు తీసి అందించింది.

"ఈ ఫోటోల్ని నేను ఇప్పుడు మీ ఎదుటగా చూడను. ఒక వారం రోజులు గడువు ఇవ్వండి. నా ఎంపిక గురించి చెబ్తాను."

వారం తర్వాత సుహాసిని కలిసింది.

సోమరాజు రెండు కవర్లిస్తూ అన్నాడు. "ఒకదానిలో నేను ఎంపిక చేసుకొన్న ఫోటో ఉంది. నా గురించి పూర్తిగా తెలుసున్నది మీరొక్కరే! మీ గురించి నాకు తెలిసింది అతి స్వల్పం మాత్రమే! ఆ ఆరుగురి సంగతి నాకు ఏమాత్రం తెలియదు. వారి తల్లిదండ్రులని మీలాగే ఒప్పించేటందుకు వారికి అవకాశం కాని, ధైర్యం కానీ ఉండకపోవచ్చు. వారినుంచి వచ్చే ప్రతిఘటన నాకు తెలియదు. అందుకని నేనిచ్చిన ఫోటోలోని వ్యక్తికి నా గురించి పూర్తిగా చెప్పండి. నేను వారి తల్లిదండ్రులకి ఏ విధమైన మనః క్లేశమూ కలిగించ దలుచుకోలేదు. ఆ ఫోటోని ఇక్కడ నా ఎదుటగా చూడొద్దు. తర్వాత చూసి రేపు నాకు ఏ కబురూ చెప్పండి!"

ఆ మర్నాడు సుహాసిని సోమరాజుని కలుసుకొంది. ఆమె కళ్ళు ఎర్రటి జీరతో అతిగా రోదించిన చిహ్నాలు కనిపించాయి.

"ఏమైంది?" సోమరాజు అడిగాడు ఆర్ద్రతతో.


"నేను మీకు ఆ ఆరుగురి ఫోటోలు ఇచ్చాను. మీరు తిరిగిచ్చిన ఒక కవరులో ఆ ఆరుగురి ఫోటోలూ ఉన్నాయి. ఆశ్చర్యపోతూ పల్చగా ఉన్న రెండో కవరు చూశాను.

అందులో నా ఫోటో ఉంది. ఆనందంతో గెంతు వేశాను. ఇంతకీ నా ఫోటో ఎలా వచ్చింది మీకు?"

"సెల్ ఫోనుల కాలం. ఏమంత కష్టం కాదు."

"ఫోటో వెనక మీరు చిన్న అక్షరాలతో రాసిన ఉత్తరం చదివి, మీరు రాసినట్టుగానే అమ్మానాన్నలకి చూపించాను. సైన్యంలో చేరే మనిషి అల్లుడిగా రావడం వారికి ఇష్టం లేకపోయింది. ససేమిరా ఒప్పుకోలేదు!"

"భారత సైనిక దళంలో శాశ్వతంగా నియుక్తులయ్యే ఆఫీసర్ పదవుల ప్రవేశార్హత పరీక్ష రాశాను. మొదటి ఏడుగురిలో ఒకరుగా



ఏడో స్థానంలో నిలిచాను. ఇంకో నెలలో డెహ్రాడూన్ లోని ఇండియన్ మిలటరీ అకాడమీ లో శిక్షణ ప్రారంభమౌతుంది. ఒకటిన్నర సంవత్సరాల శిక్షణ తర్వాత ఆఫీసర్ స్థాయిలో నియమించడం జరుగుతుంది. నా శిక్షణ పూర్తయే సమయానికి మీరు గ్రాడ్యుయేట్ అవుతారు."

"శత్రువు పక్కలో బల్లెంలా పొంచి ఉన్నాడు. యుద్ధమొస్తే?"

"ఆ భయం కన్నవారినుంచి కట్టుకొనే వారి వరకూ ఉంటుంది. అందరూ చేతులు కట్టుకొని కూర్చుంటే మన దేశమాతని రక్షించేవారెవరు? నుదుట రాసిపెట్టి ఉంటే నట్టింటి మీద కూడా పిడుగుపాటు సంభవిస్తుంది! మరణమనేది ప్రతిజీవికీ ఆఖరి మజిలీయే కదా?"

"ఈ లోపుగా మీ యింటి బాధ్యత? మీ చెల్లాయిల చదువు?"

"నా తిండిఖర్చు తగ్గుతుంది. పెంకుటింట్లో సగభాగం ఏనాడో అద్దెకిచ్చేశాం. నాకు శిక్షణా సమయంలో కూడా వేతనం లభిస్తుంది. పర్వాలేదు. గడిచి పోతుంది! సుగుణ పెళ్లి తర్వాత నా మేనమామ మా పట్ల మరింత అభిమానం చూపుతున్నాడు. అందుకు మీకు సర్వదా కృతజ్ఞుణ్ణి."

"సైన్యంలో చేరడానికి మీ అమ్మగారొప్పుకున్నారా?"

"సంగతి చెప్పగానే సందేహించక వెంటనే చేరమంది. మా అమ్మ ఆత్మవిశ్వాసమే నన్ను మరింతగా ప్రోత్సహించింది...నేను మొదట్లోనే సైన్యంలో చేరే నా మనోగతాన్ని మీకు చెప్పకపోవడం క్షమించరాని నేరం. మీ అమ్మానాన్నల భయంలో అర్థముంది. వారి మనసుని కష్టపెట్టడం మీకు భావ్యం కాదు."

సుహాసిని ఒక రెండు నిముషాలు మౌనం దాల్చింది. ఆ తర్వాత సోమరాజు కేసి చూస్తూ అంది."-మీరు ఆ నాడే చెప్పకపోవడంలోని కారణం-మీ మనసులో నాకు చోటుండడమే అనుకొంటాను. మీ అమ్మగారికి లేని భయం నాకెందుకు? అందరూ ఆఫీసు ఉద్యోగాలే చేస్తూ కూర్చుంటే దేశరక్షణ చేసేవారెవరుంటారని? అమ్మా నాన్నల్ని బెదిరించైనా ఒప్పిస్తాను. మీరు మీ శిక్షణ పూర్తిచేసుకుని మిలటరీ ఆఫీసరుగా రండి, ఎదురు చూస్తూ ఉంటాను!"

సముద్రపుటల ఒకటి వచ్చి వారి పాదాలని తాకి వెనుదిరిగింది.

***

# ప్రహేళిక

## జవాబు చెప్పగలరా?

ఈ క్రింది వాక్యములలోని ప్రతి అక్షరము, అసలు అక్షరమునకు బదులు వేరే అక్షరము వాడబడినది. ఉదాహరణకు, 'క' అనే అసలు అక్షరం బదులు 'ర' అనే అక్షరం వాడారని మీరు అనుకుంటే, ఈ వాక్యములలో ఎక్కడ 'ర' వచ్చినా దాని అసలు అక్షరం 'క' మాత్రమే అవుతుంది. వత్తులు, గుణింతాలు అన్నీ అన్వయిస్తాయి.

మీరు చెయ్యవలసినదల్లా అసలు వాక్యాన్ని కనుక్కోవడమే. ప్రయత్నించండి.

**ఆధారాలు : 1) ద = అసలు అక్షరం 'జ'**

**కైవల్బయే శంచగ్నం కేశి కివ్వ దడవ్వగలు**

**చగ్నింకుచుల్లటి. శంచగ్నింకచుంజే అతేతీ గేతు.**

**కిల్యావ్మం బొచ్ఛ శటశట్ఫాతలా తిగాశయే ఆ దడవ్వ.**

(మీ జవాబు teega51@ gmail. com కి పంపించండి.)

**గతనెల జవాబు :**

నాటేది ఒక్క మొక్క వేసేది నూరు కొమ్మ
కొమ్మ కొమ్మ విరగబూసె వేలాదిగా
ఇక కాయాలి బంగారు కాయలు
భోంచేయాలి మీ పిల్లకాయలు

మే నెల ప్రహేళికకు సరియైన జవాబు పంపినవారు:

Ms అనూరాధసాయి జొన్నలగడ్డ
Ms కిరణ్మయి గోళ్ళమూడి
Ms సరస్వతి పొన్నాడ
శ్రీ కె. మురళీమోహన్
Ms రాజేశ్వరి కనకగిరి



హాంగ్ కాంగ్ లో చైనా భద్రతా చట్టంకు వ్యతిరేక ప్రదర్శనలు



రథ యాత్ర (జూస్ 23 న)శుభాకాంక్షలు

RNI No. APTEL/2011/39497 JUNE 2020 POSTAL NO. HSE/1043/2017-19
Date of Publication: 1st June Date of Posting: 8th June




Published, Edited and Printed by T Shanti at Flat No. 45058, Janapriya Utopia, Hyderguda, Attapur, Hyderabad-500048. Phone 9490571297 email: teega51@gmail.com , www.chaitanyam.net, Printed at Planographers, 5-8-300, Chirag Ali Lane, Abids, Hyderabad-500001.